ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 28.04.2026 | సంపుటి : 12 సంచిక : 278 | పేజీలు : 12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



# బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్ లేదు

## కాళేశ్వరంపై చర్యలు తప్పవు : సీఎం రేవంత్

- సీబీఐ విచారణ జరపాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తాం
- ఈ విషయంపై కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు?
- వాళ్లది పంపకాల పంచాయతీ
- కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు కొత్త పార్టీ సంగతి తర్వాత..
- ఉద్యమం అప్పుడు ఎలా మాట్లాడినా సహించారు
- పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదు
- కొన్ని సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పింది
- మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### కవిత ప్రశలకు కేసీఆర్ సమాధానం చెప్పాలి

హైదరాబాద్(జనంసాక్షి):

బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప, భవిష్యత్ లేదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు వారు ఎలా మాట్లాడినా సహించారన్న ఆయన, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేవని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటేనని, రంగు, రుచి లేదని వ్యాఖ్యానించారు. వారు నటిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న మిగతా 2లో..



## చాకెట్లలాగా డ్రగ్స్ దొరుకుతున్నాయి

- మహిళలకు రక్షణ కల్పించాలంటే మత్తు పదార్థాలపై తప్పనసరిగా దృష్టి పెట్టాలి
- దేశ అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యం
- వారికి భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యత
- బస్సులకు మహిళలను యజమానులను చేశాం
- అదానీ, అంబానీలతో మన ఆడబిడ్డలు పోటీపడుతున్నారు
- మహిళలు, చిన్నారుల భద్రతకు హైదరాబాద్ పోలీసుల ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### అప్రమత్తం కాకపోతే భవిష్యత్ అంధకారం

హైదరాబాద్(జనంసాక్షి):

సమాజంలో మహిళలకు రక్షణ కల్పించాలంటే మత్తు పదార్థాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు స్పందన కార్యక్రమాన్ని హైదరాబాద్ పోలీసుల ఏర్పాటు చేశారు. హాజరైన హాజరైన సీఎం రేవంత్ మహిళా భద్రతా విభాగం మిగతా 2లో..

### కాళేశ్వరంపై వెంటనే విచారణ చేపట్టాలని సీబీఐపై ఒత్తిడి తేవాలి

- ఘోష్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష
- సీబీఐకి లేఖ రాయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు

వార్త 2 లో



# పాలన అస్తవ్యస్తంగా ఉంది

## ధాన్యం కొనుగోళ్లు జరగడంలేదు
## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

- బీజేపీ ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం
- ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు
- బీఆర్ఎస్ ఎంపీలు ఉంటే రణరంగం సృష్టించేవారు
- తెలంగాణలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదు
- రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారు
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావ డం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా మిగతా 2లో..

## ముఖాలు చూసి టికెట్లు ఇవ్వం

పనిచేసేవారికే ప్రాధాన్యత
- రాష్ట్ర కమిటీ మినహా అన్నింటినీ రద్దు చేశాం
- చాలా పార్టీలు వస్తుంటాయి, పోతుంటాయి
- 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు చాలా తక్కువ
- కొత్త పార్టీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి):కవిత కొత్త పార్టీపై కేటీఆర్ స్పందించారు. చాలా పార్టీలు వస్తుంటాయి పోతుంటాయని కవిత తెలంగాణ రాష్ట్ర సేనపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు చాలా తక్కువని, కొత్త పార్టీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురించి చాలామంది మాట్లాడుతున్నారని అవన్నీ పట్టించుకోనక్కర్లేదని తోసిపుచ్చారు. సింగరేణి కార్మికులకు అమలు చేసిన పథకాలపై చర్చించామన్న ఆయన తెలంగాణలోని సబ్బండ వర్గాలు, సకల జనులకు ధన్యవాదాలు చెబుతూ తీర్మానం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో మిగతా 2లో..






### భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో

# ఇదో గొప్ప రోజు

## రైతులు, యువత, స్టార్టప్‌లకు చాలా మేలు

- ఇరు దేశాల స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోదీ స్పందన
- దీంతో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని వెల్లడి
- చరిత్రాత్మకమైన మైలురాయిని చేరుకున్నాం
- న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ హర్షం

న్యూఢిల్లీ (జనంసాక్షి):భారత్, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్-న్యూజిలాండ్‌సంబంధాల్లో ఇదో గొప్ప రోజు అని, ఇది ఇరుదేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని అన్నారు.'భారత్-న్యూజిలాండ్ భాగస్వామ్యంలో ఈ రోజు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మన రెండు దేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది. ఇది మన మధ్య ఉన్న నమ్మకాన్ని, ఉమ్మడి విలువలను, ఆశయాలను ప్రతిబింబిస్తోంది. ఈ ఒప్పందం వల్ల మన రైతులు, యువత, మహిళలు, ఎంఎస్?ఎంఈలు, చేతివృత్తులవారు, స్టార్టప్‌లు, విద్యార్థులు, ఆవిష్కర్తలకు ఎంతో మేలు చేకూరుతుంది. ఇది అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుంది. సరికొత్త అవకాశాలను సృష్టిస్తుంది. వివిధ రంగాల్లో మన సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తుంది. న్యూజిలాండ్ పెట్టనున్న 20 బిలియన్ డాలర్ల (రూ.1.6 లక్షల కోట్లు) పెట్టుబడితో మన వ్యవసాయం, తయారీ, టెక్నాలజీ రంగాలకు మేలు మిగతా 2లో..

# బెంగాల్‌లో మలిదశపోలింగ్ రేపే

- సర్వం సిద్ధం చేసిన ఎలక్షన్ కమిషన్
- బెంగాల్‌లో బీజెపి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలంతా కలసి రావాలి
- ఎన్నికల ప్రచారం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది
- ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ
- మళ్లీ సీఎం ప్రమాణానికి వస్తానంటూ వెల్లడి



న్యూఢిల్లీ(జనంసాక్షి):బెంగాల్‌లో ఎన్నికల ప్రచారం ముగిసింది. 29న రెండోవిడత ఎన్నికలు జరగనున్నాయి. దీంతో 27న సాయంత్రం ప్రచారం ముగిసింది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ ప్రచారం ముగిసంది. భాజపా అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో మిగతా 9లో..



## విభజన శక్తులను తిప్పికొట్టాలి

### బెంగాల్ ప్రజలను కోరిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

కోల్‌కతా(జనంసాక్షి):పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 'మా-మాటి-మానుష్' (తల్లి, నేల, ప్రజలు) విజయం ఖాయమని ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని రక్షించుకోవాలని, విభజన శక్తులను తిప్పికొట్టాలని ఓటర్లను కోరారు. 'మా-మాటి-మానుష్ ఇక అంచనాలకు సంబంధించిన విషయం కాదు, కాలమే సమాధానమిస్తుంది' అని అన్నారు. ఆదివారంనాడు తాను జరిపిన పాదయాత్రకు విశేషంగా స్పందించిన ప్రజలకు మిగతా 2లో..



## ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా
- హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు

హైదరాబాద్(జనంసాక్షి):ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఇంధన కొరత లేదు

- పౌరులు అపోహలకు గురికావద్దు
- రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారుల ప్రకటన

హైదరాబాద్(జనంసాక్షి):

తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాకు నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి అపోహలకు గురికావద్దని సూచించారు. రోజుకి 9,574 కిలో లీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ మొత్తం 24,000 కిలో లీటర్ల పైగా పెట్రోల్, డీజిల్‌లను బంకుల మిగతా 2లో..

## ట్రంప్‌పై వ్యతిరేకతతోనే దాడికి యత్నం!

### అమెరికా అధ్యక్షుడిపై కాల్పుల ఘటన • నోట్ ద్వారా ప్లాన్ వెల్లడించిన దాడి నిందితుడు



వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న శ్వేతసౌధం కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పుల ఘటన నిందితుడు కోల్ టొమాస్ అలెన్ గురించి కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. అతడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా దాడికి ముందే ఓ నోట్‌ను తయారుచేసి, దానిని కుటుంబసభ్యులకు పంపాడు. ట్రంప్ గురించి....పిల్లలను లైంగికంగా వేధించే వ్యక్తి, రేపిస్ట్, ద్రోహి వంటి పదాలను అందులో వాడాడని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అలాంటి లక్షణాలున్న వ్యక్తిని ఏమాత్రం అంగీకరించను అని ఆ నోట్‌లో నిందితుడు రాసుకున్నాడు. అలాగే తాను ఎవరిని టార్గెట్ చేయాలను కున్నాడో ఒక జాబితాను సిద్ధం చేసుకున్నాడు. తన జోలికి రానంతవరకు అతిథులు, ఇతర సిబ్బందిని, సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లపైనా కాల్పులు జరపనని పేర్కొన్నాడు. మిగతా 2లో..

### మీరు దాడి చేస్తే.. మేం విధ్వంసం సృష్టిస్తాం

ట్రంప్ హెచ్చరికకు దీటుగా స్పందించిన ఇరాన్



## ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజముద్ర

- వీరంతా బీజేపీలో చేరినట్లుగా గుర్తించిన ఛైర్మన్
- రాజ్యసభలో 113 కు చేరిన పార్టీ సంఖ్యాబలం

## పరస్పరం విడిపోయాక అత్యాచార కేసులు కుదరవు

తేల్చిచెప్పిన సుప్రీం కోర్టు ధర్మాసనం

## లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

- కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీ
- ఎక్స్ వేదికగా వెల్లడించిన లెఫ్టినెంట్ గవర్నర్

వివరాలు లోపలి పేజీల్లో..

### కాళేశ్వరంపై వెంటనే విచారణ చేపట్టాలని

# సీబీఐపై ఒత్తిడి తేవాలి

**ఘోష్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష**

**సీబీఐకి లేఖ రాయాలని అధికారులకు సీఎం ఆదేశాలు**

**హైదరాబాద్‌(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై వెంటనే విచారణ చేపట్టాలని ఆ దర్యాప్తు సంస్థకు లేఖ రాయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే సీబీఐ డైరెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి ఒత్తిడి తీసుకురావాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సూచించారు. సీబీఐ విచారణకు ఇస్తే 48 గంటల్లో తేల్చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పదే పదే అంటూ వచ్చారని, తాము అసెంబ్లీలో చర్చించి సీబీఐకి ఇస్తే ఇప్పటి వరకు ఉలుకూ పలుకూ లేదని సీఎం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తిస్థాయిలో సీబీఐ విచారణ చేపట్టినా తమకు అభ్యంతరం లేదని వెల్లడించారు. తమను సంప్రదిస్తే అవసరమైన సమాచారం అందిస్తామని స్పష్టం చేశారు. సరైన రీతిలో స్పందించకపోతే.. అటు పార్టీ పరంగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇటు ప్రభుత్వం తరఫున తాను కార్యాచరణ రూపకల్పన చేసుకుని ముందుకు వెళ్తామని తెలిపారు.

# భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో ఇదో గొప్ప రోజు

జరుగుతుంది. ఇది ఇరుదేశాలకు మరింత సుసంపన్నమైన, చైతన్యవంతమైన భవిష్యత్‌కు మార్గాన్ని సుగమం చేస్తుంది" అని పేర్కొన్నారు.ఇది జస్ట్ ఆరంభం మాత్రమే!మరోవైపు న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ కూడా భారత్‌తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. "భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో చరిత్రాత్మకమైన మైలురాయిని చేరుకున్నాం. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇవాళ ఇరుదేశాలు సంతకాలు చేశాయి. కేవలం 13 నెలల క్రితమే నేను భారత్ పర్యటనకు వెళ్లి, ప్రధాని మోదీతో భేటీ అయ్యి, ఈ ఎఫ్‌టీఏ గురించి చర్చించాను. ప్రపంచంలోనే అతిపెద్ద, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒకటి. అయితే మన ఇరుదేశాల వాణిజ్య సంబంధాలు ఇంకా ప్రాథమిక స్థాయిలో ఉన్నాయి. అయితే తాజాగా కుదిరిన ఒప్పందం ఇరుదేశాలకు ఒక గొప్ప అవకాశమని నేను, మోదీ గుర్తించాం. గత మార్చి నెలలో నా పర్యటన జరిగినప్పటి నుంచి మంత్రులు పీయూశ్ గోయెల్, టాడ్ మెక్‌క్లే, అలాగే వారి అధికారుల బృందం ఈ ఒప్పందం కోసం అవిశ్రాంతంగా శ్రమించారు. ఈ కఠోర శ్రమ ఫలితంగానే ఇరుదేశాలకు మేలు చేసే ఈ ఒప్పందం రూపుదిద్దుకుంది. అందుకే దీనిలో భాగస్తులుగా ఉన్న వారందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. న్యూజిలాండ్ విషయానికి వస్తే, ఈ ఒప్పందం ప్రపంచంలోనే అత్యంత క్రియాశీలక మార్కెట్లలో ఒకటైన భారత్‌కు ద్వారాలు తెరుస్తుంది. వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, అనుసంధానత రంగాల్లో అపూర్వమైన అవకాశాలు సృష్టిస్తుంది. ఇది మా ఎగుమతుల పరిధిని విస్తృతం చేయడమే కాకుండా, రానున్న పదేళ్లలో ఎగుమతుల విలువను రెట్టింపు చేయాలనే మా లక్ష్యానికి తోడ్పడుతుంది. భారత్‌లో ఇప్పటికే చాలా ప్రయోజనాలను పొందుతున్న, ఇతర పోటీదారులతో సమానంగా మా ఎగుమతిదారులు పోటీపడడానికి ఇది ఒక సమతుల్యమైన వేదికను కల్పిస్తుంది. ఇక భారతదేశానికి సంబంధించి, ఈ ఒప్పందం వృద్ధి, ఆవిష్కరణ, కొత్త అవకాశాలకు అవకాశం కల్పిస్తుంది. ఇది భారత ఎగుమతిదారులకు మొదటి రోజు నుంచే న్యూజిలాండ్ మార్కెట్లోకి ఎలాంటి సుంకాలు లేకుండా ప్రవేశించే అవకాశాన్ని అందిస్తుంది. అలాగే భారతీయ వినియోగదారులకు మా నాణ్యమైన ఉత్పత్తులు సులభంగా అందుబాటులోకి వస్తాయి. వ్యవసాయ ఉత్పాదకత పెంచేందుకు న్యూజిలాండ్‌కు చెందిన ప్రపంచస్థాయి అగ్రి-టెక్, ఆహార ఉత్పత్తి నైపుణ్యాలను భారత్ వినియోగించుకోవడానికి ఇది కొత్త మార్గాలను సృష్టిస్తుంది. ఈ ఒప్పందం కేవలం ఆర్థిక అంశాల కోసమే కాకుండా, వ్యూహాత్మకంగా కూడా చాలా ముఖ్యమైనది. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్న ప్రస్తుత తరుణంలో స్థిరమైన, పారదర్శకమైన, నిబంధనలతో కూడిన వాణిజ్యానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయని ఈ ఒప్పందం స్పష్టం చేస్తోంది. భారత్?-న్యూజిలాండ్ బంధం కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాదు. పెట్టుబడులు, రక్షణ, క్రీడలు, ఆవిష్కరణ వంటి రంగాల్లో కూడా మన సంబంధాలు ఏటా మరింత లోతుగా, పటిష్టంగా మారుతున్నాయి. ఇక న్యూజిలాండ్‌లో ఉన్న ప్రవాస భారతీయులు మన రెండు దేశాల మధ్య సంబంధాలకు కేంద్ర బిందువుగా ఉన్నారు. ప్రధాని మోదీ మాటల్లో చెప్పాలంటే, ఈ ప్రవాస భారతీయలు ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఒక సజీవ వారధిగా ఉన్నారు. వ్యాపారం, విజ్ఞానం, విద్య, ఆరోగ్యం, కళలు, క్రీడలు, సామాజిక సేవా రంగాల్లో న్యూజిలాండ్?కు భారత సమాజం అందిస్తున్న సహకారం అపారమైనది. వాస్తవానికి నేడు కుదిరిన ఈ ఒప్పందం ఒక గొప్ప మైలురాయి అయినప్పటికీ, ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఇరుదేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కావడంపై మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాం" అని ఆయన అన్నారు.

# బెంగాల్‌లో మలిదశపోలింగ్ రేపే

నేడు చివరి ర్యాలీలో పాల్గొన్నానని.. మళ్లీ బెంగాల్‌లో భాజపా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రానికి తిరిగి వస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామన్నారు. అదే ఉత్సాహంతో నేడు తాను వెళ్తున్నట్లు పేర్కొన్నారు. తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు ఇరువైపులా ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు. తనను ఆశీర్వదించడానికి వేలాదిమంది ప్రజలు వస్తారని ఊహించలేదని సంతోషం వ్యక్తంచేశారు. బెంగాల్‌లోని బారక్‌పుర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి ప్రవేశించి.. భాజపాలో చేరిన తర్వాత ఓ కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా చేశానని ప్రధాని వెల్లడించారు. ఎన్నికల బాధ్యతలు స్వీకరించడం కూడా ఇందులో భాగమేనని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఓ కుటుంబం అంటూ ఏదీ లేదని.. దేశ ప్రజలే తన కుటుంబమని పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని..ఈ రోడ్‌షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. వారు అధికారంలోకి రావడానికి కారణమైన 'మా-మాటి-మనుష్' నినాదాన్నే టీఎంసీ నేతలు విడిచిపెట్టారని ప్రధాని ఆరోపించారు. ఎన్నికల ప్రచార సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆ పార్టీ నేతలు రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి ధూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీఎంసీ పాలనలో మహిళలపై మునుపెన్నడూ లేని స్థాయిలో దాడులు జరుగుతున్నాయని, నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు.

# బీఆర్ఎస్‌కు గతమే..భవిష్యత్ లేదు

ప్రజాప్రతినిధి అని, ఆయన చావును తానేందుకు కోరుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే తమకు మంచిదన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మర మనిషా కాదో కుటుంబ సభ్యులకే తెలియాలన్నారు. విపక్ష లేని పాలన కాంగ్రెస్‌దని, తమకు ప్రతిపక్షమే లేదన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే కవిత మాటలకు సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కవిత చెబుతున్నట్లు కేసీఆర్ ఎవరి బందీలో ఉన్నారని, కేసీఆర్ మర మనిషా మనసున్న మనిషా అని కవితకు జవాబివ్వాలన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకొని కేసీఆర్ దేవుడిపై ఒట్టు వేస్తారా? అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ ఎక్స్‌పైర్ గడువు తీరిందని ఇక ఆ పార్టీతో పనిలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన శవంతో సమానమని, కేసీఆర్ తన శత్రువు కాదని కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమే అన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని కోరుకుంటోంది ఆయన కుటుంబమేనని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని, కొన్ని సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని అన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. సీబీఐ విచారణ కోరితే అన్నీ ఇస్తామని, విచారణ మొ దలైతే అన్నీ బయటకు వస్తాయని చెప్పారు. సీబీఐ విచారణ కోరితే కేంద్రం 48 గంటల్లోపల వేస్తామన్నారని సీఎం గుర్తు చేశారు. సీబీఐ విచారణ కోరినా కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు? అని, విచారణ కోసం కేంద్రం వద్దకు వెళ్తామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉందని తోసిపుచ్చారు. పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతను పటిష్టం చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ప్రాంగణంలో చేపట్టాల్సిన పనులపై అంతకుముందు శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, మెంబర్స్‌కు మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో సభ్యుల కోసం వాకింగ్ ట్రాక్, క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. వచ్చే సమావేశాల నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలన్నారు.






# చాకెట్లలాగా డ్రగ్స్ దొరుకుతున్నాయి

ఆధ్వర్యంలో స్పందన బృందాలను ప్రారంభించారు. ఎంత సంపాదించినా పిల్లలు సరైన దారిలో లేకపోతే ఉపయోగం లేదని ఆయన తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడుల్లో మత్తు పదార్థాల ప్రభావం ఉంటుందన్న సీఎం రేవంత్ డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మనం ఎంత సంపాదించినా పిల్లలు సరైన దారిలో లేకపోతే ఉపయోగం లేదని సీఎం పేర్కొన్నారు. డ్రగ్స్ మహమ్మారితో పంజాబ్ రాష్ట్రం నాశనం అయిందని ప్రస్తావించారు. తెలంగాణలో స్కూల్స్ సమీపంలోని దుకాణాల్లో గంజాయి చాకలేట్లు అమ్మే పరిస్థితి వచ్చిందన్నారు. వాటిపై ఉక్కుపాదం మోపేందుకు ఆపరేషన్ సేఫ్ స్కూల్ ప్రారంభించిన చామని వెల్లడించారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడుల్లో మత్తు పదార్థాల ప్రభావం ఉంటుందన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. గతంలో మత కలహాలు ఉన్నప్పుడు పీస్ కమిటీలు బాగా పనిచేసాయన్నారు. ఇప్పుడు అలాంటి సమస్యలు లేనందున డ్రగ్స్ నిర్మూలనలో వారిని భగస్వాములు కావలన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ఎంతటి వారినైనా వదలమని ఉద్ఘాటించారు. ఇటీవల కొందరు ప్రజా ప్రతినిధులను కూడా అరెస్ట్ చేసి జైల్లో పెట్టమని వెల్లడించారు. పోలీసులకు పూర్తి ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో రాజకీయ నేతలైనా, సెలబ్రిటీలైనా ఎవ్వరిని వదలే ప్రసక్తేలేదన్నారు.ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ పలు విషయాలను ప్రస్తావించారు. మహిళలకు ఓటు హక్కు ఇవ్వడానికి 150 ఏళ్లు పట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళల ఓటు హక్కు కోసం అమెరికాలోనే చాలా సమయం పట్టిందని చెప్పారు. స్వాతంత్ర్యం రాగానే పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించారని గుర్తుచేశారు. దేశ అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేశారని తెలిపారు. మహిళల ఆధ్వర్యంలో పాలనను కాంగ్రెస్ ప్రోత్సహించిందని చెప్పుకొచ్చారు. చట్టాలు, శాసనాలు చేయడానికి మహిళలకు సంపూర్ణ అవకాశం ఇచ్చిందని ప్రస్తావించారు. మహిళలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వచ్చాయని అన్నారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ల ద్వారా అవకాశాలు వచ్చాయని తెలిపారు. మహిళలకు అవకాశం ద్వారా పాలనలో భాగస్వామ్యం లభించిందన్నారు. అసెంబ్లీ, లోక్‌సభలో మహిళలకు రిజర్వేషన్ల కోసం 2013లో రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిందని ప్రస్తావించారు. ఇప్పటికీ మహిళల పట్ల సమాజంలో కొంత వివక్ష ఉందన్నారు. మహిళలకు రక్షణ, పిల్లలకు భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని స్పష్టంచేశారు. 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని వెల్లడించారు. డయల్ 100, 112 ద్వారా స్పందన బృందాలు 24 గంటలపాటు సేవలు అందిస్తున్నాయని కొనియాడారు. సమస్య వచ్చాక పరిష్కారం కాకుండా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సరైన సమయంలో స్పందిస్తే మహిళలు వివక్ష ఎదుర్కొనే పరిస్థితి రాదని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేశామని గుర్తుచేశారు. సంక్షేమ పథకం మహిళకు అందిస్తే కుటుంబ గౌరవాన్ని కాపాడుతుందన్నారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణం

వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయి. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలి. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదు. సీఎం రేవంత్‌రెడ్డి మొదట్నుంచీ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

# తెలంగాణలో ఇంధన కొరత లేదు

ద్వారా వాహనదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే వినియోగదారులకు 2 లక్షల 22 వేలకు పైగా ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్, డీజిల్ సరఫరా, గ్యాస్ డెలివరీలపై పౌర సరఫరాల శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1967 ను సంప్రదించాలని కోరారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో మరోసారి పెట్రోల్, డీజిల్ కష్టాలు మొదలయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. రాత్రి నుంచి పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ కొరత వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. స్టాక్ ఉన్న పెట్రోల్ బంకుల్లో పెద్ద సంఖ్యలో బారులు తీరారు. గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నో స్టాక్ బోర్డుల దర్శనం : హైదరాబాద్‌లో కొన్నాళ్లుగా సీఎన్‌జీ కొరత కొనసాగుతోంది. సీఎన్‌జీ కోసం బంకుల ముందు ఆటోలు బారులు తీరాయి. పలు జిల్లాల్లోనూ పెట్రోల్, డీజిల్ దొరకటం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాల్లోనూ పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల పెట్రోల్ లభ్యత ఉండగా, డీజిల్‌కు కొరత ఉంది.

# కోర్టులపై నాకు నమ్మకం పోయింది

- అందుకే మీరున్నంత వరకు న్యాయస్థానానికి హాజరు కాను
- ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు
- ఈ మేరకు లేఖ విడుదలచేసిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీ మద్యం విధానం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసును విచారిస్తున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట హాజరుకావడానికి ఆయన నిరాకరించారు. ఈ మేరకు ఆయన న్యాయమూర్తికి ఒక లేఖ రాస్తూ, కోర్టుపై తనకు 'నమ్మకం పోయిందని' సంచలన వ్యాఖ్యలు చేశారు. తన అంతరాత్మ ప్రభోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 'న్యాయం జరుగుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. అందుకే మహాత్మా గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నాను. వ్యక్తిగతంగా గానీ, కనీసం నా తరఫు న్యాయవాది ద్వారా గానీ విచారణకు హాజరుకాను' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే, చట్టపరంగా తనకు ఉన్న హక్కుల ప్రకారం ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, సోమవారం విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు కావడంతో హైకోర్టు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు బెంగాల్ ఎన్నికల వేడి, మరోవైపు కేజ్రీవాల్ చుట్టూ తిరుగుతున్న ఈ న్యాయ వివాదాలు దేశ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి.మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌తో పాటు ఇతర నిందితులను ట్రయల్ కోర్టు గతంలో విడుదల చేసింది. దీనిని సవాలు చేస్తూ సీబీఐ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్నారు. అయితే, ఈమె గతంలో కేజ్రీవాల్ అరెస్ట్‌ను సమర్థిస్తూ తీర్పునిచ్చారని, అలాగే ఆమె కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. ఈ కేసు నుంచి ఆమె తప్పుకోవాలని కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. గత ఏప్రిల్ 20 ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ కొట్టివేశారు. 'న్యాయమూర్తుల నిజాయతీని లిటిగెంట్లు విచారించలేరు. కేవలం ఊహల ఆధారంగా రీక్యూసల్ కోరలేరు' అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఒక మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి, స్వయంగా న్యాయమూర్తికి వ్యతిరేకంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

# పాలన అస్తవ్యస్తంగా ఉంది



ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు.ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూలగొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబెట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో చేతకానితనంతో ఉన్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే తీవ్రంగా బాధ అవుతుందని అన్నారు. చిల్లర కూతలు, చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులను చూస్తే జాలి వేస్తుందని అన్నారు. ఇక ఈ అంతర్గత సమావేశంలోనే జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ కార్యవర్గానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రకటించారు.

## ముఖాలు చూసి టికెట్లు ఇవ్వం

సహకరించిన వారు, తమతో కలిసి నడిచిన వారికి ధన్యవాదాలు చెబుతూ తీర్మానం చేసినట్లు కేటీఆర్ తెలిపారు. అరాచక కాంగ్రెస్ పాలనకు సంబంధించి భేటీలో నిర్ణయాలు తీసుకున్నామని, రైతుబంధు తీసుకువచ్చి రైతులను ఆదుకోవడాన్ని ఐక్య రాజ్య సమితి ప్రశంసించిందన్నారు. రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు.విడతల వారీగా రైతులకు డబ్బులిస్తూ ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో సంక్షోభంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ధాన్యం దళారుల పాలైపోయిందని ఆక్షేపించారు. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు నడవట్లేదని, ప్రభుత్వం ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్ చేశారు. ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయకపోతే గ్రామాల్లో బీఆర్ఎస్ ఉద్యమిస్తుందని హెచ్చరించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర స్థాయి కమిటీ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కమిటీలను రద్దు చేశామని కేటీఆర్ తెలిపారు. తమ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు బూత్ స్థాయి నుంచి అన్ని స్థాయిల్లో పార్టీ నూతన కమిటీలు వేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి నియోజకవర్గంలోని కార్యకర్తలం దరికీ శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ పద్ధతుల్లో నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు కార్యక్ర మంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ పలు అంశాలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత రాష్ట్రస్థాయి ప్రతినిధుల భేటీలో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ మినహా అన్ని కమిటీలు రద్దు చేస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఘాటు విమర్శలు చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండా పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న పునరంకిత సందర్భం అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పాతికేళ్ల ప్రస్థానం పూర్తి సందర్భంగా కేటీఆర్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకం రెపరెపలాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకను జరుపుకుంటున్నామన్నారు. 25 వసంతాల మైలురాయిని అధిగమించిన మహోజ్వల లాంగ్ మార్చ్ అని పోస్ట్ చేశారు. బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదని ఒక విప్లవం అని అభివర్ణించారు. పార్టీ కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు, నాయకులకు, బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రంప్‌పై వ్యతిరేకతతోనే దాడికి యత్నం!

అలాగే హోటల్ భద్రత ఘోరంగా ఉందని, తాను భారీ రైఫిల్‌ను తెచ్చినా ఎవరూ గుర్తించేవారు కాదంటూ నిందితుడు వ్యాఖ్యా నించాడు. ఇక కాల్పుల ఘటన అనంతరం అధ్యక్షుడు మీడియాతో మాట్లాడుతూ.. నోట్‌లో ఉన్న ఆరోపణ లను తోసిపుచ్చారు. నిందితుడు రాసుకున్నది మీ గురించే అని భావిస్తున్నారా..? అని మీడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. అతడే దానిని రాసుకు న్నాడు. కానీ నేను రేపిస్ట్‌ని కాను. ఏమాత్రం సంబంధం లేనివాటిని నాకు ముడిపెట్టారు. నేను నిర్దోషిని అంటూ తనను ప్రశ్నించిన రిపోర్టర్‌పై అసహనం వ్యక్తంచేశారు. ప్రస్తుతం నిందితుడు రాసుకున్న అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

ట్రంప్ యంత్రాంగంలోని అధికారులను లక్ష్యంగా చేసుకోవాలని అతడు ప్రయత్నించినట్లు వెల్లడవుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగింది. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో త్రుటిలో ఆయన, సతీమణి మెలనియా, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. తుపాకులు, కత్తులతో వచ్చిన ఆగంతుకుడు 'శ్వేతసౌధం విలేకరుల సంఘం' విందు జరుగుతున్న హోటల్‌లోని బాల్‌రూంవైపు వెళ్తూ కాల్పులకు దిగడంతో ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. ట్రంప్‌ను రక్షించడానికి సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఆగమేఘాలపై స్పందించగా.. కాల్పుల చప్పుళ్లు వినగానే ప్రాణభయంతో పలువురు అతిథులు టేబుళ్ల కింద దాక్కోవాల్సి వచ్చింది. నిందితుడు కోల్ టొమాస్ అలెన్‌ను (31) అక్కడికక్కడే నిర్బంధంలో తీసుకుని సంకెళ్లు వేశారు. అతడి వద్ద ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఉలిక్కి పడేలా చేసింది. ఘటన తర్వాత కూడా విందు కొనసాగించాలని ట్రంప్ గట్టిగా భావించినా.. భద్రతాధికారులు ఆ ప్రాంగణాన్ని తక్షణం ఖాళీ చేయడమే మేలని సూచించి ఆయనను శ్వేతసౌధానికి తరలించారు. ట్రంప్‌పై దాడికి ప్రయత్నించడం రెండేళ్లలో ఇది మూడోసారి.

## మీరు దాడి చేస్తే.. మేం విధ్వంసం సృష్టిస్తాం

**టెహ్రాన్(జనంసాక్షి):** మూడు రోజుల్లో ఒప్పందం కుదుర్చుకోకపోతే ఇరాన్ చమురు పైప్‌లైన్లను పేల్చేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడంపై ఇరాన్ స్పందించింది. చమురు క్షేత్రాలు సహా తమ మౌలిక సదుపాయాలపై దాడులకు పాల్పడితే.. అమెరికాకు మద్దతిచ్చే దేశాల్లో దానికి నాలుగు రెట్లు ఎక్కువగా విధ్వంసానికి పాల్పడతామని ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ సాహెబ్ ఇస్ఫహానీ హెచ్చరించారు. తమ లెక్కలు అందరిలా కాకుండా భిన్నంగా ఉంటాయన్నారు. శత్రువులు ఒక్క చమురు బావిపై దాడి చేస్తే.. తాము నాలుగు చమురు బావులపై దాడులు చేస్తామన్నారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు, ఆస్తులను ధ్వంసం చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించకపోతే.. టెహ్రాన్‌లోని చమురు పైప్‌లైన్‌లను పేల్చేస్తామని హెచ్చరించారు. ప్రధాన ఆర్థిక వనరు అయిన చమురును నాశనం చేస్తే.. ఆ దేశం తప్పకుండా తమ మాట వింటుందన్నారు. చర్చల కోసం తమ బృందాన్ని పాక్‌కు వెళ్లొద్దని ఆదేశించారు. యుద్ధం ముగిసిపోవాలనుకుంటే ఇరాన్ నేతలే తమను సంప్రదిస్తారని అన్నారు. మరోవైపు అమెరికాతో ప్రత్యక్ష చర్చలు జరిపేందుకు ఇరాన్ ప్రతినిధి బృందం కూడా సుముఖత వ్యక్తం చేయలేదు. తమ డిమాండ్ల జాబితాను పాక్ అధికారులకు అందజేసి.. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ త్వరలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.


# విభజన శక్తులను తిప్పికొట్టాలి

కృతజ్ఞతలు తెలిపారు. రెండో విడత ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రం 6 గంటలకు తెరపడనుం డటంతో సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రజలను ఉద్దేశించి మమతాబెనర్జీ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఐకమత్యం, సంస్కృతి, నాగరికత బెంగాల్‌కు గర్వకారణమని, బెంగాల్ వారసత్వాన్ని దిగజార్చాలనుకునే విభజన, విధ్వంసకర శక్తులకు రాష్ట్రంలో చోటులేదని పరోక్షంగా బీజేపీని ప్రస్తావిస్తూ మమతా బెనర్జీ ఘాటుగా విమర్శించారు. బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి నలుదిశలకు విస్తరిస్తున్న తరుణంలో ఏ దుష్టశక్తీ దానిని అడ్డుకోలేదని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు బెంగాల్ ప్రజలకు రక్షణకవచమని, వీటిని అడ్డుకోవడం భూప్రపంచంలో ఎవరికీ సాధ్యం కాదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, శాంతి, ప్రగతికి అండగా ప్రజలు నిలబడతారనే నమ్మకం తనకు ఉందని మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. 'మన భాష, మన సంస్కృతి, గర్వించదగిన ఈ నేల వారసత్వాన్ని మనం పరిరక్షించుకోవాలి. కులం, మతం, భాష, నేపథ్యంతో సంబంధం లేకుండా ఈనెల 29న ప్రజలంతా జోరఫూల్ గుర్తుకు ఓటు వేసి మా-మాటి-మనుష్ అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చాలి' అని మమతా బెనర్జీ కోరారు. భవానీపూర్ నియోజకవర్గం నుంచి మమతా బెనర్జీ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈనెల 29న జరగనున్న తుది విడత పోలింగ్‌లో భవానీపూర్ నియోజకవర్గం కూడా ఉంది. రెండు విడతలుగా నిర్వహిస్తున్న ఈ పోలింగ్‌లో తొలి విడత పోలింగ్ ఈనెల 23న జరిగింది. అనూహ్యంగా 93 శాతం పోలింగ్ నమోదైంది. అయితే భారీ పోలింగ్ తమకే అనుకూలమని, పోలింగ్ జరిగిన 152 నియోజకవర్గాల్లో 110 స్థానాలను తాము గెలుచుకోనున్నామని బీజేపీ ధీమా వ్యక్తం చేసింది. బీజేపీ వాదనను టీఎంసీ తోసిపుచ్చింది.

# పోలీసులకు డీజీపీ కానుక

**ప్రతి ఉద్యోగికి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు**

**ఉత్తర్వులు జారీచేసిన డీజీపీ శివధర్ రెడ్డి**





**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ పోలీసు శాఖ సిబ్బందికి డీజీపీ బి. శివధర్ రెడ్డి శుభవార్త తెలిపారు. పోలీసుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇకపై ప్రతి పోలీసు ఉద్యోగికి వారి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసులు విధుల్లో తీవ్ర ఒత్తిడిలో పనిచేస్తూ వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించలేకపోతున్నారని గుర్తించిన డీజీపీ, వారి మానసిక ఉల్లాసం, కుటుంబ బంధాలు బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు... కుటుంబ సభ్యులతో ముఖ్యమైన సందర్భాలను ఆనందంగా గడిపే అవకాశాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు.

# రీ క్రేన్లు కూలి ఐదుగురు మృతి

- **ఎన్‌సిసి ఇనుప ఫ్రేమ్ స్ట్రక్చర్ తయారీ కంపెనీలో ప్రమాదం**






**శంకర్ పల్లి, ఏప్రిల్ 27(జనం సాక్షి) :** శంకర్ పల్లి మండలం మహాలింగాపురం గ్రామ పరిధిలో ఇనుప ఫ్రేమ్ స్ట్రక్చర్ తయారీ కంపెనీలో గాలి వాన కు భారీ క్రేన్లు కూలి ఐదుగురు మృతి చెందారు. మరో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వీరంతా శంకర్పల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ కంపెనీలో పని చేసే వారంతా జార్ఖండ్, బీహార్,ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన కూలీలుగా ఉన్నట్లు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో నిబంధనలను పట్టించుకోకపోవడం తో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తుండగా కంపెనీ వారు మాత్రం ఈదురు గాలులకు గాలి వాన ఒక క్రేన్ మరో క్రేన్ పై పడటంతో ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్,చేవెళ్ల ఆర్డీవో పార్థసారథి రెడ్డి, శంకర్పల్లి తహసిల్దార్ సురేందర్ మరియు వైద్య సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. చనిపోయిన వారిని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గాయాలైన వారిని శంకర్పల్లి తదితర ప్రాంతాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు.

**మృతులు వీరే..**

సోమవారం సాయంత్రం శంకర్పల్లికి సమీపంలోని ఎన్ సీ సీ కంపెనీలో జరిగిన క్రేన్ ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడ్డారు.వీరిలో ముఖేష్, నాగేందర్ మాతూర్ (జార్ఖండ్ రాష్ట్రం) అలీ హుస్సేన్, సాజిద్, సోను (ఉత్తరప్రదేశ్) చికిత్స పొందుతున్న వారు పీతు, మిథున్ స్వల్ప గాయాలతోపదిమంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శంకరపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముధసిర్ అలీ తెలిపారు.

**సంఘటన స్థలాన్ని సందర్శించిన చేవెళ్ల డీసీపీ**

భారీ క్రేన్లు కూలిపోవడంతో జరిగిన ప్రమాద సంఘటన స్థలాన్ని చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్ సందర్శించారు.జరిగిన సంఘటన గురించి కంపెనీ నిర్వాహకుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కంపెనీని సందర్శించి జరిగిన సంఘటన గురించి ఆరా తీశారు.

# స్వీయ గణన పోర్టల్‌లో బీసీ, మైనారిటీ కులాలు మాయం

- **రాష్ట్ర ప్రభుత్వం పోర్టల్‌ను సరిచేయాలి**
- **మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** జనగణన 2027లో భాగంగా ఆదివారం నాడు ప్రారంభించబడిన స్వీయ గణన పోర్టల్ లో బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కులాల పేర్లు కనిపించకపోవడం పట్ల మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ఆదివారం స్వీయ గణన కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా లోక్ భవన్ లో అధికారికంగా ప్రారంభించడం జరిగిందని, విద్యా , ఆరోగ్యం, ఉపాధి, గృహనిర్మాణం వంటి మౌళిక సదుపాయాలకు సంబందించిన విధానాలను రూపోందించటంలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని అందులో భాగంగా రాష్ట్రంలోని ప్రజలందరూ స్వీయ గణనలో భాగస్వాములై తమ వివరాలను స్వయంగా మొబైల్లో https://se.census.gov.in పోర్టల్ నందు నమోదు చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారని కానీ ఇందులో ఎస్సీ, ఎస్టీ, ఇతరులు సమాచారం మాత్రమే పొందు పరచటం జరిగిందని, బీసీ, మైనార్టీ వంటి కులాల ఆప్షన్ ను పోర్టల్ ఎక్కడా పొందుపరచలేదని, దీని కారణంగా జాతీయ స్థాయిలో జరగనున్న జనగణనలో బీసీ, మైనార్టీ వర్గాల వారు జనరల్ కేటగిరిలో నమోదు చేసుకుంటే ఈ వర్గాల ప్రజలు నష్టపోయో అవకాశం ఉందని, కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి స్వీయ గణన పోర్టల్ నందు గల తప్పులు సరి చేసి బీసీ, మైనార్టీ కులాలు, ఉపకులాల పేర్లను సంక్షిప్తంగా పొందుపరచాలని కోరారు. గతంలో జరిగిన జనగణనలో ఇటువంటి పొరపాట్లు ఎక్కడా జరగలేదని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే తెలంగాణ రాష్ట్రంలో గల అన్ని కులాల పేర్లను ఈ పోర్టల్ నందు పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు.

# జోహన్నెస్‌బర్గ్‌లో బీఆర్ఎస్ వార్షిక దినోత్సవం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** దక్షిణాఫ్రికాలోని జోహానెస్‌బర్గ్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ దక్షిణాఫ్రికా అధ్యక్షుడు నాగరాజు గుర్రాల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ 26వ వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జోహానెస్‌బర్గ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు హాజరయ్యారు. అధ్యక్షుడు నాగరాజు గుర్రాల మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు జరిగిన ప్రస్థానాన్ని విశ్లేషించారు. తెలంగాణ సాధన లక్ష్యంతో ప్రారంభమైన ఈ ఉద్యమం శక్తివంతమైన రాజకీయ శక్తిగా మారిందని వివరించారు. తెలంగాణ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల కొనసాగింపుకోసం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఎంతో అవసరమని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఫ్రీడమ్ డే, అలానే తెలంగాణ కోసం బీఆర్ఎస్ పుట్టి పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న రోజు అని, రెండు జాతులకూ మార్గదర్శకమైన మహత్తర రోజులని భూమి వేరు అయినా పోరాటం ఒకటే, స్వేచ్ఛ కోసం రగిలిన జ్వాల ఒకటేనని, త్యాగాల తాలూకు గర్వం ఒకటేనని తెలిపారు. ఒకటి సమానత్వానికి నాంది అయితే మరొకటి ఆత్మగౌరవానికి ఆది అని తెలిపారు. రెండూ ప్రజల భవిష్యత్తును మార్చిన చరిత్ర ఘట్టాలని మండేలా , కేసీఆర్ ఇద్దరు యోధులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి మేడసాని, సాయి కిరణ్ నల్ల, సుమన్ పోరండ్ల, అరవింద్ చీకోటి, రాజయ్య చీకోటి, మహేందర్ రెడ్డి ఎల్లనొల్ల తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఉప్పల



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గాంధీ భవన్‌లో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో బూత్ లెవల్ ఏజెంట్లు, మండల కమిటీల నియామకాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీని గ్రామ స్థాయి నుండి మరింత బలోపేతం చేయడం, ప్రతి కార్యకర్తను ప్రజల తరపున పోరాడే విధంగా సిద్ధం చేయడం ముఖ్య లక్ష్యంగా చర్చించారు. రాబోయే రోజుల్లో సంస్థాగతంగా పార్టీని మరింత శక్తివంతం చేసేందుకు అవసరమైన చర్యలపై నాయకులు మార్గదర్శనం చేశారు.

# బంకుల వద్ద బార్లు తీరిన వాహనాలు

- **పెట్రోల్, డీజిల్ కొరతతో ఇబ్బందులు**
- **వరంగల్లో వాహనదారుల అవస్థలు**



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** పెట్రోలు పెట్రోలు.. డీజిలు డీజిల్ అంటూ వరంగల్ నగరంలోని వాహనదారులు పెట్రోల్ బంకుల వద్దకు పరుగులు తీశారు. కొన్ని పెట్రోల్ బంకుల వద్ద నో స్టాక్ బోర్డు పెట్టడంతో పెట్రోలు డీజిల్ ఉన్నటువంటి కొన్ని బంకుల వద్ద వాహనదారులు బారులు తీరి కనిపించారు. వరంగల్ నగరంలో మధ్యాహ్నం నుంచి ఈ సమస్య ఏర్పడింది. ఇటు ద్విచక్ర వాహనదారులు, అటు ఆటో, ఫోర్ వీలర్ వాహనదారులు గంటల తరబడి పెట్రోల్ డీజిల్ కోసం బారుల తీరడం కనిపించింది. ఉన్నట్టుండి పెట్రోల్ డీజిల్ కొరత ఎందుకు ఏర్పడిందో వాహనదారులకు అర్థం కాలేదు. వాహనాలు నడవాలంటే పెట్రోల్ డీజిల్ ఉండాలి. అందుకనే కొంతమంది వాహనదారులు పెట్రోల్ డీజిల్ కోసం క్యాన్లను బాటిల్లు పట్టుకొని వచ్చి లైన్లో నిలవడం కనిపించింది. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ఇదే పరిస్థితి. కొన్ని బంకులు తమ వద్ద ఉన్నటువంటి పెట్రోల్ డీజిల్ అయిపోగానే నో స్టాక్ బోర్డు పెట్టడం జరిగింది. వాహనదారులు తమ వాహనాలలో పెట్రోల్ డీజిల్ పోయించుకునే క్రమంలో రద్దీ ఎక్కువ కొన్నిచోట్ల తోపులాటలు కూడా జరిగినట్లు సమాచారం. ఇరాన్ అమెరికా యుద్ధం జరిగిన సమయంలో కూడా వరంగల్లో పెట్రోలు డీజిల్ కొత్త ఏర్పాటు లేదు కానీ ప్రస్తుతం ఈ కొరత వాళ్ల వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవడం కనిపించింది. ఈ విషయంలో ప్రభుత్వం అధికారులు పెట్రోల్ డీజిల్ వినియోగ దారుల కోసం తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## పెట్రోల్, డీజిల్ కోసం రాయచూర్ బాట పట్టిన నడిగడ్డ వాహనదారులు



**గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** నిన్న అలంపూరు, నేడు గద్వాల నడిగడ్డ ప్రాంతంలో డీలర్లు పెట్రోల్ ,డీజిల్ ను కృత్రిమ కొరత సృష్టించినందుకు నడిగడ్డ ప్రాంతం నుండి వాహనదారులు కర్ణాటక రాష్ట్రమైన రాయచూర్ కు వెళ్లి పెట్రోల్, డీజిల్ తీసుకొని వస్తున్నట్లు తెలుస్తోంది. మునుపెన్నడు లేని విధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో పెట్రోల్, డీజిల్ సృష్టించి అధిక రేట్లకు విక్రయించాలని తలంపుతో కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు వాహనదారులు అనుకుంటున్నారు. ఈ విషయంపై జిల్లా సివిల్ సప్లై అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరించడం వల్లే ఈ వ్యవహారం నడుస్తుందని వారిపైన జిల్లా ప్రజల ఆరోపణలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై జిల్లా సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్ ను జనం సాక్షి వివరణ కొరకు ఫోన్ చేస్తే అతని లిఫ్ట్ చెయ్యలేదు చేయకపోవడం వెనుక అంతర్యం ఏముందో అర్థం కావడం లేదని, ఈ వ్యవహారం అంతా పౌర సరఫరాల శాఖ అధికారుల చేతివటం వల్లే ఇలా సృష్టిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సోమవారం జిల్లా పౌర సరఫరా ల శాఖ అధికారి, డీలర్లు , ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పెట్రోలు, డీజిల్ ను కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆ సమావేశంలో హెచ్చరించినట్లు తెలుస్తోంది.

# సీనియర్ జర్నలిస్ట్, ఉప ముఖ్యమంత్రి పిఆర్వో మధు గుండెపోటుతో మృతి



**నల్లగొండ ప్రతి నిధి, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** ఉప ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మారబోయిన మధు సూదన్ తీవ్రమైన గుండెపోటుతో అపోలో స్పెక్ట్రా ఆసుపత్రిలో మరణించారు. ఈనాడు ఆంధ్రజ్యోతి వంటి సంస్థలలో సీనియర్ జర్నలిస్టుగా కీలక బాధ్యతలను గతంలో ఆయన నిర్వహించారు.విధి నిర్వహణలో నికార్సైన పాత్రికేయుడిగా పనిచేశారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం చాతి నొప్పితో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సమయంలో కార్డియాక్ అరెస్టు కావడంతో సమీపంలోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స నిర్వహిస్తున్న సమయంలో మరో మారు కార్డియాక్ అరెస్ట్ కావడంతో మృతి చెందారు.మారబోయిన మధుసూదన్ మృతి పట్ల ఉపముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మధుసూదన్ మృతి పట్ల ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిజాయతీ గల పాత్రికేయుడిని కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు. మధుసూదన్ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన హఠాన్మరణం తీవ్రంగా కలచివేసిందన్నారు. సమాచార కమిషనర్ ముకుంద రెడ్డి కూడా సంతాపం ప్రకటించారు.

# అధికారిక ఉత్తర్వులు లేకుండా నియామకమా?

- **అక్రిడిటేషన్ కమిటీలో ముగ్గురు సభ్యులను నియమించడంపై ఫిర్యాదు**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా ముగ్గురు సభ్యులను నియమించడంపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. సోమవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధుల బృందం కమిషనర్ ను కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తను కొనసాగుతున్న యూనియన్ నుండి ముగ్గురు అనుబంధ సంఘ సభ్యులను స్వయంగా నామినేట్ చేసి నిబంధనలకు విరుద్ధంగా గత సమావేశం లో రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ సభ్యులుగా ప్రకటించారని తెలిపారు. అంతే కాకుండా వారిని సమావేశంలో కూర్చోవడానికి అనుమతించారని అన్నారు. 252 జీవో ప్రకారం వీడియో జర్నలిస్ట్, ఫోటోశ్రీ జర్నలిస్ట్, చిన్న పత్రికల నుండి ముగ్గురు సభ్యులను గత నెల రోజుల క్రితమే అధికారికంగా ఒక్కొక్కరు చొప్పున ఎంపిక చేసి ప్రకటించారని, అదే కోటా కింద మరో ముగ్గురు సభ్యులను తాజాగా నామినేట్ చేయడం, ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడకపోవడాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. నూతనంగా నియమించిన సభ్యులతో ఫోటో జర్నలిస్ట్ కోటా కింద ఇద్దరు, వీడియో జర్నలిస్ట్ కోట కింద ఇద్దరు, చిన్న పత్రికల కోట కింద ఇద్దరు సభ్యులు జీవో కు విరుద్ధంగా కొనసాగుతున్నారని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు . చైర్మన్ ఇష్టానుసారంగా తనకు అనుకూలమైన వ్యక్తులను సభ్యులుగా నియమించుకోవడం పట్ల వారు అభ్యంతరాన్ని తెలిపారు. వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకొని సమస్య పరిష్కరించకపోతే కోర్టులో సవాలు చేస్తామని తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, ఐ జె యు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ తదితరులున్నారు.



# ఈతకు వెళ్లి యువకుడు మృతి

**సారంగాపూర్, ఏప్రిల్ 27(జనం సాక్షి) :** సారంగాపూర్ మండలం వైకుం ఠపుర్ గ్రామా నికి చెందిన సతేల్లి సాయి ప్రసాద్(23) స్నేహితులతో కలిసి సోమవారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ధోనిగమ్ వాగులో స్నానం చేయడానికి వెళ్లి ఈత రాక ప్రమాదవశత్తు నీటిలో మునిగి చనిపోయాడు. మృతుడి తండ్రి సాయన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# సచివాలయంలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

**హైదరాబాద్, ఏప్రిల్27 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నెదుట రాష్ట్ర సచివాలయంలో అగ్నిమాపక శాఖ, ఎస్ఆర్ఎఫ్ లు సంయుక్తంగా అగ్నిప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాయి. సచివాలయం లోని అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ అవగాహన కార్యక్రమంలో అగ్ని భద్రతా చర్యలపై అవగాహన తోపాటు అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై అగ్ని భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక అగ్ని భద్రతా చర్యలు, ఎవాక్యు యేషన్ డ్రిల్స్ విధానం, అత్యవసర ప్రతిస్పం దన విధానాల ప్రాముఖ్యతపై వివరంగా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే మూలాలు, అగ్ని భద్రత, , రక్షణ చర్యలను లైవ్ డిమానిస్ట్రేషన్ ద్వారా వివరించారు.ఈ సంద్రాభంగా అగ్నిమా పక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటనారాయణ, సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి దేవీదాస్, .డీ.ఎఫ్.ఓ లు వెంకన్న, శ్రీనివాస్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

# అద్భుతమైన ఓరుగల్లు కోట శిలా తోరణాలు

**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 27(జనంసాక్షి):** ఓరుగల్లు కోటను సందర్శించిన ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ అధికారులు చారిత్రక కాకతీయులనాటి రెండో రాజధాని ఓరుగల్లు కోటను సోమవారం భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ఈడి ఎస్.కె గుప్తా , జై గౌరవ చౌదరి, జేజిఎం బాలెన్ధర్ కుమార్, డీజీఎం లు ఉమేష్ కుమార్ తివారి , ఏజీఎం గోపాలకృష్ణులు సందర్శించారు. వారికి తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ శిల్ప సంపదను వివరించారు. వారి వెంట కిల్లా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, ఆర్ఐ కీర్తన్, రెవెన్యూ సిబ్బంది, పురావస్తు శాఖ కోఆర్డినేటర్ శ్రీకాంత్, టూరిజం సిబ్బంది వారి వెంట ఉన్నారు.



# వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో గర్భస్థ శిశువు మృతి

- **సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ వినతి**



**మునగాల, ఏప్రిల్27 (జనం సాక్షి):** మండలంలోని ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గర్భస్థ శిశువు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండల పరిధిలోని బరఖత్ గూడెం గ్రామానికి చెందిన మొలుగూరి లింగయ్య కుమార్తె రమ్య 9 నెలల గర్భిణీ. ఆదివారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆశా కార్యకర్త సైదమ్మకు తెలియజేయడంతో మునగాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అయితే సమయానికి సరైన చికిత్స అందించకపోవడంతో పాటు వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. పరిస్థితి విషమించడంతో గర్భస్థ శిశువు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
28 ఏప్రిల్ 2026

# భారత ఆర్థిక పునరుద్ధరణలో 1991 సంస్కరణల కీలక పాత్ర!

భారతదేశ ఆర్థిక చరిత్రలో 1991 సంవత్సరం ఒక మలుపు తిరిగిన ఘట్టంగా నిలిచింది. ఆ కాలంలో దేశం తీవ్రమైన విదేశీ మారక నిల్వల సంక్షోభాన్ని ఎదుర్కొంటూ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయత కోల్పోయే పరిస్థితికి చేరుకుంది. ఈ అత్యవసర పరిస్థితుల్లో అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు నాయకత్వం దేశానికి ఒక కొత్త దిశను చూపించింది. సోషలిస్టు ఆధారిత నియంత్రిత ఆర్థిక విధానాల నుండి మార్కెట్ ఆధారిత క్యాపిటలిస్టు విధానాల వైపు భారతదేశాన్ని మలిచిన కీలక నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచారు. ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు కేవలం తాత్కాలిక సంక్షోభాన్ని అధిగమించడమే కాకుండా, భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు పునాది వేశాయి.

ఆ కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ "లైసెన్స్ రాజ్" అనే వ్యవస్థలో చిక్కుకుని, పారిశ్రామిక వృద్ధి మందగించింది. ప్రభుత్వ నియంత్రణలు అధికంగా ఉండటం వల్ల ప్రైవేట్ రంగం అభివృద్ధి చెందే అవకాశాలు చాలా పరిమితమయ్యాయి. ఈ నేపథ్యంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం నియంత్రణలను సడలించడం ద్వారా ఆర్థిక స్వేచ్ఛకు మార్గం సుగమం చేసింది. పరిశ్రమలపై ఉన్న అనవసర అనుమతుల వ్యవస్థను తొలగించ ఓడం ద్వారా వ్యాపార కార్యకలాపాలకు వేగం వచ్చింది. విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా దేశానికి అవసరమైన మూలధనం సమకూరింది. ఈ చర్యలు ఆర్థిక వ్యవస్థను గ్లోబల్ మార్కెట్‌తో అనుసంధానించాయి. బ్యాంకింగ్ రంగంలో కూడా ముఖ్యమైన మార్పులు తీసుకువచ్చారు. వాణిజ్య బ్యాంకుల పనితీరును మెరుగుపరచడం, నష్టాల్లో ఉన్న పబ్లిక్ సెక్టార్ సంస్థలను పునర్వ్యవస్థీకరించడం వంటి చర్యలు చేపట్టారు. కరెన్సీ విలువను తగ్గించడం ద్వారా ఎగుమతులను ప్రోత్సహించారు. దిగుమతులపై ఉన్న పరిమితులను తగ్గించడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహించారు. ఈ మార్పులు భారతదేశాన్ని గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్య దేశంగా నిలబెట్టాయి.

పీవీ నరసింహారావుచేపట్టిన మరో కీలక నిర్ణయం ఆర్థిక విధానాల్లో ప్రైవేటీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రమే దేశాభివృద్ధికి దోహదపడతాయనే భావనను మార్చి, ప్రైవేట్ రంగానికి అవకాశాలు కల్పించారు. దీనివల్ల పోటీ వాతావరణం ఏర్పడి ఉత్పాదకత పెరిగింది. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తరించింది. ఉద్యోగ అవకాశాలు విస్తరించాయి. దీని ఫలితంగా మధ్య తరగతి వర్గం విస్తరించింది.

ఆర్థిక సంస్కరణలు దేశంలోని ఐటి రంగ అభివృద్ధికి బలమైన పునాది వేశాయి. సాఫ్ట్‌వేర్ ఎగుమతులు పెరిగి, భారతదేశం ఐటి రంగంలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందింది. విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపాయి. ఈ మార్పులు దేశంలో నగరీకరణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడ్డాయి. అయితే ఈ సంస్కరణలపై విమర్శలు కూడా లేకపోలేదు. ఆర్థిక అసమానతలు పెరిగాయని, గ్రామీణ ప్రాంతాలు తక్కువగా ప్రయోజనం పొందాయని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, దీర్ఘకాలిక దృష్టిలో చూస్తే ఈ సంస్కరణలు భారతదేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించాయని చెప్పవచ్చు. గ్లోబలైజేషన్ ప్రభావంతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమైంది.

పీవీ నరసింహారావు నాయకత్వంలో చేపట్టిన ఈ మార్పులు భారతదేశాన్ని ఒక మూసబడిన ఆర్థిక వ్యవస్థ నుండి తెరచిన మార్కెట్ వ్యవస్థగా మలిచాయి. ఈ మార్పులు లేకపోయి ఉంటే భారతదేశం ఈరోజు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఈ స్థాయికి చేరుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉండేవి. ఆయన దూరదృష్టి, ధైర్యసాహసం దేశానికి ఒక కొత్త ఆర్థిక యుగాన్ని తీసుకువచ్చాయి.

మొత్తం గా పరిశీలిస్తే, పీవీ నరసింహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు తక్షణ సంక్షోభ పరిష్కారం మాత్రమే కాకుండా, భారతదేశ భవిష్యత్తు ఆర్థిక బలోపేతానికి బలమైన పునాది వేశాయి. ఇవి దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో ప్రముఖ స్థానానికి తీసుకెళ్లిన మార్గదర్శక చర్యలుగా నిలిచాయి.

పీవీ నరసింహారావు ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల ప్రభావం 1990ల తర్వాతి దశాబ్దాల్లో స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా స్థూల దేశీయోత్పత్తి (+ఙూ) వృద్ధిరేటు గణనీయంగా పెరగడం ద్వారా ఈ మార్పుల ప్రభావాన్ని అంచనా వేయవచ్చు. 1980ల చివర్లో సగటున 4--5% వద్ద ఉన్న వృద్ధి రేటు, 1990ల మధ్యనాటికి 6--7% స్థాయికి చేరుకుంది. ఇది భారతదేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో ముందంజలో నిలిపింది. పరిశ్రమలు, సేవారంగం వేగంగా విస్తరించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగాసేవారంగం +ఙూలో కీలక భాగస్వామిగా మారింది.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఖీణ×) ప్రవాహం కూడా ఈ సంస్కరణల ఫలితంగా పెరిగింది. 1991కు ముందు భారతదేశంలో విదేశీ పెట్టుబడులు చాలా పరిమితంగా ఉండేవి. కానీ సంస్కరణల అనంతరం వివిధ రంగాల్లో విదేశీ కంపెనీలకు అవకాశాలు



కల్పించడంతో పెట్టుబడులు భారీగా పెరిగాయి. ఆటోమొబైల్, టెలికమ్యూనికేషన్, ఔషధ రంగాలు, రిటైల్ వంటి విభాగాల్లో అంతర్జాతీయ సంస్థలు ప్రవేశించాయి. ఇది సాంకేతిక పరిజ్ఞానం మార్పిడి, నాణ్యత ప్రమాణాల మెరుగుదలకు దోహదపడింది.

వాణిజ్య స్వేచ్ఛీకరణ కూడా భారత ఆర్థిక వ్యవస్థకు కీలక మలుపు తీసుకొచ్చింది. దిగుమతులపై ఉన్న కట్టుబాట్లను తగ్గించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్లకు దేశం మరింతగా తెరుచుకుంది. ఎగుమతులు పెరిగి విదేశీ మారక నిల్వలు గణనీయంగా మెరుగుపడ్డాయి. 1991లో కేవలం కొన్ని వారాల దిగుమతులకు సరిపడే విదేశీ నిల్వలు మాత్రమే ఉన్నప్పటికీ, తదుపరి దశాబ్దాల్లో ఇవి వందల బిలియన్ డాలర్ల స్థాయికి చేరుకున్నాయి. ఇది ఆర్థిక స్థిరత్వానికి బలమైన సంకేతంగా పరిగణించబడింది.

టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు దేశాన్ని డిజిటల్ యుగానికి తీసుకెళ్లాయి. ప్రైవేట్ రంగ ప్రవేశంతో టెలిఫోన్ సేవలు విస్తరించాయి. తర్వాతి దశలో మొబైల్ ఫోన్ విప్లవానికి ఇది పునాది వేసింది. ఇంటర్నెట్ సేవలు విస్తరించడం ద్వారా సమాచార విప్లవం చోటుచేసుకుంది. ఇది విద్య, వ్యాపారం, పరిపాలన రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీసింది.

ప్రపంచీకరణ ప్రభావంతో భారతదేశం అంతర్జాతీయ వాణిజ్యంలో కీలక పాత్ర పోషించే దేశంగా ఎదిగింది. ఐటి సేవలు, ఔషధ ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులు వంటి విభాగాల్లో భారతదేశం ప్రపంచ మార్కెట్‌లో స్థానం సంపాదించింది. విదేశీ మారక నిల్వలు పెరగడం ద్వారా దేశం ఆర్థికంగా మరింత బలపడింది.

మొత్తం దృష్టిలో చూస్తే, పీవీ నరసింహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశానికి దీర్ఘకాలికంగా స్థిరమైన వృద్ధి మార్గాన్ని అందించాయి. కొన్ని సమస్యలు, అసమానతలు ఉన్నప్పటికీ, ఈ సంస్కరణలు లేకుండా దేశం ఈ స్థాయిలో అభివృద్ధి చెందడం కష్టసాధ్యమే. ఈ మార్పులు భారతదేశాన్ని ఒక ఆత్మవిశ్వాసంతో కూడిన, ప్రపంచంతో పోటీ పడగల ఆర్థిక శక్తిగా మలిచాయి.

పీవీ నరసింహారావు ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల రెండో దశ ప్రభావం 2000ల తర్వాత మరింత స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా సమాచార సాంకేతిక రంగం విస్తరణ దేశ ఆర్థిక దిశను పూర్తిగా మార్చేసింది. సాఫ్ట్‌వేర్ సేవలు, బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందాయి. ఈ పరిణామం వల్ల భారతదేశం ప్రపంచ ఐటి కేంద్రంగా నిలిచింది. విదేశీ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. ఈ ప్రక్రియలో యువతకు కొత్త తరహా ఉద్యోగ అవకాశాలు ఏర్పడ్డాయి. నగర కేంద్రాల అభివృద్ధి వేగవంతమైంది.

మౌలిక వసతుల అభివృద్ధి కూడా ఈ సంస్కరణల కొనసాగింపుగా ముందుకు సాగింది. జాతీయ రహదారుల నిర్మాణం, పోర్టుల విస్తరణ, విమానాశ్రయాల ఆధునీకరణ వంటి చర్యలు దేశ వాణిజ్య సామర్థ్యాన్ని పెంచాయి. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ ప్రాజెక్ట్ వంటి పెద్ద ప్రాజెక్టులు దేశ రవాణా రంగానికి కొత్త ఊపిరి ఇచ్చాయి. ఈ మౌలిక వసతుల పెరుగుదల వల్ల పారిశ్రామిక వృద్ధికి బలమైన మద్దతు లభించింది. ఆర్థిక రంగంలో బ్యాంకింగ్ సంస్కరణలు కొనసాగుతూ డిజిటల్ బ్యాంకింగ్ దిశగా మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రైవేట్ బ్యాంకుల విస్తరణతో పాటు పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల పోటీ సామర్థ్యం పెరిగింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఇది ఆర్థిక లావాదేవీలను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలకు కూడా బ్యాంకింగ్ సేవలను విస్తరించాయి.

చిన్నతరహా పరిశ్రమలు కూడా ఈ ఆర్థిక మార్పుల ప్రభావంతో కొత్త అవకాశాలను పొందాయి. మార్కెట్ యాక్సెస్ పెరగడం, ఎగుమతుల అవకాశాలు విస్తరించడం ద్వారా మీవీజు రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వామిగా మారింది. ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు ఈ రంగానికి మరింత బలాన్ని అందించాయి. స్టార్టప్ సంస్కృతి అభివృద్ధి చెందడం కూడా ఈ సంస్కరణల ప్రత్యక్ష ఫలితంగా భావించవచ్చు.

అయితే, ఈ దశలో పర్యావరణ సమస్యలు కూడా ముందుకు వచ్చాయి. పారిశ్రామికీకరణ వేగవంతం కావడం వల్ల కాలుష్యం, సహజ వనరుల వినియోగం పెరిగింది. ఇది సస్టైనబుల్ డెవలప్‌మెంట్ అవసరాన్ని ముందుకు తెచ్చింది. ఆర్థిక వృద్ధి సరిపోదు, పర్యావరణ పరిరక్షణ కూడా సమానంగా ముఖ్యమని పాలక వర్గాలు గుర్తించాయి. దీనివల్ల గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక శక్తి వనరులపై దృష్టి పెరిగింది. సామాజిక రంగాల్లో కూడా సంస్కరణల ప్రభావం విస్తరించింది. విద్యా రంగంలో ప్రైవేట్ సంస్థల సంఖ్య పెరగడం వల్ల ఉన్నత విద్య అందుబాటు విస్తరించింది. ఆరోగ్య రంగంలో కార్పొరేట్ ఆసుపత్రులు విస్తరించడంతో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఈ సేవల ఖర్చు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు భారంగా మారిన సందర్భాలు కూడా ఉన్నాయి. అందువల్ల సామాజిక భద్రతా పథకాల అవసరం పెరిగింది.

పన్నుల సంస్కరణలలో మరో కీలక అడుగు వస్తు సేవల పన్ను (+ూ) అమలు. ఇది దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానాన్ని తీసుకువచ్చింది. రాష్ట్రాల మధ్య వాణిజ్యానికి ఉన్న అవరోధాలు తగ్గాయి. పన్ను వ్యవస్థ పారదర్శకంగా మారింది. ఆదాయ వృద్ధికి ఇది సహకరించింది.

ప్రపంచీకరణ ప్రభావంతో భారతదేశం అంతర్జాతీయ రాజకీయ ఆర్థిక వేదికలపై కీలక పాత్ర పోషించడం ప్రారంభించింది. +20 వంటి వేదికల్లో భారతదేశం ప్రభావం పెరిగింది. విదేశీ విధానాల్లో ఆర్థిక ప్రయోజనాలు ప్రధాన పాత్ర పోషించాయి. ఇది దేశాన్ని ఒక బాధ్యతాయుత ఆర్థిక శక్తిగా నిలబెట్టింది.

డిజిటల్ ఎకానమీ అభివృద్ధి ఈ దశలో అత్యంత ముఖ్యమైన పరిణామంగా చెప్పవచ్చు. యూపీఐ వంటి చెల్లింపు వ్యవస్థలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఈ మార్పులు ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడంతో పాటు పారదర్శకతను పెంచాయి. డిజిటల్ ఇండియా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలకు కూడా టెక్నాలజీని తీసుకెళ్లాయి.


మొత్తంగా పరిశీలిస్తే, పీవీ నరసింహారావు ప్రారంభించిన సంస్కరణలు క్రమంగా విస్తరించి, భారతదేశాన్ని ఒక బలమైన, విభిన్న రంగాల్లో ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా మలిచాయి. ప్రారంభ దశలో తీసుకున్న నిర్ణయాలు తరువాతి దశల్లో విస్తరించి, దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశాయి. ఈ సంస్కరణల ప్రభావం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, వృద్ధి, గ్లోబల్ ప్రాధాన్యత అన్నీ ఈ మార్పుల ఫలితంగానే రూపుదిద్దుకున్నాయి.

భారతదేశ ఆర్థిక చరిత్రను సమగ్రంగా పరిశీలించినప్పుడు, 1991లో ప్రారంభమైన సంస్కరణలు కేవలం ఒక ఆర్థిక విధాన మార్పుగా కాకుండా, దేశ అభివృద్ధి తత్వాన్ని పూర్తిగా మార్చిన విప్లవాత్మక దశగా నిలుస్తాయి. ఈ మార్పులకు పునాది వేసిన నాయకుడిగా్రా. ఎ. చీుతీుంఱఅఎష్ణు ఖశీ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆయన చూపిన దూరదృష్టి, రాజకీయ ధైర్యం, సమయోచిత నిర్ణయాలు లేకపోయి ఉంటే భారతదేశం ఆర్థికంగా తీవ్రమైన సంక్షోభంలోనే చిక్కుకుని ఉండే అవకాశం ఎక్కువగా ఉండేది.ల

ఈ సంస్కరణల వల్ల భారతదేశం ఒక మూసబడిన, నియంత్రిత ఆర్థిక వ్యవస్థ నుండి ప్రపంచంతో పోటీ పడగల తెరచిన మార్కెట్ వ్యవస్థగా మారింది. ప్రైవేట్ రంగానికి లభించిన ప్రాధాన్యత, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, వాణిజ్య స్వేచ్ఛీకరణ వంటి చర్యలు దేశానికి కొత్త అవకాశాలను తెరిచాయి. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించడం, సాంకేతిక రంగం వేగంగా ఎదగడం, మధ్యతరగతి విస్తరణ వంటి పరిణామాలు ఈ సంస్కరణల ప్రత్యక్ష ఫలితాలుగా భావించవచ్చు.

అయితే ఈ మార్పులు కొన్ని సవాళ్లను కూడా తీసుకొచ్చాయి.

ఆదాయ అసమానతలు పెరగడం, గ్రామీణ ప్రాంతాలు పూర్తిస్థాయిలో లాభపడకపోవడం, పర్యావరణ సమస్యలు తీవ్రతరమవడం వంటి అంశాలు సంస్కరణల



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

## ఇగోలొద్దు.. మాట్లాడుకుందాం

పశ్చిమాసియాలోని యుద్ధకాండ
మనకు ఎన్నో పాఠాలను
నేర్పిస్తూనే వుంది
సామాన్య ప్రజానీకానికి
చేదు అనుభవాలను మిగిల్చింది
యుద్ధకాండ ఇతి వృత్తం యావత్తు
ఇంధనం చుట్టే తిరుగుతుంది
సిలిండర్ బండ ఒక్కటి దొరకక
సామాన్యుల పరుగులు..!
వాహనాల్లో ఇంధనం కోసం
బారులు తీరుతున్న జనాలు
యుద్ధం నెపంతో నిత్యావసర
సరుకులు నింగినంటుతున్నాయి
సహజ వనరులు దొరకక
హోటళ్లు మూసివేసారు
రూపాయి విలువ
ఎప్పుడో పడిపోయింది
సెన్సెక్స్ ఎద్దు
రంకె వేయడం మానేసింది
ప్రత్యక్ష యుద్ధాల ప్రభావం
పాల్గొన్న దేశాలకు మాత్రమే కాదు
దూర దేశాలపై తీవ్ర ప్రభావం పడింది
నిలదొక్కు కోవటానికి
చాలా కాలమే పడుతుంది
అమెరికా ఇరాన్ల మధ్య చర్చలు
ఎప్పటికప్పుడు విఫలమవుతూనే ఉన్నాయి
నేతలకు బడిలోన బుగ్గిపాలైన పిల్లల
శవాలు గుర్తుకు రావడంలేదా?
ఆకలి కేకలు వినపడ్డం లేదా??
క్షతగాత్రుల రక్తంతో తడిసి
భూమి తల్లి కన్నీరు పెడుతుంది
ఇంకా ఎన్నాళ్ళు వీళ్ళ ఈగోలు??
కాస్త మాట్లాడుకుంటేనే గదా పొట్లాట
(యుద్ధం) ఆగుతుంది
సానుకూల చర్చలకై
అడుగు ముందుకు వెయ్యాలి
సామాన్య జనులకు ఊరట కలిగించాలి
యుద్ధం అంటే దేశాలు కాదు
పాణమున్న మనుషుల దేహాలు

అనిత కృష్ణ
9490876621

## ఇష్టారాజ్యం!

ఎవరోవస్తారని
ఏదో చేస్తారని
ఎదురుచూసి
మోసపోకుమా!
మహాకవి సందేశం!
మనం విన్నాం
ఎదురుచూస్తూనే ఉన్నాం
మోసపోతూనే ఉన్నాం!
ఇప్పుడేం చెయ్యాలి?
మనకోసం మనమే
ఏదో ఒకటి చెయ్యాలి!
న్యాయం జరిగేదప్పుడే!
ఇంతకీమనల్ని
మోసం చేసేది ఎవరు?
నాయకులా?తప్పుతప్పు
మనంఓట్లేసిగెలిపించాం!
అధికారులాతప్పుతప్పు
మనమేతీసుకెళ్లి
లంచాలిస్తున్నాం!
వాళ్లు ఏం చేస్తారు!
దేవుళ్ళా? తప్పుతప్పు
విగ్రహ పుష్టి
నైవేద్యం నష్టి
అలా అనుకోవద్దు!
మనల్నిమనమేమోసం
చేసుకుంటున్నాం!
ఐకమత్యం లోపం
కులాలుగా విడిపోయాం!
విడదీసింది ఎవరు?
రోజూ పాడే పాటే!
రోజూ చెప్పే పాఠమే!
మ(ను)త విషప్రయోగం!
మనం బానిసలం!
గానుగలం, పీనుగులం!
ఃహిందూః అంటూనే
దూరంగా నెట్టేసారు!
పాము తనపిల్లల్ని
తానేతినేస్తుంది!
మనవాళ్లే మనల్ని
అస్పృశ్యుల్నిచేసారు!
ఎవరినో అనుకోవద్దు
మోసంచేసింది ఎవరో
బయటివారు కాదు!
(మనల్ని మనమ్మే!
ఃఓటుఃఅమ్ముకుంటాం!
ఃమందుఃకులొంగిపోతాం!
మనల్నిమనమే
చంపుకుంటాం కూడా!
అన్యాయంకాదంటే
న్యాయంకూడాకాదు!
దిక్కులేనిపక్షుల్లా
అలా గాలికి వదిలేసారు!
సూద్రులం కదా!
పాదాలనుండి పుట్టాం!
మనల్ని ఫుట్-బాల్
ఆడుకుంటారు!
ఈఃఆటఃకొనసాగుతోంది!
ఆపేవాళ్లెవరు?
అంబేద్కర్ లేడు!
ఇష్టారాజ్యం ఐపోయింది!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# అడవికీ.. ఆకలికీ మధ్య చిచ్చు

దుశ్చర్ల సత్యనారాయణపై దాడి - ఒక సామాజిక విషాదం

సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవాపురంలో పర్యావరణ రక్షకుడు 'దుశ్చర్ల సత్యనారాయణ'పై జరిగిన దాడి కేవలం ఒక భౌతిక దాడి కాదు, అది మన సామాజిక అట్టడుగు వర్గాల మధ్య నెలకొన్న అవగాహనా రాహిత్యానికి, వనరుల వినియోగంలో, రక్షణలో ఉన్న వైరుధ్యానికి పరాకాష్ఠ. 'సహజ వనరుల పరిరక్షణ వేదిక' అధ్యక్షునిగా, ఒక జర్నలిస్టుగా ఈ ఘటనను కేవలం దాడి ఘటనగానో "నేరం - శిక్ష" కోణంలో కాకుండా, సామాజిక, పర్యావరణ కోణాల్లో చూడాల్సిన అవసరం ఉందని భావిస్తున్న. ఈ ఘటనలో ఒకవైపు 70 ఎకరాల్లో జీవవైవిధ్యాన్ని కాపాడుతు న్న పర్యావరణవేత్త ఉంటే, మరోవైపు తమ గొర్రెల మేత కోసం పరితపించే సామాన్య గొర్రెల కాపరులు ఉన్నారు. ఇక్కడ మనం గమనించాల్సింది...పర్యావరణ పరిరక్షణకూ, సామాజిక జీవనోపాధికీ మధ్య జరగాల్సిన సమన్వయం లోపించింది అనేది. దుశ్చర్ల సత్యనారాయణకు ఆ అడవి ఒక పవిత్ర క్షేత్రం. ఒక్కొక్క మొక్కను బిడ్డలా సాకారు. పశువులు అడవిలోకి వస్తే చిన్న మొక్కలు, ఔషధ గుణాలున్న పొదలు నాశనమవుతాయి. ఇది ఆయన దశాబ్దాల తపస్సును బుగ్గిపాలు చేయడమే అవుతుంది. ఇక ఆ చెట్లను నరికే చర్యలను అడ్డుకోవటం సహజమే. గొర్రెల కాపరుల కోణంలో చూస్తే సామాజికంగా వెనుకబడిన ఈ వర్గాలకు పచ్చని గడ్డి ఎక్కడ కనిపిస్తే అక్కడికి వెళ్లడం ఒక సహజాత ప్రవృత్తి. అయితే, "సొంత భూమి - పరాయి భూమి", "పర్యావరణం - మేత" అనే విభజన రేఖను వారు గుర్తించలేకపోవడం ఒక సామాజిక వైఫల్యం. దాడికి పాల్పడిన వారు సామాజికంగా అట్టడుగు వర్గాలకు చెందిన వారు కావడం ఇక్కడ అత్యంత బాధాకరమైన విషయం. ప్రకృతిని ఎక్కువగా నమ్ముకుని బతికేది ఈ వర్గాలే. కానీ, అదే ప్రకృతిని శాస్త్రీయంగా కాపాడుతున్న ఒక వ్యక్తిని వారు తమ 'శత్రువు'గా భావించడం సమాజంలోని కమ్యూనికేషన్ గ్యాప్‌ను సూచిస్తోంది.

ఒక సామాజిక వర్గంగా గొర్రెల కాపరులకు అడవి విలువ తెలియకపోవడం మన విద్యా వ్యవస్థ, సామాజిక చైతన్య కార్యక్రమాల వైఫల్యమే. తమ పశువులకు గాలిని, నీటిని ఇచ్చేది ఆ అడవే అన్న స్పృహ ఉంటే.. వారు కర్రలతో ఆ పర్యావరణవేత్తపై దాడి చేసేవారు కాదు, గొడ్డళ్ళతో ఆ అడవిలోని చెట్లను నరికేందుకు సిద్ధపడేవారు కాదు. పైగా ఆయన్ని గౌరవించేవారు.

అయితే ఇక్కడ మనం కోరుకోవాల్సింది ఏంటంటే

ఈ సమస్యను కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడిలా కాకుండా, గ్రామాల్లో పర్యావరణవేత్తలకు, పశుపోషకులకు మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించే దిశగా చూడాలి. గ్రామాల చుట్టూ ఉండాల్సిన 'గోచర భూములు' కనుమరుగవ్వడం వల్లే గొర్రెల కాపరులు ఇలాంటి అటవీ క్షేత్రాలపై పడుతున్నారు. పర్యావరణ కార్యకర్తలు ఒంటరి పోరాటం చేస్తున్నారు. వారికి ప్రభుత్వం భద్రత కల్పించడమే కాకుండా, వారి కృషిని స్థానిక ప్రజలకు వివరించి, ప్రజలను కూడా ఆ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేయాలి.

ఇక్కడ మరో అంశాన్ని కూడా చెప్పదల్చుకున్నదేమిటంటే

గుట్టల రక్షణ, అక్రమ మైనింగ్ వ్యతిరేక పోరాటాల్లో ముందు వరుసలో ఉంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో గుట్టలను పిండి చేస్తున్న స్టోన్ క్రషర్ల అక్రమాలను ప్రశ్నించడం నుంచి, పర్యావరణ చట్టాలను అమలు చేయాలని కోరే వరకు 'సహజ వనరుల పరిరక్షణ వేదిక' శక్తిమేరకు తమ గళం వినిపిస్తోంది.

ప్రస్తుతం జరుగుతున్న అక్రమ మైనింగ్, స్టోన్ క్రషర్లు డాంబర్ ప్లాంట్ల వల్ల ప్రకృతితో పాటు స్థానిక వృత్తుల వారు తీవ్రంగా నష్టపోతున్నారు. మైనింగ్ వల్ల వచ్చే ధూళి పొలాలపై పేరుకుపోయి పంట దిగుబడి పడిపోతోంది. పేలుళ్ల వల్ల భూగర్భ జలాలు దిగజారి బావులు, బోర్లు ఎండిపోతున్నాయి.



గుట్టలు కరిగిపోవడం వల్ల గొర్రెల కాపరులకు మేత మైదానాలు, గీత కార్మికులకు తాటి వనాలు, ఇతర గ్రామీణ వృత్తుల వారికి జీవనోపాధి తగ్గిపోతున్న పరిస్థితి. డాంబర్ ప్లాంట్లు, క్రషర్ల నుంచి వచ్చే కాలుష్యం వల్ల గ్రామాల ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్న దుస్థితి.

ఇలాంటి పరిస్థితిని ఆయా ప్రాంతాల్లో ప్రజలు అవగాహనా చేసుకోకుండా ఆలోచించకపోవటం వల్లనే

రాఘవాపురంలో గొర్రెల కాపరులు సత్యనారాయణపై దాడి ఘటన లాంటి ఘటనలు జరిగే ప్రమాదం ఉంటుంది.

"మీ ఆకలికి కారణం ఈ పర్యావరణ వేత్తలే" అని అబద్ధపు ప్రచారాలు చేసి, స్థానిక ప్రజలనే పర్యావరణ ప్రేమికులపైకి ఉసిగొల్పే ప్రమాదం ఉంది. ఈ రోజు దుశ్చర్ల సత్యనారాయణపై జరిగిన దాడి రేపు మరెంతో మంది పర్యావరణ కార్యకర్తలపై జరుగదనే గ్యారెంటీ లేదు. మైనింగ్ మాఫియాకు సపోర్ట్ చేసే వ్యక్తులు గ్రామాల్లో ఉండి, ప్రకృతి రక్షణ కోసం మాట్లాడే వారిపై ఇలాంటి దాడులకు ప్లాన్ చేసే అవకాశం కూడా లేకపోలేదు". రైతులు, గొర్రెల కాపరులు, మత్స్యకారులు, కూలీలు, రైతులు, వివిధ వృత్తుల వారు, యావత్తు ప్రజలు గమనించాల్సింది ఒక్కటే.. మిమ్మల్ని రెచ్చగొట్టి పర్యావరణ వేత్తలపై దాడులు చేయించే వారు మీ బతుకులను బాగు చేయరు. మీ పిల్లలకు స్వచ్ఛమైన గాలిని, నీటిని ఇచ్చేది ఆ గుట్టలు, అడవులే. ఆ సహజ వనరులను కాపాడే వారు మీకు శత్రువులు కాదు, మిత్రులు అని గమనించాలి. అందుకే, పర్యావరణ రక్షణ కోసం పోరాడే వారికి అండగా నిలవాలి.

ఏదేమైనప్పటికీ దుశ్చర్ల సత్యనారాయణపై జరిగిన దాడి రేపటి తరం పీల్చే ప్రాణవాయువుపై జరిగిన దాడిగా చూడక తప్పదు. ఈ దాడిని 'సహజ వనరుల పరిరక్షణ వేదిక' తీవ్రంగా ఖండిస్తోంది. ఇది ఒక వ్యక్తికి తగిలిన గాయం కాదు, ప్రకృతి సంరక్షణ అనే ఆశయానికి తగిలిన గాయం. దాడి చేసిన వారు సామాజికంగా వెనుకబడిన వారని మనం వారిని ఉపేక్షించలేం, అలాగని వారి ఆకలిని విస్మరించలేం. కానీ, చట్టాన్ని గౌరవించడం, ప్రకృతిని కాపాడే వారిని పూజించకపోయినా పర్వాలేదు కానీ హింసించకూడదు అనే కనీస స్పృహను కల్పించడంలో మనమంతా విఫలమయ్యాం. పోలీసు చర్యలతో పాటు, రాఘవాపురంలో ఒక సామాజిక చైతన్య యజ్ఞం జరగాలి. అనేక చోట్ల ప్రకృతి, పర్యావరణ రక్షణ కోసం, సహజ వనరుల పరిరక్షణ కోసం మాట్లాడుతున్న వారికి అటు చట్టం, ఇటు ప్రజలు రక్షణగా నిలువాల్సిన అవసరం ఉంది.



రాజేందర్ దామెర (దారా)
సీనియర్ జర్నలిస్ట్
సహజ వనరుల పరిరక్షణ వేదిక
వ్యవస్థాపక అధ్యక్షులు

# 'కవిత'ది అస్తిత్వ పోరాటమా..? రాజకీయ అవసరమా..?




తెలంగాణ రాజకీయాల్లో మరో చారిత్రాత్మక మలుపు చోటుచేసుకుంది. 'తెలంగాణ రాష్ట్ర సమితి' ని 'భారత రాష్ట్ర సమితి' గా మార్చిన ఫలితంగా ఏర్పడిన శూన్యాన్ని భర్తీ చేస్తూ, ఉద్యమ కాలం నాటి పేరును తలపించేలా "తెలంగాణ రాష్ట్ర సేన" (టిఆర్ఎస్) పేరుతో కల్వకుంట్ల కవిత కొత్త పార్టీని ప్రకటించడం రాష్ట్ర వ్యాప్తంగా సం చలనం సృష్టిస్తోంది. తండ్రి పెట్టిన పాత పేరులోని అక్షరాలనే తీసుకు ని, సరికొత్త సిద్ధాంతంతో రంగం లోకి దిగిన కవిత ప్రయాణం.. ఒక అస్తిత్వ పోరాటమా..? లేక అనివార్య రాజకీయ అవసరమా..? అనే చర్చ ప్రస్తుతం సాగుతోంది.

ఒకప్పుడు తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన టీఆర్ఎస్ (సమితి), కాలక్రమేణా జాతీయ రాజకీయాల ఆకాంక్షతో బీఆర్ఎస్‌గా మారింది. అయితే, ఈ మార్పు తెలంగాణ సెంటిమెంట్‌ను, ఆత్మను దెబ్బతీసిందనే భావన కేడర్‌లో బలంగా నాటుకుపోయింది. సరిగ్గా ఈ పాయింట్‌నే కవిత తన కొత్త పార్టీ ఆవిర్భావానికి పునాదిగా చేసుకున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయిందని, అందుకే తానే స్వయంగా 'తెలంగాణ రాష్ట్ర సేన' ద్వారా ఆ అస్తిత్వాన్ని కాపాడతానని ఆమె ప్రకటించడం ఒక సాహసోపేతమైన అడుగు. ఇది కేవలం ఒక పార్టీ స్థాపన కాదు.. కోల్పోయిన తెలంగాణ మూలాలను వెతుక్కునే ప్రయత్నం. కేసీఆర్ తనను పక్కన పెట్టారని, పందికొక్కులను పక్కన పెట్టుకున్నారని ఆమె చేసిన విమర్శలు పార్టీలోని అంతర్గత వైరుధ్యాలను బట్టబయలు చేశాయి. కాళేశ్వరం అవినీతిపై ఆమె గళమెత్తడం ద్వారా, తండ్రి వారసత్వాన్ని ప్రశ్నించే స్థాయికి రాజకీయ అవసరాలు ఆమెను నెట్టాయని స్పష్టమవుతోంది.

కవిత తన ప్రసంగంలో "అమ్మతనంతో కూడిన పరిపాలన" అనే నినాదాన్ని ఎత్తుకోవడం ద్వారా మహిళా ఓటర్లను ఆకర్షించే సరికొత్త ఎత్తుగడ వేశారు. అదే సమయంలో, ప్రస్తుత బీఆర్ఎస్ నాయకత్వంపై ఆమె చేసిన 'మర మనిషి' వ్యాఖ్యలు, ఆ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తన వైపు తిప్పుకునే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నుండి సస్పెన్షన్ తర్వాత తన రాజకీయ మనుగడ కోసం ఒక స్వంత వేదిక అవసరం కవితకు ఏర్పడింది. ఇది ఒక రకంగా రాజకీయ మనుగడ కోసం చేస్తున్న యుద్ధం అని చెప్పక తప్పదు. కాంగ్రెస్, బీజేపీల మధ్య నలుగుతున్న తెలంగాణలో, మళ్ళీ ప్రాంతీయ వాదాన్ని బలంగా వినిపించే శక్తిగా 'తెలంగాణ రాష్ట్ర సేన' ను నిలబెట్టాలని ఆమె భావిస్తున్నారు. ఇక "ముందుంది ముసళ్ళ పండుగ" అని హెచ్చరిస్తూ కవిత విసిరిన సవాల్ భవిష్యత్ రాజకీయాల తీవ్రతను సూచిస్తోంది. రాబోయే రెండేళ్లలో అధికారం దిశగా ఆమె వేసే అడుగులు అంత సులభం కాదు. ఎలక్షన్ కమిషన్ వద్ద 'తెలంగాణ రాష్ట్ర సేన' అనే పేరు, 'ఁ=ూ' అనే అబ్రివియేషన్ విషయంలో చట్టపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం కూడా లేకపోలేదు. రేవంత్ రెడ్డి మార్క్ పాలనను, బీజేపీ జోరును ఎదుర్కొని, బీఆర్ఎస్ ఓటు బ్యాంకును తన వైపుకు తిప్పుకోవడం ఆమెకు అతిపెద్ద పరీక్షగా ఉందనేది గుర్తించాలి. కేసీఆర్, కేటీఆర్‌లతో విభేదించి ఒంటరి పోరాటం చేస్తున్న కవితకు తెలంగాణ సమాజం ఎంతవరకు మద్దతు ఇస్తుందనేది వేచి చూడాల్సిన అంశమే. తెలంగాణ రాజకీయాల్లో 'అస్తిత్వం' అనేది ఒక సెంటిమెంట్ మాత్రమే కాదు, అది ఒక మనుగడ సూత్రం. కల్వకుంట్ల కవిత స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సేన, ఆ అస్తిత్వాన్ని మళ్ళీ పట్టాలెక్కిస్తుందా..? లేక రాజకీయ అవసరాల కోసం పుట్టిన మరో వేదికగా మిగిలిపోతుందా..?

అనేది కాలమే నిర్ణయించాలి. కానీ, ఒక విషయం మాత్రం స్పష్టం.. తెలంగాణ గడ్డపై 'టీఆర్ఎస్' అనే మూడు అక్షరాలు మళ్ళీ మారుమోగనున్నాయి. అది ఏ రూపంలో, ఏ గమ్యం వైపు సాగుతుందో చూడాలి..!



బంధు సుజాత
సీపీఐ (ఎం. ఎల్) లిబరేషన్
భూపాలపల్లి జిల్లా నాయకురాలు
సెల్ : 98481 60421

# సవాళ్లను ఎదుర్కొంటేనే సరికొత్త జీవితం

- **జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** ప్రతి మనిషి జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అందులోనూ బాల్య దశలో ఎదురైన సవాళ్లను ఎదుర్కొని సరికొత్త జీవితాన్ని ఆవిష్కరించుకున్న యువత మార్గదర్శకులుగా నిలుస్తారని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ఆఫ్టర్ కేర్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంను సోమవారం ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించారు. అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావులతో కలిసి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ బాల్యవివాహాలను, బాల కార్మిక వ్యవస్థను ఎదుర్కొని విద్యార్థులు సాగించిన ఈ అద్భుత ప్రయాణం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా చేయడానికి బాగా చదివిస్తుంటారని, వారిలో కొంతమంది వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులు ఉన్న ప్రస్తుత సమాజంలో చిన్నతనంలోనే ఎంతో క్షోభను అనుభవించిన ఈ పిల్లలు చదువులో రాణించి తమ భావి జీవితాన్ని గొప్పగా



మలుచుకోవడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాల వైపు పరుగులు తీస్తున్న ఈ విద్యార్థుల ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. కొంతమంది నర్సులు, పోలీసు, తదితర ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లడం గర్వకారణమన్నారు. 40 ఏళ్ల కిందటితో పోలిస్తే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఇటీవలే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగిందని, భవిష్యత్తులో తప్పకుండా అది సాకారం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు కూడా తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూనే సామాజిక బాధ్యతగా తమ చుట్టుపక్కల నిరాదరణకు గురైన పిల్లలను చేరదీసి వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తమ వంతుగా సహకరించాలని కోరారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బాల్య వివాహాల ప్రతిపాదన నుంచి విముక్తులై ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకొని ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ముందుకెళ్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. చదువుతోనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, ముఖ్యంగా అమ్మాయిల స్వతంత్ర జీవనానికి, సాధికారత సాధించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మిషన్ వాత్సల్య పథకంలో విద్యనభ్యసించిన యువతకు ఆఫ్టర్ కేర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు సామాజిక రుగ్మతల కారణంగా తాము ఎదుర్కొన్న అనుభవాలను, తమ భవిష్యత్తు లక్ష్యాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డిడబ్ల్యుఓ సునంద, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం అస్సలు వద్దు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ చంద్రావతితో కలిసి మొత్తం 89 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ఎంతో వ్యయప్రయాసలతో ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యంగా తీసుకొని తక్షణమే పరిష్కరించాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఎటువంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, తిరస్కరించే అర్జీలకు గల కారణాలను స్పష్టంగా, వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ చదరంగంలో ఆవిష్కరణకు నోచుకోని అంబేద్కర్ విగ్రహం

- **ఐదేళ్లుగా 'ముసుగు'లోనే రాజ్యాంగ నిర్మాత విగ్రహం**
- **రంగారెడ్డి జిల్లా లాలపేట గ్రామంలో దుస్థితి**

**కొందుర్గు, ఏప్రిల్ 27 (జనంసాక్షి,) :** రాజకీయ పార్టీల నాయకులు ఆడుతున్న రాజకీయ చదరంగంలో దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికే ఆ గడ్డపై గౌరవం దక్కడం లేదు. రాజకీయ వైషమ్యాలు, నాయకుల మధ్య విభేదాలు ఒక మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని ఐదేళ్లుగా ప్లాస్టిక్ కవర్ల కింద బందీ చేశాయి. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం లాలపేట గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. లాలపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఐదేళ్ల క్రితమే నిర్ణయించి, విగ్రహాన్ని సిద్ధం చేశారు. అయితే, ఆనాటి నుండి నేటి వరకు ఆ విగ్రహం ఆవిష్కరణకు నోచుకోలేదు. కేవలం రాజకీయ ఆధిపత్య పోరు, నాయకుల మధ్య ఉన్న విబేధాల కారణంగానే విగ్రహాన్ని ఆవిష్కరించడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఎండకు ఎండి, వానకు తడుస్తూ..గ్రామస్థులు విగ్రహం పాడవకుండా రెండు మార్లు ప్లాస్టిక్ కవర్లతో కప్పి ఉంచారు. ఒక గొప్ప నాయకుడి విగ్రహం ఇలా ఏళ్ల తరబడి ముసుగులో ఉండటం పట్ల దళిత సంఘాలు, మేధావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడికి, రాజకీయాల పేరుతో గ్రామంలో చోటు లేకుండా చేయడం విచారకరం" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### అధికారులు ఏం చేస్తున్నారు..?

విగ్రహ ఆవిష్కరణలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి, తక్షణమే ఆవిష్కరణ జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ విగ్రహాన్ని గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యకు ముగింపు పలకాలని లాలపేట గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఐదేళ్లుగా సాగుతున్న ఈ 'ముసుగు' రాజకీయాలకు ఇకనైనా తెరపడునుందా.? లేదా ఆ మహనీయుడు అలాగే కవర్ల కింద ఉండాల్సిందేనా? అన్నది వేచి చూడాలి.

## జనాభా లెక్కల స్వీయ గణనకు సహకరించండి

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు అదనపు కలెక్టర్, అదనపు జిల్లా ప్రధాన జనగణన అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ నర్సింగరావు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జన గణనలో భాగంగా ప్రభుత్వం మొట్టమొదట స్వీయ గణనను నిర్ణయించిందన్నారు. ఎన్యుమరేటర్ల అవసరం లేకుండానే ప్రజలే తమ వివరాలను సొంతంగా సంబంధిత వెబ్ సైట్ లో నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందుకుగాను మొదట https://se.census.gov.in లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చ ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలనీ వచ్చిన ఓటిపి ఎంటర్ చేసి వెరిఫై మరియు ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు. వారి జిల్లా, పట్టణం,గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. తర్వాత తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి,



ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈ ఐడి వస్తుందని చెప్పారు. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచాలన్నారు. మే 11 తరువాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు స్వీయ గణనలో భాగస్వాములై జోగులాంబ గద్వాల జిల్లాను రాష్ట్రంలోనే ముందుండేలా సహకరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అందరు తహసిల్దారులు, ఎంపిడిఓలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ కార్యదర్శులు, గ్రామ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు అందరూ స్వీయ జనగణనలో భాగస్వాములు కావాలన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సిపిఓ పాపయ్య, సెన్సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పల్లి డబుల్ బెడ్‌రూమ్‌లో జరుగుతున్న అవకతవకపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్‌పల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎఆర్. సాదు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్రికలలో వస్తున్న వార్తలను గమనిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ




పేరుతో దందాలు జరుగుతున్నాయన్న ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలులోకి వచ్చిందని, నిజంగా పేదలకే ఇళ్లు అందాయా అనే విషయంలో సందేహాలు ఉన్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎక్కువగా ఇళ్లు కేటాయించారని ఆరోపిస్తూ, ఈ అంశంపై ఒక కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ ముసుగులో దందాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు నిరాధారమని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం చేయలేని పనులను తాము అధికారంలోకి వచ్చిన తరువాత చేస్తున్నామని, ప్రస్తుతం బిఆర్కే ఫౌండేషన్ తరపున ఉచిత వైద్య శిబిరాలు, తాగునీటి సౌకర్యం వంటి సేవలను అందిస్తున్నామని తెలిపారు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో ఒక సొసైటీ ఏర్పాటు చేసి అవకతవకలు జరిగాయని రద్దు చేసి, మళ్లీ కొత్త సొసైటీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ సొసైటీలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారే తప్ప, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా తప్పు చేసినా, వారిని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. నిజంగా లబ్ధిదారులకే ఇళ్లు కేటాయించారా లేదా అన్నది పూర్తిగా విచారణ చేసి, ఒకవేళ అర్హతలేని వారికి ఇళ్లు ఇచ్చినట్లయితే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 8వ బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చారి, ఫెడరేషన్ డైరెక్టర్, 6వ బ్లాక్ నాయకుడు ఎస్.కె. అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గుకు 30 పడకల ఆసుపత్రి మంజూరు

- **ఎమ్మెల్యే శంకరయ్య కృషితో మండలానికి దక్కిన ఫలితం**
- **హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**కొందుర్గు, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** కొందుర్గు మండల ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. మండల కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య ప్రత్యేక చొరవ, కృషితోనే ఇది సాధ్యమైందని స్థానిక నేతలు వెల్లడించారు. ఈ శుభవార్తను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఎమ్మెల్యే శంకరయ్య స్వయంగా ఫోన్ చేసి ఆసుపత్రి మంజూరైన విషయాన్ని తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి మండలాల్లో ఉన్న ఏకైక ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల స్థాయికి పెంచడం వల్ల ఈ ప్రాంత వైద్య రంగంలో పెను మార్పులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆసుపత్రి మంజూరుపై షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి స్పందిస్తూ.. మండల ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన ఎమ్మెల్యే శంకరయ్యకు మండల ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో నిరుపేదలకు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం ఇంటి వద్దనే అందుబాటులోకి వస్తుందని ఆమె అన్నారు. ప్రస్తుతం అత్యవసర చికిత్స కోసం మండల ప్రజలు షాద్‌నగర్ లేదా హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి



వస్తోంది. కొత్తగా 30 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే, ఆ ఇబ్బందులు తొలగిపోతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని సమాచారం. ప్రభుత్వ నిర్ణయం పట్ల కొందుర్గు మండల వ్యాప్తంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



గత పదేళ్లుగా మా యూత్ ఆధ్వర్యంలో 30 పడకల ఆసుపత్రి కోసం అనేక వినతులు ఇచ్చాం, ధర్నాలు చేశాం. మా పదేళ్ల పోరాటం, దశాబ్దపు కల నేడు నెరవేరుతుండటం చాలా సంతోషంగా ఉంది. ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్యకు ధన్యవాదాలు.

**మొద్దు మధు, కొందుర్గు మండల ఛత్రపతి శివాజీ యూత్ మాజీ అధ్యక్షుడు**

## జనగణనలో స్వీయ నమోదును ప్రోత్సహించాలి



**నారాయణపేట, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించిన సిహెచ్ ప్రియాంక ను సోమవారం పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను, నోటు పుస్తకాలను అందజేశి, సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ వివరాలను అడగడంతో పాటు, ప్రస్తుతము నిర్వహి స్తున్న జనగణనలో ఇండ్ల గుర్తింపును ఉపాధ్యాయులు స్వీయ నమోదును చేసుకో వడంతోపాటు వారు నివసి స్తున్న ప్రాంతాలలో వారికి తెలిసిన అందరినీ స్వీయ నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించా రు. స్వీయ నమోదు పెరుగు దలకు పిఆర్టియు సంఘం ఆధ్వర్యంలో తప్పకుండా సహకరిస్తామని జిల్లా బాధ్యు లు కలెక్టర్ కు తెలియజే శారు. అదేవిధంగా జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి అంద రం కలిసికట్టుగా పనిచేద్దా మని తాను అందరికీ అందు బాటులో ఉంటానని అన్నా రు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు వరలక్ష్మి సంతోష్ కుమార్, శశిరేఖ బాలాజీ,జిల్లా అధ్య క్షులు యాద్గిర్ జనార్దన్ రెడ్డి, నారాయణపేట మండల అధ్యక్షులు ఎం. రఘువీర్, దామరగిద్ద మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్య నారాయణ రెడ్డి,రమేషు, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, రాష్ట్ర బాధ్యులు కే శ్రీనివాస్,జిల్లా బాధ్యులు విశ్వనాథ్,అరవింద్,బాలాజీ, పి అర్ టి యు సభ్యులు వెంకటేశ్వర్లు ,రైజావేగం, వేద వతి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారం

- **మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ధ్వజం**

**నారాయణపేట, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలపై మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేస్తున్న విమర్శలు అర్థర హితమని,కేవలం తన రాజకీ య ఉనికిని కాపాడుకోవ డానికే ఆయన రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదా శివారెడ్డి తీవ్రంగా ఖండించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ?వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదన్నారు. జిల్లాలో కేవలం ఒకటి రెండు కేంద్రాలే ప్రారంభమయ్యాయని మాజీ ఎమ్మెల్యే అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు.రాజేందర్ రెడ్డి ఏసీ రూముల్లో కూర్చొని ఆరోపణలు చేయడం కాదు ఒకసారి క్షేత్రస్థాయిలోకి వచ్చి చూడండి అని సలహా ఇచ్చారు. జిల్లావ్యాప్తంగా ఐకేపీ ,మెప్మా ,ఎఫ్ పీఓ ద్వారా 160 కొనుగోలు




కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరిగిందని అన్నారు .నారాయణపేట నియోజకవర్గంలో 75 వరి కొనుగోలు కేంద్రలలో వడ్లు కొనుగోలు ప్రారంభం అయిందన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం.పర్ణిక రెడ్డి,అందుబా టులో లేకున్నా ఎప్పటిక ప్పుడు ఫోన్ ద్వారా,జిల్లా కలెక్టర్,సివిల్ సప్లై అధికారు లు,మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి లు నిరంతరం పర్యవేక్షిస్తున్నా రని అన్నారు.ఎక్కడా కూడా రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నీడ, తాగునీరు వంటి అన్ని వసతులు కల్పించామని తెలిపారు.కేవలం1,2 కేంద్రా ల్లో సాంకేతిక సమస్య వల్ల చిన్న జాప్యం జరిగితే,దాన్నే పట్టుకుని జిల్లా అంతా కేంద్రా లు లేవని అబద్ధాలు చెప్ప డం మాజీ ఎమ్మెల్యే స్థాయికి తగదు అన్నారు.గత బిఆర్ ఎస్ పాలనలో రైతులు గన్నీ బ్యాగుల కోసం,లారీల కోసం రోడ్లపై పడిగాపులు కాసిన రోజులను మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మర్చిపోయా రాఅని ఆయన ప్రశ్నించా రు.ఇకనైనా మాజీ ఎమ్మెల్యే తన తీరు మార్చుకుని, అభివృద్ధికి సహకరించాలని, అనవసరపు ఆందోళనలు సృష్టించి రైతులను భయ భ్రాంతులకు గురిచేయవద్దని రైతులే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ సమావే శంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ. శరణప్ప, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు ఎండి.సలీం,జిల్లా నాయకులు పళ్ళ అనిల్,తది తరులు పాల్గొన్నారు.

## పెట్రోలియం ఉత్పత్తుల కొరత నివారించేందుకు చర్యలు

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** పెట్రోల్, డీజిల్ వంటి పెట్రోలియం ఉత్పత్తుల కొరత లేకుండా సరఫరా చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాస్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సభ్యులు, పెట్రోల్ బంకుల యాజమాన్యాలతో అదనపు కలెక్టర్ ప్రత్యేక



సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇంతకుముందు పెట్రోల్ బంకుల డీలర్లకు ఆయిల్ కంపెనీలు క్రెడిట్ ప్రాతిపదికన పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేసేవారని ప్రస్తుతం ముందే డబ్బులు కట్టాల్సిన పరిస్థితులు రావడంతో కొంత సమస్య ఉత్పన్నమైందన్నారు. మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లోని పెట్రోల్ బంకుల్లో స్టాక్ లేనందున కర్నూలు, సమీప ప్రాంతాల ప్రజలు పెట్రోల్, డీజిల్ కోసం జోగులాంబ గద్వాల జిల్లాకు వస్తుండడంతో కొరత ఏర్పడిందన్నారు. వ్యవసాయంలో హార్వెస్టర్, ట్రాక్టర్స్, ఆక్వా కల్చర్, తదితర రంగాలకు పెట్రోలియం ఉత్పత్తుల కొరత కారణంగా ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. డబ్బాలు, బాటిల్స్ తీసుకుని వచ్చే వారికి పెట్రోల్, డీజిల్ పోయరాదని ఆదేశించారు. పెట్రోల్ బంకులు డైలీ రిపోర్టు ఆధారంగా ఇంధనం కొరకు బుక్ చేసిన వెంటనే కంపెనీలు సకాలంలో సరఫరా చేసేలా పౌర సరఫరాల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, కమిటీ సభ్యులు వీరప్ప, సునంద, సుషిత, పెట్రోల్ బంకుల డీలర్లు పాల్గొన్నారు.

# స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** స్వీయ గణన పై ప్రత్యేక మీడియా సమావేశాన్ని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సుజాత లతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ జిల్లాలోని 20 మండలాలు 460 గ్రామాల్లో నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 86 వార్డుల్లో జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. 2011 సంవత్సరం తర్వాత 2021లో నిర్వహించాల్సిన జనాభా గణన కరోనా కారణంగా నిలిచిపోయిందని, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సెన్సస్-2027ను ప్రారంభించాయని తెలిపారు. మొదటిసారిగా జనాభా గణన డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోందని చెప్పారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరుగుతున్న మొదటి దశ స్వీయ గణన ప్రక్రియలో ప్రజలు 100 శాతం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు సెన్సస్ పోర్టల్ లో కంప్యూటర్, మొబైల్,టాబ్ ద్వారా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ స్వీయ గణన లో పాల్గొని, తప్పులేకుండా వివరాలను నమోదు చేయాలని,జిల్లాలో 2500 సిబ్బంది జనగణనకు పని చేస్తున్నట్లు తెలిపారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ https://se.census.gov.in ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు.ప్రజలు తమ ఇంటి సభ్యుల సమాచారాన్ని జనగణన వెబ్సైట్లో నమోదు చేసుకుంటే రిఫరెన్స్ ఐడీ నంబరు వస్తుంది. ఇంటికి వచ్చే జనగణన అధికారికి ఆ నంబరు ఇస్తే.. స్వీయ గణనలో ఇచ్చిన వివరాలను పరిశీలించి తుది ఆమోదం తెలుపుతారు. స్వీయ గణన చేసుకోకుంటే జనగణన అధికారి ఇంటికి వచ్చినప్పుడు నమోదు చేస్తారు' అని తెలిపారు. ఏదైనా తప్పులు నమోదు చేసుకుంటే అధికారి సరి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులకు జనగణనతో సంబంధం లేదు. ఇప్పుడు ఎక్కడ ఉంటున్నారన్నదే ముఖ్యం. సర్వేలో నమోదయ్యే వివరాలు జనగణన సంస్థ వద్దే ఉంటాయి. బయటకు పొక్కవు. కుటుంబ వివరాలను సబ్మిట్ చేశాక.. ఏ అధికారీ ఆ వివరాలను మళ్లీ చూడలేరు. ప్రభుత్వాలు, మంత్రిత్వశాఖలకు కూడా అవి వెళ్లవు. ప్రాంతాల వారీగా జనాభా, అందులో సొంత ఇల్లు ఉన్న వారు, లేని వారు, మరుగుదొడ్లు ఉన్న వారు, లేని వారు.. ఇలాంటి గణాంకాలు మాత్రమే ప్రభుత్వాలకు చేరుతాయని కలెక్టర్ హామీ ఇచ్చారు. అందువల్ల ప్రజలు సరైన సమాచారాన్ని ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా మీడియా సహాయ సహకారాలు అవసరమని కలెక్టర్ అన్నారు.జనగణనలో 33 ప్రశ్నలుంటాయి. స్వీయ గణనలో 27 ప్రశ్నలకు జవాబులు నమోదు చేయవచ్చు. మిగిలిన 6 ప్రశ్నలకు. సమాధానాలను ఇంటికి వచ్చే జనగణన అధికారి నమోదు చేస్తారు. ఎన్ని ఆస్తులున్నాయి, ఎక్కడెక్కడున్నాయనే ప్రశ్నలు ఉండవు. ఇంటి నంబర్లు, ఆధార్ కార్డు వివరాల ప్రస్తావన ఉండదు. ఇల్లు, సౌకర్యా కులం వివరాలను మాత్రమే తెలపాలి. మొదటి దశలో కేవలం ఎస్సీ, ఎస్టీ కులాల నమోదు ఉంటుంది. ఆ రెండు కేటగిరీల్లో లేని వారిని ఇతరులుగా పరిగణిస్తారు. 'ఇతరుల' కులాన్ని రెండో దశ జనగణనలో నమోదు చేస్తారు. జనగణన అధికారులు ఇంటికి వచ్చి అడిగే సాధారణ ప్రశ్నలకూ సమాధానమివ్వకపోతే.. చట్ట ప్రకారం జరిమానా విధింపు, అలాంటి వారిపై చర్యలుతీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.

## మేడేను విజయవంతం చేయాలి

- వాల్‌పోస్టర్ విడుదల చేసిన సిపిఐ




**మునిపల్లి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** మే 1న జరిగే మేడే సభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మునిపల్లి మండల కార్యదర్శి మ్యాతరి గంగమ్మ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు . మేడే కు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోది ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసిందన్నారు . దీనివల్ల ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే కార్మికుని విధుల్లో నుంచి తొలగించే హక్కు పరిశ్రమ యజమాలు ఉంటుందని అన్నారు. హెర్ అండ్ పేయిర్ అంటే ఇష్టముంటే కార్మికున్ని ఉంచుకోవచ్చు ఇష్టం లేకపోతే విధుల్లో నుంచి తొలగించవచ్చు అనే విధంగా చట్టాలు చేస్తున్నారన్నారు.గతంలో ఇలాంటి విధానం ఉండేవి కావనీ గుర్తు చేశారు.మన హక్కులు మనకు కావాలంటే మన కార్మిక చట్టాలు మాకు రావాలంటే పోరాటమే శరణ్యం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 4 చట్టాన్ని రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధించాలని, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ లేబర్ విధానాన్ని రద్దుచేసి వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగాలందరి పర్మినెంట్ చేయాలనీ డిమాండ్ ఈ కార్యక్రమంలో ఎంపీ షఫీ , లింగం , మంజుల, సుమలత. పాల్గొన్నారు.

## టోల్‌ఫ్రీ నంబర్స్ వాల్‌పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులో భాగంగా ప్రభుత్వ ఉచిత సహాయం కొరకు ఏర్పాటు చేయబడిన హెల్ప్ లైన్ నంబర్స్ కు సంబందించిన వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ సి ఎచ్. ప్రియాంక సోమవారం విడుదల చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ ఉచిత టోల్ ప్రీ నంబర్స్ ను విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవె న్యూ శ్రీను, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్, డి.పి.ఆర్.ఓ.రషీద్ ఏ.ఓ.శ్రీధర్,జిల్లా అధికారు లు,జిల్లా మహిళా సాధికార త కేంద్రం కోఆర్డినేటర్ నర్సి ములు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ
- ప్రజావాణిలో 102 దరఖాస్తుల స్వీకరణ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** ప్రజావాణిలో అర్జిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ తో కలిసి ఆర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. అధికారులను నిర్దేశిస్తూ, ప్రజా వాణి లో వచ్చిన దరఖాస్తులను అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుగు తగిన చర్యలు తీసుకోవాలని



అన్నారు. ప్రజావాణిలో పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ, జిల్లా సంక్షేమం, భూ-సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, బ్యాంకింగ్, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 102 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు బాలల భద్రత,డ్రగ్స్ నిరోధం పై విస్తృత కార్యక్రమాలు చేపట్టాలిప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారులతో సమావేశమై, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు బాలల భద్రత, డ్రగ్స్ నిరోధం పై విస్తృత కార్యక్రమాలు చేపట్టాలనీ తెలిపారు. దీనికి సంబంధించి అన్ని గ్రామాలలో ఆంగన్‌వాడీ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలని, పిల్ల భద్రత అలాగే మాదక ద్రవ్యాల నివారణ పై విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలను చేయాలని సూచించారు. కార్యక్రమాలకు సంబంధించి బ్యానర్లు ఏర్పాటు చేసి, గ్రామ, మండల, నియోజక వర్గాల ప్రజాప్రతినిధులను ఆహ్వానించి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. రైతు వారోత్సవం అలాగే, మే 4 నుండి మే 9 వరకు వ్యవసాయ శాఖ ద్వారా రైతు వారోత్సవం నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .ఎల్.బి హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి రామ్ రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, జెడ్.పి సి.ఈ.ఓ,ఇన్‌చార్జ్ డి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి ఆర్.డి ఓ నరసింహులు, వివిధ శాఖ జిల్లా అధికారులు, అర్జిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- ఎమ్మెల్యే విజయుడు




**ఆలంపూర్, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** అలంపూర్ చౌరస్తా: తెలంగాణ రాష్ట్రంలో నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఫీజు పోరుబాట' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు అందకపోవడంతో వేలాది మంది పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత విద్యకు ఆటంకాలు కలుగుతున్నాయని, ప్రభుత్వం మొండివైఖరి వీడి వెంటనే నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమస్యపై బిఆర్ఎస్వీ విద్యార్థి విభాగం మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది.ఏప్రిల్ 28 మంగళవారం సమస్యను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లేందుకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లక్ష పోస్టు కార్డులతో ఫిర్యాదు పంపడం. ఏప్రిల్ 29 బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలల బంద్ నిర్వహించడం. విద్యార్థుల హక్కులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పార్టీ శ్రేణులకు, విద్యార్థి లోకానికి బిఆర్ఎస్వి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ కిషోర్, బిఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, జిల్లా మత్స్య శాఖ సంఘ అధ్యక్షులు తెలుగు గోపాల్, ఆనంద్, రఘు రెడ్డి, శ్రీను, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ పార్క్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి



**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** రాజీవ్ పార్క్ పునరుద్ధా రణ పనులను వేగవంతం చేసి పనులను పూర్తి చేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు సోమవారం నిర్మాణ పనులను జగ్గారెడ్డి పరిశీలించారు. రాజీవ్ పార్క్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాజీవ్ పార్క్ గ్రీనరీ వాకింగ్ ట్రాక్ కాంపౌండ్ వాల్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డి పర్యటన లో భాగంగా కాంపౌండ్ వాల్ పూర్తి చేసి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ పార్క్ నిర్మాణ పనుల కోసం రూ.3 కోట్లతో వ్యయంతో చేపడుతున్న రాజీవ్ పార్క్ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాజీవ్ పార్క్ ఎంట్రెన్స్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం ఉన్న చోట ఆకర్షణీయమైన ల్యాండ్ స్కేప్ డిజైన్ ఏర్పాటు చేయాలని, ఇప్పుడున్న బ్లాక్ గ్రానైట్ స్థానం లో వేరే టైల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్క్ లో ఉన్న మ్యూజిక్ ఫౌంటెన్ పాడైన నేపథ్యం లో కొత్త అధునాతన మ్యూజిక్ ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని రోజూ సాయంత్రం వేళలో రెండు పాటల తో ఫౌంటెన్ నడిచే విధంగా ఉండాలని కాంట్రాక్టర్‌తో ఫోన్లో మాట్లాడి సూచించారు. ఇప్పుడు మంజూరు అయిన 3 కోట్ల తో కేవలం పునరుద్ధరణ పనులకే సరిపోతాయని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. మ్యూజిక్ ఫౌంటెన్ ల తో పాటు, 2 డి,3 డి.లేజర్ ఫౌంటెన్‌లు, పార్క్‌లో మిగిలిపోయిన అన్ని పనులకు సంబంధించి పూర్తి ప్రతిపాదనలను బుధవారంలోగా సిద్ధం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో ప్రత్యేక కృత్రిమ పాండ్ ను నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. పాండ్ లో పెడల్ బోట్లు, సందర్శకులు కూర్చునే విధంగా పాండ్ చుట్టూ బెంచి లు ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో ప్రత్యేకంగా స్కేటింగ్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. సంగారెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యం లో మే 10 లోగా పార్క్ లో గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు పూర్తి చేయాలని , పార్క్ ముందు భాగం లో పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఫౌండేషన్ స్టోన్ వేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారుల కు జగ్గారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ డిఈ, నాయకులు తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారించాలి

- ప్రజావాణిలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాందోళనలకు లోను కాకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# మక్కలు కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం

- ఎంపీ డీకే అరుణ

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** మొక్కజొన్న రైతుల ఇబ్బందులు తెలుసుకొని గద్వాల మార్కెట్ యార్డ్ ను సందర్శించారు ఎంపీ డీకే అరుణ.మొక్కజొన్న రైతుల ఇబ్బందులు తీసుకొని,అధికారులతో మాట్లాడి వెంటనే ప్రభుత్వం స్పందించాలని మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వానికి అసలు సోయి లేదని,ముందు చూపు లేదని,అవగాహన లేదని,రైతుల గురించి ప్రభుత్వం అసలు ఆలోచిస్తోందా అని, రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందా అని అన్నారు. సీఎం సొంత జిల్లాలో ఇటువంటి పరిస్తితి ఉంటే, సీఎం కార్యాలయం ఏం చేస్తుందని,వ్యవసాయ శాఖ మంత్రి ఏం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి.. మార్కెట్ యార్డులలో ఉన్న మొక్కజొన్న పూర్తి స్థాయిలో కొనుగోలు చేయండని,రైతులు పెద్ద ఎత్తున మార్కెట్ కి మొక్కజొన్న తీసుకువచ్చిన, కొనుగోలు చేయడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని మార్క్ఫెడ్ జీఎం తో ఫోన్లు మాట్లాడిన ఎంపీ డీకే అరుణ,వెంటనే మరిన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మల్దకల్, గట్టు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఎకరాకు 25 క్వింటాల్ మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 2లక్షల 70 వేల మొక్కజొన్న పంట పండిందని, ఏం ఎస్ పి 2400 రూపాయలు



ఉన్నా రైతులు రోజుల తరబడి పడిగాపులు కాయలేక,బయట తక్కువ ధరకు మొక్కజొన్న అమ్ముకొని, 700 నుంచి 800 రూపాయలు క్వింటాల్ కి నష్టపోతున్నారన్నారు. జిల్లాలో ఏ పంట ఎన్ని ఎకరాలలో రైతులు సాగుచేశారు అనే సమాచారం అధికారుల వద్ద ముందస్తుగా ఉన్నా,పంట చేతికి వచ్చే సమయం అని తెలిసి కూడా కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించారని,అధికారులకు ముందు చూపు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటివరకు మార్కెట్ యార్డుకు వచ్చిన మొక్కజొన్న ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించాలన్నారు. రైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు చేసిన గోదాములకు తరలించకపోవడంతో రైతులు ఇక్కడే ఉండి కాపల కాయల్సి వస్తుందని, ఒక్కో రైతు పది నుంచి పదిహేను రోజులు మార్కెట్ యార్డులలో పంటకు కాపల కాస్తున్నారన్నారు. మొక్కజొన్న నింపేందుకు సంచులు సరఫరా చేయలేకపోవడంతో, బయట అధిక ధరలకు రైతులు కొనుగోలు చేస్తే,సగం ధర మాత్రమే రైతులకు చెల్లిస్తున్నారని,ఆ విధంగా కూడా రైతులు నష్టపోతున్నారన్నారు. సంచులు, హమాలీలు, ట్రాన్స్ పోర్ట్ లారీలు లేవని అధికారులు చెబుతున్నారని,రైతులు పదిహేను రోజులు మార్కెట్ యార్డులలో ఉంటే వారికి ఎంత నష్టం జరుగుతుందో ఆలోచించండన్నారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోరు రైతు భరోసా పూర్తి స్థాయిలో ఇవ్వరు,సకాలంలో చెల్లించరని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర రైతులకు అందేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాటలకే మరిమితం అయ్యింది తప్ప రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, మార్కెట్ యార్డులో రైతులకు కనీసం త్రాగునీటి సౌకర్యం కల్పించడం లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించండని,కొనుగోలులో ఆలస్యం లేకుండా చూసి రైతులు నష్టపోకుండా చూడాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి, బిజెపి నాయకులు కృష్ణం రాజు,అమరవాయి మురళీధర్ రెడ్డి,రజక నరసింహ ,రఘు గౌడ్,బెల్లం నరసింహ ,మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,తదితరులు ఉన్నారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

- నిరంతర పర్యవేక్షణ అవసరం
- టోకెన్ పద్ధతిని పాటించాలి
- కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి..
- వేసవి జాగ్రత్త లు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 27(జనంసాక్షి):** జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ టోకెన్ పద్ధతి ప్రకారం గా జరగాలని.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలి ఆదేశించారు. పెంబర్తి లో ఏర్పాటు చేసిన ఐకేపీ, ౹ాూజూ కి సంబందించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ఆ కస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్...... ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫిగా సాగేందుకు...మూడు దశల్లో టోకెన్ పద్దతి ని పెట్టడం జరిగిందని.. దీనిని ఆయా శాఖల అధికారులు తూ. చ తప్పకుండ పాటించాలని తద్వారా.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా... తేమ శాతం వచ్చిన ధాన్యం వేగం గా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయం లో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు. వేసవి ఎండల నేపథ్యంలో.. రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని.... ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు. అలాగే కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- పిల్లలు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి...
- కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పిలుపు..




**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 27(జనంసాక్షి) :** నేటితరం పిల్లలకి అన్ని మంచి రకమైన అలవాట్లు పెంపొందిస్తూ వారి భద్రతను పరిరక్షించాలని బాధ్యతతో ముందుకు వెళ్లాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. సోమవారం ప్రజా పాలన – ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించే కార్యక్రమం లో భాగంగా వరంగల్ ఐఎంఈ హాల్లో నిర్వహించిన మొదటి రోజు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ.. పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ గృహాలలోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి ఆరోగ్యశ్రీ కార్డులను మరియు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై నిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనం కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి డిడబ్ల్యుఓ రాజమణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, డిఎంహెచ్వో సాంబశివరావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి



**హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి అందిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలతో పాటు ట్రైనీ ఐఏఎస్ సాయి శివానీ, జిల్లా అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు మున్సిపల్, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌరసరఫరాలు, ఇతర శాఖలకు సంబంధించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 162 అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలు ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

- మొక్కజొన్న రైతులకు ఎమ్మెల్యే దొంతి అభయం..



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** మొక్కజొన్న పంట పండించిన అన్నదాతలు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ప్రభుత్వం ముందస్తు ఆలోచనతోనే ప్రతి గింజ కొనుగోలు చేసి రైతాంగానికి అండగా ఉంటామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గిర్నిబావి–మందపల్లి రహదారిలో సమీపంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు సబ్ సెంటర్‌ను ఎమ్మెల్యే దొంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ఏడాది మొక్కజొన్న ఉత్పత్తులు ఆశించిన దానికంటే అధిక రెట్లు దిగుబడులు వచ్చాయని ప్రభుత్వం ముందు చూపుతో ప్రతి గింజ కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తుందని కొనుగోలుకు అధికార యంత్రాంగం ముందు చూపుతో ప్రణాళికలు చేసి ముందుకు వెళు తుందని ఎమ్మెల్యే దొంతి రైతులకు అభయం ఇచ్చారు. 80 వేల క్వింటాళ్ల మొక్కజొన్న ఉత్పత్తులు దిగుబడులు రాగా నర్సంపేట డివిజన్లో అధికంగా మొక్కజొన్న దిగుబడులు సాధించిందన్నారు. రైతుకు అండగా నిలిచి వారికి ఎలాంటి ఇబ్బందులు అవస్థలు పడకుండా ప్రభుత్వం అండగా నిలిచి తోడుగా ఉంటుందని ఆయన అన్నారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. మొక్కజొన్నకు ప్రభుత్వం క్వింటాకు రూ.2,400 గిట్టుబాటు ధర కల్పిస్తోందని, రైతులు మధ్యవర్తులను ఆశ్రయించి నష్టపోవద్దని ఎమ్మెల్యే సూచించారు. రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఆరబెట్టి, శుభ్రం చేసి కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, త్వరితగతిన తూకాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామారావు, దంజ్య నాయక్, మహ్మదాపురం పీఏసీఎస్ సీఈఓ ముద్రబోయిన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, సర్పంచులు పెండ్లి వెంకటేశ్వర్లు, బండారి రమేష్, బుర్రి రాంబాబు, అల్లాటి ప్రభు, అజ్మీరా రజిత తిరుపతి, రాస రమా చేరాలు, నాయకులు బూరుగు రవీందర్, ఓలిగే నర్సింగ రావు, మట్ట రాజు, బండారి ప్రకాష్, బూర హేమచందర్ గౌడ్, కూరతోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల బంద్ విజయవంతం

- ఫర్టిలైజర్స్ సరఫరా ను కంపెనీ లు ఎఫ్.ఓ.ఎల్ ద్వారా,లింక్ ప్రొడక్ట్స్ లేకుండా ఇవ్వాలి
- డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి...
- డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** డీలర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ఎరువులు, పెస్టిసైడ్స్,విత్తనాల దుకాణాలు బంద్ నిర్వహించారు. జాతీయ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టినట్లు ది తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు తెలిపారు.వరంగల్ జిల్లా అసోసియేషన్ భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎరువుల కంపెనీ లు అన్నియు ఫ్రాయిట్ ఆన్ లొకేషన్ (ఎఫ్ఓఎల్) విధానం అమలు పరిచి అలాగే యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువుల పై లింక్ ప్రొడక్ట్స్ ను అంటగట్టి, బలవంతపు విక్రయం, హెచ్‌టి బీటీ కాటన్, ఎక్స్‌పైరీ స్టాక్స్ వంటి సమస్యలు డీలర్లను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని అన్నారు.డీలర్ ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ రోజు బంద్ నిర్వహించడం జరిగింది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి,ఎరువుల కంపెనీలు అన్నీ కూడా ఎఫ్ఓఎల్ ఇవ్వకుండా డీలర్లను మోసం చేస్తున్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచ్చలవిడిగా లైసెన్స్ ఇవ్వకుండాచూడాలన్నారు. బినామీ పేర్లతో ఉన్నటువంటి లైసెన్సున్రద్దుచేయాలన్నారు.వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన పెంపొందించాలని,అవగాహన ఉన్నటువంటి వ్యక్తులకు అదే విధంగా కంపెనీలకు మాత్రమే లైసెన్స్ ఇవ్వాలనేటువంటిది తమ ప్రధానమైనటువంటి డిమాండ్ అన్నారు.డీలర్స్ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైల్వే రేక్ పాయింట్ కారణంగా సుదూర ప్రాంతాలకు సరుకు రవాణా చేయాల్సి రావడంతో ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెరిగి డీలర్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మార్క్‌ఫెడ్‌కు ఎఫ్ఓఎల్ సౌకర్యం ఉన్నప్పటికీ డీలర్లకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.డీలర్లకు లింక్ ప్రొడక్ట్స్ బలవంతంగా మోపుతున్న కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు ఉపయోగపడని విత్తనాలు,మందుల విషయంలో డీలర్లపై కాకుండా తయారీ సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లోకి హెచ్‌టి బీటీ విత్తనాలు చేరకుండా, ఉత్పత్తి కేంద్రాల వద్ద ప్రభుత్వం పోలీసులతో కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సూచించారు.రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి,వ్యవసాయశాఖ మంత్రిని కలిసి డీలర్ల సమస్యలపై వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నటువంటి డీలర్లను అభినందించాల్సింది పోయి కంపెనీలు కర్కషంగా వ్యవహరిస్తున్నాయన్నారు. మార్కుఫెడ్ లో 60 శాతం ప్రభుత్వం, 40% ప్రైవేటు డీలర్స్ కు ఇవ్వడం జరుగుతుంది.60 శాతం వాటికి లింకులు ఎటువంటివి ఇవ్వడం అవసరం లేదు, కానీ ప్రైవేటు అనగా డీలర్స్ కి ఇచ్చేటువంటి 40 శాతం వాటికి మాత్రం లింకుల పేరుతో డీలర్స్ ను అయోమాయానికి గురి చేయడము డీలర్స్ ను నష్టపరిచే విధంగా అనేక ఇబ్బందులకు గురకావడంజరుగుతుందన్నారు.దీనిపైన ప్రభుత్వం వెంటనే స్పందించి,స్పష్టమైన సమాచారం సేకరించి కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ ఎఫ్ఓఎల్ లకు ఎటువంటి అభ్యంతరం లేదు కానీ ప్రైవేటుకు ఇచ్చేటువంటి వాటిలో ఈ కంపెనీలు అనేక విధాలుగా మోసం చేస్తున్నాయన్నారు. ఎరువులు,పురుగు మందులు, విత్తనాలను లైసెన్సు ఉన్నటువంటి కంపెనీలు ముఖ్యంగా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందినటువంటి కంపెనీలకు డీలర్స్ ద్వారా రైతులకు సప్లై చేస్తున్నాయి కానీ ప్రభుత్వం చట్టాలన్నీ కూడా ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు డీలర్స్ పైన మాత్రమే చర్యలు తీసుకోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. వీటి సరఫరా విషయంలో అసోసియేషన్ లో సభ్యత్వం ఉన్నవారికే అనుమతులు ఇవ్వాలని కోరారు.చట్టంలో ముఖ్యంగా మార్పులను తీసుకురావాలని,రైతులకు అనుసంధానంగా ఉన్నటువంటి డీలర్స్ను బాధ్యులను చేయవద్దన్నారు.సమావేశ అనంతరం డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రైతు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు గౌరీశెట్టి నాగరాజు,పున్నమి రాజేందర్ రెడ్డి,గాయత్రి రాంచంద్ర రెడ్డి,గుర్రం మధు సుదన్ రావు, జిల్లా నాయకులు అమూల్య ప్రవీణ్, పరమేశ్వర్, హరిందర్, రాజేశ్వర్ రావు,రాజేంద్ర యాదవ్, యాదగిరి, జగన్, సంపత్ రెడ్డి,నారాయణ రెడ్డి, ఎలందర్ రెడ్డి, వెంకన్న,పైడి, ఆనందం తో పాటు అనేకమంది డీలర్ లు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతుల తక్షణ పరిష్కారం చూపాలి

- స్వీయ జనగణనలో ఉద్యోగులందరూ నమోదు కావాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. సంబంధిత అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజల దరఖాస్తులు స్వీకరించి, తమ పరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత శాఖలకు సిఫారసు చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాలను సమిష్టిగా విజయవంతం చేశామని, రానున్న రోజుల్లో మరింత పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు జరిగే స్వీయ జనగణన కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు అన్ని ఉద్యోగులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 179 దరఖాస్తులు అందగా, భూ సమస్యలు, ధరణి పెండింగ్ అంశాలు, కొత్త రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు, డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, తాగునీటి సమస్యలపై వినతులు వచ్చాయి. మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు నిరుపేద పాత్రికేయులకు నివాస గృహాల కోసం ప్రభుత్వ భూమి కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ప్రజావాణి సమయం ముగిసిన తర్వాత కూడా రెండున్నర గంటల పాటు వేచి ఉన్న ప్రజల వినతులను స్వీకరించి, గూగుల్ మీట్ ద్వారా మండల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం విశేషం. కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డీఆర్డీఏ పీడీ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, పర్యవేక్షకులు మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సురక్షిత బాల్యమే - రేపటి సురక్షిత తెలంగాణ నిర్మాణానికి పునాది

- డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్. మహేందర్ జీ.



**ములుగు బ్యూరో,ఏప్రిల్27(జనం సాక్షి):** సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత అధ్యక్షతన బాలల భద్రత మరియు డ్రగ్స్ రహిత తెలంగాణా వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా స్పాన్సర్షిప్ లబ్ధిదారులైన చిన్నారులు, సిసిఐ పిల్లలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, సంరక్షకులతో మాట్లాడి వారి స్థితిగతులు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా లో బాలల హక్కుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని, ముఖ్యంగా బాల్య వివాహాలను జరిపించినా, బాలల హక్కుల పరిరక్షణలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.నేటి సురక్షిత బాల్యమే రేపటి సురక్షిత తెలంగాణ నిర్మాణానికి పునాది అని అన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలి పిలుపునిచ్చారు. తదనంతరం అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ అనేవి చిన్నారుల ఉన్నతిని నిరోధిస్తాయి. కావున సమాజం లో అందరూ వీటి నిర్మూలనకు బాధ్యత గా పాటుపడాలని సూచించారు.ఆ తదుపరి సభాధ్యక్షత వహించిన జిల్లా సంక్షేమ అధికారిణి ఈపి ప్రేమలత మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ద్వారా స్పాన్సర్షిప్ లబ్ధిదారులైన చిన్నారుల విద్యా, ఆరోగ్య మరియు కుటుంబ స్థితిగతులపై ప్రత్యేకంగా ఫాలో అప్ చేస్తూ వారి ఎదుగుదల కోసం కృషిచేయడం జరుగుతుందని, అవసరం మేరకు వారిని రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ మధ్యే ఈ చిన్నారులందరికీ వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం డిఆర్డిఏ పిడి కే.చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో ముఖ్యం బాల్య వివాహాల నిర్మూలనలో డిఆర్డిఎ శాఖ తరపున మేముకూడా మహిళా సంఘాలకు ప్రత్యేకంగా వివరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా ములుగు ప్రభుత్వ ఆస్పత్రి నుండి కలెక్టరేట్ వరకు బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ, మహిళా సంక్షేమ వారోత్సవాలలో భాగంగా అవగాహన ర్యాలీని తీయగా, అతిథులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది.బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై ఎలాంటి వేధింపులు లేకుండా పిల్లల అభిప్రాయాలకు విలువనిచ్చే విధంగా బాలలకు స్నేహపూ ర్వకంగా మన ములుగు జిల్లాను నిర్మిద్దామని పిల్లలు చేసిన నినాదాలు మిన్నంటాయి. కార్యక్రమంలో పోలీసు శాఖ నుండి ములుగు, వెంకటాపూర్, జేడి మల్లంపల్లి మండలాలకు చెందిన సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు లు, సబ్ ఇన్స్పెక్టర్ లు,డిసిఆర్బి, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు, డిహెచ్ఈడబ్లు డిఎంసి రమాదేవి,సఖి సిఏ లావణ్య, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ ఎ.నరేష్, డిసిపియు ఆఫీసర్లు పి.కృష్ణవేణి, ఎన్. హరికృష్ణ, ఎల్పిపిఓ సంజీవ, డిసిపియు, సిహెచ్ఎల్, సిసిఎల్, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ధృవపత్రాల జారీ ప్రక్రియ వేగవంతం చేయండి

- అనధికార లేఅవుట్లపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్న మేయర్



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 27(జనంసాక్షి):** ఎల్ఆర్ఎస్ ధృవపత్రాల జారీ ప్రక్రియ ను వేగవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి పట్టణ ప్రణాళిక విభాగానికి చెందిన అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో పట్టణ ప్రణాళిక విభాగానికి చెందిన అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ధృవపత్రాల జారీ, గ్రేటర్ వరంగల్ పరిధిలో అనధికార లేఅవుట్ల నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించి మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన ప్రక్రియలను వేగవంతం చేస్తూ పారదర్శకతతో పనులు పూర్తి చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన వారికి మంజూరి ధృవపత్రాలను అందించాలని ఆదేశించారు.పట్టణ అభివృద్ధి నియమావళిని ఖచ్చితంగా అమలు చేస్తూ అనధికార లేఅవుట్ల పై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో అక్రమ కట్టడాలు జరగకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవిందర్ రాడేకర్, ఏ సి పి లు ఖలీల్ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి, నస్రీన్ బాను, పట్టణ ప్రణాళిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ జనగణన నమోదు చేసుకున్న ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** జనగణన 2027 కార్యక్రమంలో భాగం గా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగణన వెబ్‌సైట్ ద్వారా వివరాలను నమోదు చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరూ స్వీయ గణనలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనండి మహాప్రభో


- గోడు వెల్లబోసుకుంటున్న రైతులు



**పాలకుర్తి, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** తాము పండించిన ధాన్యం కొనండి మహాప్రభో అని రైతులు అధికారులను వేడుకున్నారు. సోమవారం పాలకుర్తి మండలం లోని ఈరవెన్ను గ్రామంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి దాదాపు 20 రోజులు అవుతున్న ఇంతవరకు ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదని వాపోయారు. కొనుగోలు కేంద్రంలో దాన్యం కుప్పలు కుప్పలుగా పేరుకపోయిందని వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వర్షం పడితే ధాన్యం మొత్తం దెబ్బతింటుందని వెంటనే కొనుగోలు చేయాలని వేడుకున్నారు.

## అక్రిడిటేషన్ కమిటీ నియామకంలో పారదర్శకత లేదు

- ప్రజావాణిలో సీనియర్ జర్నలిస్టుల ఫిర్యాదు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ నియామకంలో పారదర్శకత పాటించలేదని కోరుతూ ఇద్దరు సీనియర్ జర్నలిస్టులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సీనియర్ జర్నలిస్టులు తాళ్లపెల్లి సమ్మయ్య, యాదగిరి లు సుమారు గత నాలుగు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారు. అయితే అక్రిడిటేషన్ కమిటీలో కొంతమంది అనర్హులను ఎంపిక చేశారని, దీంతో అక్రిడిటేషన్ ల పరిశీలనలో అవకతవకలు జరిగే అవకాశాలు ఉన్నాయని, తక్షణమే కమిటీని రద్దు చేసి అర్హులైన వారికి అవకాశం కల్పించాలని కోరుతూ సీనియర్ జర్నలిస్టులు సమ్మయ్య, యాదగిరి లు వేర్వేరుగా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
28 ఏప్రిల్ 2026

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు



**యాదాద్రి ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 57అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులలో రెవిన్యూ శాఖ 39, జిల్లా పంచాయతీ 5, చేనేత మరియు జౌళి 4, మున్సిపాలిటీ 2 , శిశు సంక్షేమ 2, జిల్లా వ్యవసాయ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, హౌసింగ్, సర్వే ల్యాండ్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ దత్తత జరగకుండా చూడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** అక్రమ దత్తత జరగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు సోమవారం మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో. జిల్లా బాలల పరిరక్షణ విభాగం యూనిట్ ద్వార 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా దత్తత సహాయ వాణీ (అడాప్షన్ హెల్ప్ డెస్క్) మరియు చైల్డ్ వీక్ కి సంబంధించిన స్టాండిస్ ఏర్పాటును జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సందర్శించి దత్తతపై క్షేత స్థాయిలో పూర్తి అవగాహన తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకా రెడ్డి. జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, డీఆర్డీఓ నాగిరెడ్డి. డీఎంఎండ్ ఎచ్ ఓ మనోహర్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ జయశ్రీ, బీ ఆర్ బీ కో ఆర్డినేటర్ అనంత లక్ష్మీ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, మహిళా సాధికారత టీం డీసీపీయూ, చైల్డ్ లైన్ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

## పలు బంకుల్లో నో స్టాక్..

- ఇండియన్ ఆయిల్ బంక్‌లో బారులు తీరిన వాహనదారులు



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** పట్టణ కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం వాహనదారులు భారీగా బారులు తీరారు. పట్టణంలోని పలు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నో స్టాక్ కావడంతో వాహనదారులు ఒక్కసారిగా ఇండియన్ ఆయిల్ బంక్‌కు చేరుకున్నారు. దీంతో బంక్ వద్ద వాహనాల రద్దీ పెరిగి గంటకు పైగా వాహనదారులు లైన్లో నిలబడి ఇబ్బందులు పడ్డారు. అత్యవసర పనుల కోసం వెళ్లాల్సిన వారు కూడా ఆలస్యానికి గురయ్యారు. త్వరగా అన్ని బంకుల్లో ఇంధన సరఫరా పునరుద్ధరించాలని వాహనదారులు కోరుతున్నారు.

## పానగల్ ఫ్లైఓవర్‌పై విషాదం

- సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి



**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** నల్లగొండ జిల్లాలోని పానగల్ ఫ్లైఓవర్‌పై సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నిలిచివున్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో,కారులో ప్రయాణిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన సాయి సందీప్ స్వగ్రామం నుంచి హైదరాబాద్‌కు కారులో బయల్దేరాడు. ఈ క్రమంలో పానగల్ ఫ్లైఓవర్‌పై ముందుగా నిలిపి ఉన్న లారీని అతను నడుపుతున్న కారు బలంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు కారు పూర్తిగా నుజ్జునుజ్జు కాగా, సందీప్ కారులోనే ఇరుక్కుపోయి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న వెంటనే టూ టౌన్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సీఐ రాఘవ రావు, ఎస్ఐ సైదులు స్వయంగా పర్యవేక్షణలో కారులో ఇరుక్కున్న మృతదేహాన్ని బయటకు తీసి నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో ఫ్లైఓవర్‌పై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు నల్లగొండకు బయల్దేరినట్లు తెలిసింది. అతి వేగం కారణమా, లేక నిర్లక్ష్యంగా నిలిపిన లారీ కారణమా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## తుంగతుర్తిలో ఎరువుల దుకాణాల సంపూర్ణ బంద్




**తుంగతుర్తి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** ఎరువుల దుకాణ ల డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఎరువుల షాపుల డీలర్లు సంపూర్ణ బందు పాటించి దుకాణాలు మూసివేశారు. ఈ సందర్భంగా డివిజన్ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్, సీడ్స్ అసోసియేట్ అధ్యక్షుడు పూసపల్లి యాదగిరి మాట్లాడుతూ ఎరువుల బస్తాలు దూర ప్రాంతం రైల్వే స్టేషన్ ల నుండి తెచ్చుకోవడం వల్ల ట్రాన్స్ పోర్ట్ చార్జిలు డీలర్లకు భారంగా మారిందని అన్నారు. ట్రాన్స్ పోర్ట్ ఖర్చుల వలన ఎరువులు ఎమ్మార్పీ దరకు అమ్మితే నష్టాలు వస్తున్నాయని చెప్పారు. కాబట్టి దుకాణాల వద్దకు ప్రభుత్వం ఎరువుల బస్తాలను సరఫరా చేయాలని (ఎఫ్ ఒ ఎల్) డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బందుకు సహకరించిన రైతులకు, దుకాణ యజమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెస్టిసైడ్ ఫెర్టిలైజర్ మండల అధ్యక్షుడు నిమ్మల వేణు, కార్యదర్శి బొల్లం సైదులు డీలర్లు సామ వెంకన్న, బండారు నాగన్న, సత్యనారాయణ తో పాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# బాహ్య వనరుల సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

- సంస్థ కార్యదర్శికి, ప్రభుత్వానికి ఉద్యోగుల విజ్ఞప్తి



**గుర్రంపోడు, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** తెలంగాణ మైనారిటీల నివాస విద్యా సంస్థల సంఘంలో బాహ్య వనరుల (ఔట్‌సోర్సింగ్ స్థానంలో) పద్ధతిలో పనిచేస్తున్న 265 మంది ఉప వార్డెన్లను (డిప్యూటీ వార్డెన్ల స్థానంలో) ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా అకస్మాత్తుగా ఉద్యోగాల నుంచి తొలగించడంపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో బోధనేతర సిబ్బంది భారీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల తొలగింపును తీవ్రంగా ఖండిస్తూ బాధితులు, సంఘ నాయకులు కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్ మాట్లాడుతూ.. సంవత్సరాలుగా వసతి గృహాల విద్యార్థుల సంరక్షణ, క్రమశిక్షణ, భద్రత కోసం నిబద్ధతతో పనిచేసిన సిబ్బందిని ఒక్కసారిగా తీసివేయడం పూర్తిగా అన్యాయమన్నారు. ఈ నిర్ణయం వల్ల 265 కుటుంబాలు తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప వార్డెన్లు కేవలం ఉద్యోగులు మాత్రమే కాదని, విద్యార్థులకు తల్లిదండ్రుల్లాంటి బాధ్యత నిర్వర్తిస్తూ గురుకులాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు.

**ప్రభుత్వానికి సంఘం డిమాండ్లు**

తొలగించిన 265 మంది ఉప వార్డెన్లను తక్షణమే తిరిగి విధుల్లోకి తీసుకోవాలి. బాహ్య వనరుల సిబ్బంది అందరికీ స్థిరమైన ఉద్యోగ భద్రత కల్పించాలి. దీర్ఘకాలంగా పనిచేస్తున్న సిబ్బంది సేవలను క్రమబద్ధీకరించాలి. అసంపూర్తిగా కాకుండా సంవత్సరం మొత్తానికి (12 నెలల) పూర్తి జీతం చెల్లించాలి. ఈ సమస్యలపై వెంటనే స్పందించి న్యాయం చేయాలని సంస్థ కార్యదర్శికి మరియు తెలంగాణ ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎస్కే జానీ పాషా, నల్గొండ జిల్లా అధ్యక్షుడు షుకుర్, మిస్కిన్ మరియు పెద్ద సంఖ్యలో వార్డెన్లు పాల్గొన్నారు.

## కుక్కడం హైవేపై కదిలిన యంత్రాంగం

- జనం సాక్షి వార్తకు స్పందన
- డ్రైనేజీ కాలువ పనులు ప్రారంభం ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు


కుక్కడం హైవేపై నరకం డ్రైనేజీ నీటిలోనే ప్రయాణం
జనంసాక్షి

**మాడుగులపల్లి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** మండలంలోని కుక్కడం గ్రామం వద్ద హైవేపై నెలకొన్న డ్రైనేజీ సమస్యపై జనం సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు మెరుపు వేగంతో స్పందించారు మురికి కూపంగా కుక్కడం హైవే అనే శీర్షికతో వెలువడిన వార్త స్థానికంగా సంచలనం సృష్టించడమే కాకుండా, పాలకుల్లో కదలిక తెచ్చింది వార్త ప్రచురితమైన వెంటనే స్పందించిన టోల్ ప్లాజా నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు రోడ్డుపై నిలుస్తున్న మురికి నీరు నిజాంగానే ప్రయాణికులకు శాపంగా మారిందని గుర్తించిన అధికారులు, తక్షణమే జేసీబీలతో రంగంలోకి దిగారు రోడ్డు పక్కన నిలిచిపోయిన డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేందుకు వీలుగా లోతైన కాలువను తవ్వించారు గత కొన్నాళ్లుగా మురికి నీటిలో ప్రయాణిస్తూ నరకయాతన అనుభవించిన వాహనదారులు, గ్రామస్తులు ఇప్పుడు డ్రైనేజీ నీరు తొలగిపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు వార్త రాసిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన జనం సాక్షి పత్రికకు, అలాగే స్పందించిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తుతూ, అధికారులను పనిచేయించడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని ఈ సందర్భంగా స్థానిక జనం సాక్షి విలేకరి పేర్కొన్నారు.

## జనం సాక్షి వార్తకు స్పందించిన సత్తుపల్లి ఆర్‌టిసి డిఎం లక్ష్మీనారాయణ



**పెనుబల్లి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** విఎం బంజర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వెదజల్లుతున్న దుర్గంధం పై జనం సాక్షి పత్రికలో సోమవారం వచ్చిన వార్తకు స్పందించి బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఆర్టీసీ డిఎం లక్ష్మీనారాయణ. పెనుబల్లి మండలం వి ఎం బంజర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పారని డ్రైనేజీ వ్యవస్థ నుండి ప్రయాణికుల బహిర్గత మూత్ర విసర్జన ద్వారా బస్టాండ్ ఆవరణ మొత్తం దుర్గంధం వెదజల్లుతుంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సమస్యపై జనం సాక్షి పత్రికలో" మురుగు కంపు కొడుతున్న వి ఎం బంజర్ బస్టాండ్ ఆవరణ" అనే శీర్షికతో వచ్చిన వార్తకు సత్తుపల్లి ఆర్టీసీ డిఎం లక్ష్మీనారాయణ స్పందించారు. ఈ సందర్భంగా డిఎం సోమవారం వి ఎం బంజర్ బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి తాత్కాలికంగా దుర్గంధం నివారించేందుకు బ్లీచింగ్ చల్లించడం జరిగింది.

**ఆర్‌టసి డిఎం వివరణ**

బస్టాండ్ సమీపంలోని జాతీయ రహదారి డ్రైనేజీ మట్టితో పూడుకుపోయి ఉండటంవల్ల బస్టాండ్ ఆవరణలో నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్ పారకపోవడంతో ఈ దుర్గం సమస్య ఏర్పడిందని. ఈ సమస్యపై ఎన్ హెచ్,ఆర్ అండ్ బి అధికారులకు, గ్రామ పంచాయితీకి, ఎంపీడీవో, తహసిల్దార్ కి లెటర్ పెట్టామని డిఎం లక్ష్మీనారాయణ తెలిపారు. బస్టాండ్ ఆవరణలో అదనంగా మూత్రశాలు మరుగుదొడ్లు నిర్మించాలంటే ప్రధానంగా నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని అన్నారు, బస్టాండ్ ఆవరణలోని లోని కొన్ని సమస్యలు శాశ్వతంగా కాకపోయినా తాత్కాలికంగా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## విద్యార్థులను ఉన్నత విద్య కోసం ఎదిగేందుకు కృషి చేసుకోవాలి

- ఎల్ఎన్ఆర్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ డాక్టర్ వి. సునీత
- ఘనంగా పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే..



**మొయినాబాద్, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** విద్యార్థులను ఉన్నత విద్య కోసం తల్లిదండ్రులు కృషి చేసినప్పుడే వారి భవిష్యత్తుకు పునాదులు వేసిన వారు అవుతారని ఎల్ఎన్ఆర్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ డాక్టర్ వి సునీత పాఠశాల ప్రిన్సిపాల్ జి ఎన్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు సోమవారము మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు సమీపంలో గల ఎల్ఎన్ఆర్ ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఉత్సవ కార్యక్రమాన్ని అధ్యాపకులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ సునీత ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యలో చదివేందుకు విద్యార్థులు క్రమశిక్షణ విద్య విజ్ఞానంను పెంపొందించుకోవాలని సూచించారు తల్లిదండ్రుల మాటలు జవదాటకుండా నడుచుకోవాలని అన్నారు తల్లి దైవముగా భావిస్తూ తల్లిదండ్రులు కష్టపడి పనిచేస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేస్తున్నప్పటికీ వారి కళలను వమ్ము చేయకుండా నిజం చేయాలని పేర్కొన్నారు ఎల్ఎన్ఆర్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా నాణ్యమైన ఉపాధ్యాయులచే మంచి విద్యుత్ తో పాటు క్రీడలు అన్ని రంగాలలో రాణిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్య పట్ల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా మంచి విద్యను అందిస్తూ క్రమశిక్షణ అలవాట్లను నేర్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చింతపల్లి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** చింతపల్లి మండల కేంద్రంలో దాచేపల్లి పద్మ జ్ఞాపకార్థంతో, దాచేపల్లి యాదయ్య కుటుంబ సభ్యుల దాతల సహకారంతో కొనుగోలు చేసిన గ్రామ పంచాయతీ దహన సంస్కారాల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన వైకుంఠ రథాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతపల్లి గ్రామంలో దహన సంస్కారాల కోసం వైకుంఠ రథాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని కృషిచేస్తుందని ఆయన వెల్లడించారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారిని వైకుంఠ రథం ద్వారా ఉచితంగా స్మశాన వాటికక తీసుకపోవడానికి అందుకుగాను ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని, పూర్తిగా గ్రామ పంచాయతీ ఖర్చులు భరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, ఉపసర్పంచ్ రెహనా సిద్దిక్ బాబా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ముచ్చర్ల యాదగిరి, వందనపు ఆంజనేయులు,నరసింహ, చెట్లపల్లి ప్రసాద్, గోవిందు రవి కుమార్,గునుకుల నరేష్, వెంకటయ్య,కొప్పుల శ్రీను, పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలకు అనుమతులు నిలిపివేయాలని కలెక్టర్‌కు వినతి



**చింతపల్లి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** చింతపల్లి మండల కేంద్రంలో పెద్ద చెరువు నుండి నల్లమట్టిని ఇటుక బట్టీలకు తరలించేందుకు కొంతమంది వ్యాపారస్తులు నల్లమట్టి అనుమతుల కొరకు దరఖాస్తులు చేసుకున్నారు. వెంటనే అధికారులు స్పందించి ఇట్టి అనుమతులు నిలిపివేయాలని కోరుతూ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా చింతపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నట్వ గిరిధర్ మాట్లాడుతూ చింతపల్లి గ్రామం నుండి పెద్ద చెరువు సర్వే నెంబర్ 508 నుండి నల్ల మట్టిని తరలింపుకు అనుమతులు ఇవ్వొద్దని అధికారులను కోరారు చెరువులోని మట్టి తరలింపుతో గ్రామంలో ఉన్న రోడ్లు ధ్వంసం కావడంతో పాటు చుట్టుపక్కల రైతులు మట్టి తరలింపు కారణంగా ఏర్పడే పెద్ద పెద్ద గుంతల తో ప్రమాదం పొంచి ఉందని ఆరోపించారు డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్రభుత్వం ఒక టీఎంసీ నీటి సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించేందుకు గతంలో ప్రభుత్వం సర్వే నిర్వహించి కొంతమంది రైతులకు పరిహారం చెల్లించింది. అధికార పార్టీ నాయకుల అండదండలతో అనుమతులు పొందేందుకు కొంతమంది కాంట్రాక్టర్లు ప్రజాప్రతినిధుల సహాయంతో అడ్డదారుల అనుమతి పొందాలని చూస్తున్నారు. కాబట్టి వెంటనే ఇట్టి అనుమతులను రద్దు చేయాలని జిల్లా అధికారులను కోరారు. వినతి పత్రం అందించినవాళ్ళు ఎల్లంకి అశోక్, కే కొండల్, మాసని పెద్దయ్య, నల్లవెల్లి సంజీవ, నల్ల శంకర్, ఆవుల సుధాకర్ ,ఆకుల వెంకటయ్య, మల్లయ్య, రాములు ఉన్నారు.

## విద్యలో, ఆటలో రాణిస్తున్న కుంచం రాకేష్‌కు కలెక్టర్ అభినందనలు

**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** జాతీయ స్థాయి హాకీ క్రీడాకారుడు కుంచం రాకేష్‌ను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఘనంగా అభినందించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో రాకేష్ 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది. క్రీడలతో పాటు విద్యలో కూడా సమాన ప్రతిభ కనబరిచిన రాకేష్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాకేష్ కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, అతని పై చదువుల కోసం అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కుంచం రాకేష్ ఇప్పటికే తెలంగాణ సబ్ జూనియర్ నేషనల్ మరియు ఎస్జీఎఫ్ అండర్-19 హాకీ పోటీలలో తెలంగాణ జట్టుకు నాయకత్వం వహించి తన నాయకత్వ లక్షణాలను చాటుకున్నాడు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి, నల్గొండ జిల్లా జట్టు గోల్డ్ మెడల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. అతని ప్రతిభ జిల్లా క్రీడా రంగానికి గర్వకారణంగా నిలిచింది. జిల్లా యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాల్సిన అవసరం ఉందని, రాకేష్ వంటి క్రీడాకారులు ఇతరులకు ప్రేరణగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం పాల్గొని రాకేష్‌ను అభినందించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగగా, రాకేష్ భవిష్యత్తు విజయాలకు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.






## అంబానీ ఇంట పాప్ సింగర్ రిహానా సందడి

**వరల్డ్ ఫేమస్ పాప్ సింగర్ రిహానా అంబానీ ఇంట సందడి చేశారు. రిలయన్స్ రిటైల్ భాగస్వామ్యంతో 'ఫెంటీ బ్యూటీ' ఉత్పత్తుల ప్రమోషన్ కోసం భారత్‌కు వచ్చిన రిహానా.. అంబానీ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా అంబానీ కుటుంబం ఆమెకు ఘనస్వాగతం పలికింది. ఈశా అంబానీ, శ్లోకా మెహతా, రాధికా మర్చంట్, అనంత్ అంబానీలతో కలిసి రిహానా సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. అంబానీ కుటుంబంతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారతీయ కళలు, సంస్కృతి ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకల ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి.**








# లాభాల్లో సూచీలు..

## 24 వేల ఎగువకు నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అమెరికా–ఇరాన్ మలి విడత చర్చలపై మళ్లీ ఆశలు చిగురించడంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు నేడు పరుగులు తీశాయి. హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు అమెరికా ముందు ఇరాన్ కొన్ని ప్రతిపాదనలు ఉంచిందన్న వార్తలతో సెంటిమెంట్ బలపడింది. ముఖ్యంగా ఫార్మా, రియల్టీ, ఐటీ స్టాక్స్ రాణించడం కలిసొచ్చింది. దీంతో నిఫ్టీ మళ్లీ 24 వేల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 76,856.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,664.21) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 77,420.04 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 639.42 పాయింట్ల లాభంతో 77,303.63 వద్ద ముగిసింది. నిఫ్టీ 194.75 పాయింట్ల లాభంతో 24,092.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.18గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, రిలయన్స్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా స్టాక్స్ లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, ట్రెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎటర్నల్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4702 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



**మార్కెట్‌పై కొనసాగుతున్న యుద్ధ మేఘాలు**

దేశీయ మార్కెట్లపై ఇరాన్ యుద్ధ మేఘాలింకా తొలగలేదు. అక్కడి ఉద్రిక్తతల వల్ల ముడి చమురు బ్యారెల్ ధర మళ్లీ 100 డాలర్లపైకి చేరడంతో ఇక్కడి మార్కెట్లలో ప్రతికూల సెంటిమెంటు కొనసాగొచ్చని విశ్లేషకులు అంటున్నారు. పెట్రోలు, డీజిల్ రేట్లను లీటరుకు రూ.20 పైగా ప్రభుత్వం పెంచకపోవచ్చని, అలా చేస్తే భారత ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణ ప్రభావం భారీగా పడే అవకాశం ఉందని ఓ బ్రోకరేజీ ప్రతినిధి అంటున్నారు. క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలని అది కూడా లీటరుకు రూ.5–6 కంటే ఎక్కువగా ఉండరాదని అభిప్రాయపడ్డారు. నిఫ్టీ–50కి 24,200 వద్ద నిరోధం, 23,630 వద్ద మద్దతు కనిపించొచ్చని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. జేపీ మోర్గాన్ భారత ఈక్విటీల రేటింగ్‌ను తగ్గించడం గమనార్హం. మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా మే 1న(శుక్రవారం) మార్కెట్లకు సెలవు కావడంతో ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులకే పరిమితం కానుంది. వివిధ రంగాలపై విశ్లేషకుల అంచనాలిలా..ఐటీ కంపెనీల షేర్లు ఒత్తిడిలో కొనసాగొచ్చని అంచనా. దేశీయ కంపెనీలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వృద్ధి అంచనాల విషయంలో అప్రమత్తత పాటించడం ఇందుకు నేపథ్యం. రూపాయి మరింత క్షీణిస్తే ఐటీ షేర్లలో అపుడపుడు కాస్త ఉత్సాహం కనిపించొచ్చు. బుధవారం ఎంఫసిస్, గురువారం న్యూజెన్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఫలితాలున్నాయి.ఇటీవలి ధరల పెంపు నేపథ్యంలో సిమెంటు షేర్లు ఒత్తిడిలో కొనసాగొచ్చు. సోమవారం వెలువడే అల్ట్రాటెక్ సిమెంట్ ఫలితాలపై దృష్టి పడొచ్చు. పెట్రోలియం కోక్ ధరల వల్ల వ్యయాలు అధికంగానే ఉండొచ్చు. అసెంబ్లీ ఎన్నికలు, కార్మికుల కొరత, పెళ్లిళ్ల సీజను, దేశంలో చాలా ప్రాంతాల్లో వడగాల్పులు తదితరాల వల్ల గిరాకీ స్తబ్దుగా ఉండొచ్చు.ఫార్మా కంపెనీల షేర్లు ఒక శ్రేణికి లోబడి చలించవచ్చు. బలహీన మార్కెట్లో రక్షణాత్మక రంగంగా ఇది పనిచేయవచ్చు. భారత్‌కు చెందిన కంపెనీల దేశీయ విక్రయాలు బాగున్నా, కరెన్సీ బలహీనతల వల్ల ముడిపదార్థాల వ్యయాలు పెరగవచ్చు. నిఫ్టీ చమురు–గ్యాస్ సూచీ ప్రతికూలంగా కదలాడవచ్చు. పెరుగుతున్న చమురు ధరలు మదుపర్ల సెంటిమెంటును దెబ్బతీస్తున్నాయి. చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్ల ఎగువన ఉన్నంతకాలం సెంటిమెంటు ఒత్తిడిలో ఉండొచ్చు. లోహ కంపెనీ షేర్లు మార్కెట్‌తో పాటే కదలాడవచ్చు. మే 1న జిందాల్ స్టీల్ ఫలితాలు విడుదల కానున్నాయి. అదే తేదీ నుంచి వేదాంతా విభజన అమల్లోకి రావడంపైనా మదుపర్లు దృష్టి సారించొచ్చు. అయితే ఆ రోజు మార్కెట్లకు సెలవు కావడంతో తదుపరి వారం ఆ ప్రభావం పడొచ్చు. మార్కెట్‌తో పాటే వాహన కంపెనీలు ప్రతికూల ధోరణిలో కదలాడవచ్చు. జీఎస్‌టీ కోత వల్ల వచ్చిన గిరాకీని కాస్తా పెరుగుతున్న ముడి చమురు ధరల వల్ల పెట్రో ధరలు పెరుగుతాయన్న భయాలు తగ్గించే అవకాశం ఉందన్న అంచనాలున్నాయి. ఎఫ్ఎమ్‌సీజీ షేర్లలో పెద్దగా కదలికలు కనిపించకపోవచ్చు. మార్చి త్రైమాసిక ఫలితాలు, పశ్చిమాసియా పరిణామాలను బట్టి సంకేతాలు అందుకోవచ్చు. ఎటర్నల్, హిందుస్థాన్ యునిలీవర్ ఈ వారం ఫలితాలను వెల్లడించనున్నాయి.ఎటువంటి వార్తలూ లేనందున టెలికాం కంపెనీల షేర్లు ఒక శ్రేణికి లోబడి కదలాడవచ్చు. టెలికామ్ సూచీ 3,170పైకి వెళితే 3,300 దిశగా వెళ్లొచ్చు. 2,670 కిందకొస్తే 2,500 స్థాయికి తగ్గొచ్చు.యంత్రపరికరాల షేర్లు ఒక శ్రేణిలోనే ట్రేడవవచ్చు. కొన్ని వారాలుగా లాభాలను పొందుతున్న నేపథ్యంలో విక్రయాల ఒత్తిళ్లకూ అవకాశం ఉంది. ఇరాన్ యుద్ధం కారణంగా ఈ కంపెనీలపై వ్యయ భారం పడొచ్చు. బ్యాంకింగ్ షేర్లు విక్రయాల ఒత్తిడికి గురికావొచ్చు. ముడి చమురు ధరలు, రూపాయి క్షీణత, ఆస్తుల నాణ్యత–రుణ వృద్ధి తగ్గే అవకాశాలుండడం వంటివి ఇందుకు కారణంగా నిలవవచ్చు. స్వల్పకాలంలో బ్యాంక్ నిఫ్టీ 55,800–57,000 మధ్య చలించొచ్చు.



## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.25 | ₹ 5.27 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 1,42,800 | ₹ 1,55,780 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 2,80,000

## క్లియర్ ట్రిప్‌లో ట్రైన్ టికెట్ బుకింగ్ సదుపాయం

ముంబయి: ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్ క్లియర్‌ట్రిప్ ట్రైన్ టికెట్ బుకింగ్ సేవల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో భాగంగా ఐఆర్‌సీటీసీతో జట్టు కట్టింది. ట్రైన్ టికెట్ బుకింగ్ సేవల్లో భాగంగా క్లియర్‌ట్రిప్ యూజర్లు సాధారణ, తత్కాల్ కోటా టికెట్లను బుక్ చేసుకోవచ్చని కంపెనీ తెలిపింది. ఇందులో రియల్‌టైమ్ సీట్ అందుబాటు, ఫేర్ వివరాలు, పీఎన్ఆర్ స్టేటస్ ట్రాకింగ్, బెర్త్ ప్రిఫరెన్స్, డిజిటల్ పేమెంట్స్ వంటి సేవలు లభిస్తాయని తెలిపింది. ఏటా 80 కోట్ల మంది రిజర్వ్ టికెట్లపై ప్రయాణాలు సాగిస్తున్నారని, ఈ విభాగంలో ఏడాది చివరికల్లా మార్కెట్ వాటాను సాధిస్తామని క్లియర్‌ట్రిప్ బిజినెస్ ఆఫీసర్ మంజరి సింఘాల్ పేర్కొన్నారు.ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ మొబిక్విక్‌కు ఆర్‌బీఐ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ లైసెన్స్ జారీ చేసింది. దరఖాస్తు చేసిన నాలుగు నెలల్లోనే ఆర్‌బీఐ నుంచి ఆమోదం పొందడం సంతోషంగా ఉందని మొబిక్విక్ ఓ ప్రకటనలో తెలిపింది. ఎన్‌బీఎఫ్‌సీ లైసెన్స్ పొందిన నేపథ్యంలో మొబిక్విక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట అనుబంధ విభాగాన్ని మొబిక్విక్ లాంచ్ చేయనుంది. ఈ లైసెన్స్ పొందడం ద్వారా రుణాలు, ఇతర క్రెడిట్ ఉత్పత్తులను లాంచ్ చేయడానికి మొబిక్విక్‌కు వీలు కలగుతుంది.

# ఖర్గ్ నిండుతోంది

## రంగంలోకి 'డెడ్ ట్యాంకర్'!

### • అమెరికా దిగ్బంధనానికి ఇరాన్ నిలుస్తుందా..?



టెహ్రాన్:ఇరాన్–అమెరికా పైకి భీకర ప్రకటనలు చేస్తున్నా.. రెండూ యుద్ధం నుంచి ఎప్పుడెప్పుడు బయటపడాలా అని చూస్తున్నాయి. ఈ క్రమంలో చర్చలకు వచ్చినట్టే వచ్చి, పట్టుదల ప్రదర్శిస్తున్నాయి. శాంతి ఒప్పందం కుదిరేదాకా ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని ఉపసంహరించుకోబోమని అమెరికా చెబుతుండగా.. దాన్ని తొలగించే వరకూ చర్చలు జరపబోమని ఇరాన్ తేల్చిచెప్పింది. అమెరికా దిగ్బంధనంతో ఇరాన్ చమురు ఎగుమతులకు అత్యంత కీలకమైన ఖర్గ్ ద్వీపం చమురు నిల్వలతో నిండిపోతోంది..! దాంతో ఇరాన్ చమురు నిల్వకు ఇతర మార్గాలను అన్వేషిస్తోంది

**చమురు ఉత్పత్తి ఆపితే మొదటికే మోసం..**

అమెరికా ఆంక్షలు, దిగ్బంధనంతో ఇరాన్ చమురు ఎగుమతులు ఆగిపోయాయి. ఎగుమతులు లేవు కదా అని.. చమురు ఉత్పత్తి కూడా నిలిపివేయలేని పరిస్థితి. ఉత్పత్తి ఆపితే.. చమురుబావిలో పీడన సమస్య ఏర్పడుతుంది. దాంతో కింద ఉన్న నీరుపైకి ఉబికి వచ్చి, చమురు ఉన్న శిలల్లోకి చొచ్చుకుపోతుంది. దాంతో వెలికితీసినప్పుడు వచ్చే ఆయిల్ పరిమాణం తగ్గిపోతుంది. ఒకవేళ చమురు బావిని మూసి.. కొంతకాలం తర్వాత మళ్లీ తవ్వడం ప్రారంభిస్తే నీరే వస్తుంది. ఇవన్నీ చమురు బావుల జీవితకాల ఉత్పాదకతపై ప్రభావం చూపిస్తాయి. కొన్ని అయితే పూర్తిగా వినియోగానికి రాకుండా పోవచ్చు.పర్షియన్ గల్ఫ్‌లో ఖర్గ్ ఒక చిన్న ద్వీపం ఇరాన్ తీరానికి 25–30 కి.మీ దూరంలో ఉండే ఇది.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకం. ఇరాన్ తమ చమురు ఎగుమతుల్లో 90 శాతం ఇక్కడి నుంచే నిర్వహిస్తోంది. అది 30 మిలియన్ బ్యారెళ్ల చమురును నిల్వ చేయగలుగుతుంది. ఇప్పుడు వెలికితీస్తోన్న చమురుతో.. ఇక నిల్వచేసే సామర్థ్యాన్ని కోల్పోతోంది. ఖర్గ్ ఐలాండ్‌లో నిల్వ సామర్థ్యం ప్రస్తుతం 13 మిలియన్ బ్యారెళ్లకు మాత్రమే చోటు ఉంది. రోజుకు ఉత్పత్తి చేసే సామర్థ్యమేమో 1 మిలియన్ బ్యారెళ్ల వరకు ఉంది. అంటే రెండువారాల్లోగా టెహ్రాన్‌కు వేరే నిల్వ కేంద్రం తప్పక కావాలి.

**'డెడ్ ట్యాంకర్' మళ్లీ అందుబాటులోకి..**

ఈ నేపథ్యంలో 30 ఏళ్ల క్రితం పక్కనపెట్టేసిన నషా ట్యాంకర్ (డెడ్ ట్యాంకర్)ను మళ్లీ అందుబాటులోకి తీసుకువస్తోంది. ఏప్రిల్ 16 నుంచి ఖర్గ్ నుంచి మూడు ట్యాంకర్లలోకి 5 మిలియన్ బ్యారెళ్ల చమురును లోడ్ చేసినట్టుగా ఉపగ్రహ చిత్రాలను బట్టి మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ లెక్కలన్ని చూస్తుంటే.. ఇరాన్ ఓడరేవులు లక్ష్యంగా అమెరికా చేస్తోన్న దిగ్బంధనం ఎఫెక్ట్ భారీస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. "కొన్ని రోజుల్లోనే ఖర్గ్ ద్వీపం చమురు స్టోరేజీ ట్యాంకులు నిండిపోతాయి. కీలకమైన ఇరాన్ చమురు బావులు మూతపడక తప్పదు. దీంతో ఆ దేశ ప్రధాన ఆదాయానికి గండి పడనుంది" అని ఇటీవల యూఎస్ ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దిగ్బంధనం కేవలం మిలిటరీ వ్యూహం మాత్రమే కాదని.. ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీసే చర్య అని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. పక్కన పెట్టిన ట్యాంకర్‌ను తిరిగి తీసుకువస్తుందంటే.. ఇరాన్ ఇంకా కొంతకాలం వేచి చూసే ఉద్దేశంలోనే ఉందని విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా ఒత్తిడి ఇలాగే కొనసాగితే.. ఏ మార్గాన్ని ఎంచుకుంటుందో చూడాలి..!

## ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజముద్ర

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలో విలీనమవ్వడానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో రాజ్యసభలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఈ విలీనంతో బీజేపీ సంఖ్యాబలం 113కి పెరిగింది. ఆప్ సభ్యుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఆప్ నుంచి రాఘవ్ చద్దా, సాందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలివాల్ సహా ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలోకి ఫిరాయించారు. వీరి విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ ఆమోదం తెలపడంతో వారంతా బీజేపీ సభ్యులయ్యారు. విలీనం తర్వాత తమను బీజేపీ ఎంపీలుగానే పరిగణించాలని కోరుతూ ఈ ఏడుగురూ రాజ్యసభ ఛైర్మన్‌కు వినతి పత్రం సమర్పించారు. దానికి తాజాగా ఆమోదం లభించింది. కాగా, తమ పార్టీ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలను సస్పెండ్ చేయాలని కోరుతూ ఆప్ ఆదివారం రాజ్యసభ ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించింది. కేంద్ర సంస్థలను ఉపయోగించి తమ నాయకులను ఒత్తిడి చేసి బీజేపీలోకి చేర్చుకున్నారని ఆరోపించింది. ఈ అంశంపై చట్టపరమైన పోరాటం కూడా కొనసాగుతుందని తెలిపింది. ఆ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు ఇటీవల బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఆ విలీన ప్రక్రియను సోమవారం రాజ్యసభ ఛైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారు. దీంతో రాజ్యసభ వెబ్‌సైట్ ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీల సంఖ్య 10 నుంచి మూడుకు పడిపోయింది. ఇక బీజేపీ సంఖ్య 106 నుంచి 113కు చేరింది. ఇక రాజ్యసభలో ఎన్డీఏ బలం ఇప్పుడు 141 నుంచి 148కి పెరిగింది. దీంతో రాజ్యసభలో మెజారిటీ మార్క్ అయిన 123 సంఖ్యకు బీజేపీ చేరువు అవుతున్నట్లు తెలుస్తోంది. బీజేపీలో చేరినట్లు ఆమ్ ఆద్మీ పార్టీలు సమర్పించిన విలీన లేఖపై రాజ్యసభ ఛైర్మెన్ రాధాకృష్ణన్ న్యాయపరమైన అభిప్రాయాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏడుగురు ఆప్ ఎంపీలు ఆ లేఖపై సంతకం చేశారు. అయితే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీల సంఖ్యలో 2/3 మెజారిటీ ఉన్నది.

## పరస్పరం విడిపోయాక అత్యాచార కేసులు కుదరవు

### తేల్చిచెప్పిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి):సహజీవనం తర్వాత అత్యాచారం కేసులు పెట్టడం సరికాదని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. బ్రేక్–అప్ తర్వాత లైంగిక దాడి ఆరోపణలు వర్తించవని పేర్కొంది. పరస్పర అంగీకారంతో కూడిన సంబంధం నేరం కిందకు రాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. పెళ్లి చేసుకోలేదని కక్షపూరితంగా కేసులు పెట్టడం సరికాదని ధర్మాసనం సూచించింది. తప్పుడు వాగ్దానం, విఫలమైన వాగ్దానాల మధ్య తేడాను గుర్తించాలని కేసు విచారణ సందర్భంగా పిటిషనర్‌కు తెలిపింది. ఈ మేరకు మహారాష్ట్ర న్యాయవాదిపై నమోదైన అత్యాచారం కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇద్దరి వ్యక్తుల బంధంలో ప్రారంభం నుంచీ మోసపూరిత ఉద్దేశం ఉంటేనే నేరం కిందకు వస్తుందని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.

## శత్రు దుర్భేద్యం హిల్టన్

వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్ కరెస్పాండెంట్ల సంఘం విందుకు వేదికైన హిల్టన్ హోటల్‌లో కాల్పుల ఘటన అమెరికాలో అగ్ర నేతల భద్రతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. అమెరికా అధ్యక్షుడి భద్రతను పర్యవేక్షించే సీక్రెట్ సర్వీసు ఏజెంట్లతోపాటు పోలీసులు వందల సంఖ్యలో మోహరించినా ట్రంప్ విందు సమావేశం వద్దకు ఒక వ్యక్తి తుపాకులు, కత్తులతో ఎలా రాగలిగాడన్నది మిస్టరీగా ఉంది. రక్షణ ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేదని సీక్రెట్ సర్వీసు ఏజెంట్లు చెబుతున్నప్పటికీ.. ప్రపంచంలోనే అత్యంత కట్టుదిట్టమైనదిగా భావించే భద్రతా యంత్రాంగంలోనూ లొసుగులు ఉన్నాయని ఈ ఉదంతం స్పష్టం చేస్తోంది.

**నిరసనలకు వేదికగా..**

వైట్‌హౌస్ కరెస్పాండెంట్స్ అసోసియేషన్ విందు ఎన్నో ఏళ్లుగా హిల్టన్ హోటల్‌లోనే జరుగుతోంది. ఆ సందర్భాల్లోనూ హోటల్‌లోకి సాధారణ అతిథులను అనుమతిస్తుంటారు. భద్రతను చాలావరకూ బాల్‌రూమ్‌కే పరిమితం చేస్తుంటారు. హోటల్ మొత్తంపై దృష్టి పెట్టరు. అయితే ఈ విందుతో సంబంధంలేని సాధారణ అతిథులను పెద్దగా తనిఖీ చేయడంలేదన్న విమర్శలూ ఉన్నాయి. గతంలో ఇలాంటి కార్యక్రమాల సమయంలో నిరసనకారులు హోటల్ లాబీలు, ఇతర ప్రదేశాల వేదికగా అలజడులు సృష్టించారు. బ్యానర్లను ప్రదర్శించడం వంటివి చేశారు. వారిని భద్రతా సిబ్బంది అక్కడి నుంచి తరలించాల్సి వచ్చింది.

**లోపం లేదు..**

విందు కార్యక్రమానికి హాజరైన ట్రంప్‌నకు బహుళ అంచెల భద్రతను కల్పించామని సీక్రెట్ సర్వీసు అధికారులు చెబుతున్నారు. నిందితుడు కోల్ టొమాస్ అలెన్.. వెలుపలి భద్రతా వలయాన్ని కొంతమేర దాటినట్లు పేర్కొంటున్నారు. అతడు అదే హోటల్‌లో బస చేశాడని, అందువల్లే ఆయుధాలతో అక్కడికి చేరుకోగలిగాడని అనుమానిస్తున్నారు. నిందితుడివద్ద ఆ సమయంలో ఒక షాట్‌గన్, హ్యాండ్‌గన్, కొన్ని కత్తులు ఉన్నట్లు వారు తెలిపారు. మొత్తంమీద తమ బహుళ అంచెల భద్రతా వలయం నిర్దేశిత రీతిలోనే పనిచేసిందని చెబుతున్నారు. వారి వాదన ప్రకారం..

**బాహ్య వలయం: హోటల్ చుట్టుపక్కల**

స్థానిక కాలమానం ప్రకారం.. రాత్రి 8 గంటలకు ట్రంప్ విందు మొదలైంది. మధ్యాహ్నం 2 గంటల నుంచే సామాన్య ప్రజలకు హోటల్‌ను మూసేశారు. ఇరాన్‌పై యుద్ధాన్ని నిరసిస్తూ హోటల్ వెలుపల పదుల సంఖ్యల నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతకుముందు హోటల్ అతిథులు, వైట్‌హౌస్ కరెస్పాండెంట్ల సంఘం పత్రాలు ఉన్న వారిని లోపలికి అనుమతించారు. విందుకు వేదికైన హోటల్ బాల్‌రూమ్‌కు చేరుకునేలోపు ఆహ్వానితులను సీక్రెట్ సర్వీసు, ట్రాన్స్‌పోర్టేషన్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, ఇతర సాధనాల ద్వారా అనేక తనిఖీలకు గురి చేశారు. అధ్యక్షుడు వేదిక వద్దకు వెళ్లాక నిబంధనల ప్రకారం లోపలికి ఎవరినీ అనుమతించలేదు. ఈ నేపథ్యంలో మెటల్ డిటెక్టర్లను భద్రతా అధికారులు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. సరిగ్గా అప్పుడే నిందితుడు కోల్ అక్కడికి పరిగెత్తుకుంటూ వచ్చాడు. భద్రతా అధికారులను దాటి వెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో నిర్దేశిత రీతిలోనే తమ భద్రతా వ్యవస్థ పని చేసిందని సీక్రెట్ సర్వీస్ డైరెక్టర్ సియాన్ కుర్రన్ తెలిపారు.

**రెండో వలయం: బాల్ రూమ్**

విందుకు వేదికైన బాల్‌రూమ్‌లో అదనపు భద్రతను కల్పించారు. అధ్యక్షుడు, ఇతర వీవీఐపీల చుట్టూ ఒక వలయాన్ని ఏర్పాటు చేశారు. వేదికకు, ఇతర అతిథులు కూర్చున్న చోటుకు మధ్య ఒక బఫర్ జోన్‌ను ఏర్పాటు చేశారు. ట్రంప్ ముందున్న టేబుల్ కింద రక్షణ కవచాలను దాచి ఉంచారు. వేదిక ముందు తమకు కేటాయించిన చోట్ల సీక్రెట్ సర్వీసు ఏజెంట్లు మోహరించి ఉన్నారు. దాడులను తిప్పికొట్టడానికి శక్తిమంతమైన ఆయుధాలు ధరించిన కౌంటర్ అసాల్ట్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. మిగతా వీఐపీలకు సంబంధించిన భద్రతా సిబ్బందీ అక్కడే ఉన్నారు.



**అధ్యక్షుడి రక్షణ కోసం మార్పులు..**

అమెరికా అధ్యక్షుడికి సంబంధించిన అనేక కార్యక్రమాలు హిల్టన్ హోటల్‌లో జరుగుతుంటాయి. భారీగా సెలబ్రిటీ కార్యక్రమాలకూ ఇది వేదికవుతుంటుంది. 1981 మార్చి 30న నాటి అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్‌పై ఇక్కడే హత్యాయత్నం జరిగినా.. దీని ఆదరణ ఏ మాత్రం తగ్గలేదు. అయితే నాటి ఉదంతం తర్వాత హోటల్‌లో భద్రతా వ్యవస్థను సమూలంగా మార్చారు. అధ్యక్షుడి వాహనమైన లిమోను భద్రంగా ఉంచేలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన గ్యారేజీని సిద్ధం చేశారు. అక్కడి నుంచి ప్రత్యేక లిఫ్ట్, మెట్ల మార్గం వరకూ వెళ్లగలిగేలా మార్పులు చేశారు. ఈ మార్గంలో అధ్యక్షుడి వ్యక్తిగత అవసరాల కోసం ప్రత్యేకించిన భద్రమైన గదికి చేరుకోవచ్చు.

**నాడు రొనాల్డ్ రీగన్.. నేడు ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన వాషింగ్టన్‌లోని హిల్టన్ హోటల్‌లోనే గతంలోనూ అమెరికా మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్‌పై (1980–1984) హత్యాయత్నం జరిగింది. ఆ ఘటన జరిగిన దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిపైనా అటువంటి భయానక దాడి చోటుచేసుకోవడం గమనార్హం. 1981 మార్చి 30న ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి నాటి అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ హిల్టన్ హోటల్‌కు వచ్చారు. అదే సమయంలో దానిలోకి చొరబడిన జాన్ హింక్లీ జూనియర్ అనే వ్యక్తి సెకన్ల వ్యవధిలో రొనాల్డ్ రీగన్‌పై ఆరు సార్లు కాల్పులు జరిపాడు. ఒక తూటా ఛాతీలోకి దూసుకుపోవడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఆయనతో పాటు ఉన్న నాటి ప్రెస్ సెక్రటరీ జేమ్స్ బ్రాడీ, మరో ముగ్గురు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. అధ్యక్షుడిని సీక్రెట్ సర్వీస్ అధికారులు వెంటనే జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించడంతో ప్రాణాలతో బయటపడ్డారు. నిందితుడు జాన్ హింక్లీ జూనియర్‌ను ఘటనా స్థలంలోనే అరెస్టు చేశారు. దర్యాప్తు అనంతరం మానసిక అనారోగ్యం కారణంగా కాల్పులు జరిపినట్లు గుర్తించి అతడిని విడుదల చేశారు. ఆ ఘటన జరిగిన నాటి నుంచి స్థానికులు హిల్టన్ హోటల్‌ను 'హింక్లీ హిల్టన్' హోటల్ అని పిలుస్తారు.

**అధ్యక్షుడికి కంటికి రెప్పలా..**

అమెరికా అధ్యక్షుడు, ఆయన కుటుంబం భద్రతను సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు పర్యవేక్షిస్తారు. అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌వద్ద, అధ్యక్షుడి పర్యటనల సమయంలో వీరు కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటారు. అమెరికా సీక్రెట్ సర్వీస్‌లో దాదాపు 8వేల మంది సిబ్బంది ఉంటారు. వీరిలో 3,600 మంది నిత్యం భద్రతా కార్యకలాపాల్లో ఉంటారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, వారి కుటుంబాలు, విదేశాల నుంచి వచ్చే ప్రభుత్వాధినేతలు, ఎన్నికల్లో పోటీ చేసే అధ్యక్ష, ఉపాధ్యక్ష అభ్యర్థులు.. వీరందరికీ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు భద్రత కల్పిస్తుంటారు. అమెరికా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడి భద్రత కోసం దాదాపు 300 మంది ఏజెంట్లు నిత్యం పని చేస్తుంటారు.





# నిలువ నీడలేక... మండుటెండలో ప్రయాణికులు



## 37 గ్రామాలకు కేంద్రం... బస్టాండ్ లేక కనీస సదుపాయం కరువు

- ఎండలో గంటల తరబడి వేచి చూసే ప్రజలు
- రోడ్డుపైనే బస్సులు... ట్రాఫిక్ సమస్యలు తీవ్రం
- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న స్థానికులు

**వలిగొండ, ఏప్రిల్ 27 (జనం సాక్షి):**
వలిగొండ మండల కేంద్రంలో బస్టాండ్ సౌకర్యాల లేమి తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. 37 గ్రామపంచాయతీలతో అతిపెద్ద మండలంగా పేరున్నప్పటికీ, ఇక్కడ ప్రయాణికులకు కనీస నీడ సదుపాయం కూడా లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజూ మండల కేంద్రానికి చేరుకునే ప్రజలు జిల్లా కేంద్రాలు, సమీప పట్టణాలకు వెళ్లేందుకు ఎండలోనే బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.
ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఎండ వేడిని తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అస్వస్థతకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరైన బస్టాండ్ లేకపోవడంతో బస్సులు రోడ్డుపైనే ఆగాల్సి వస్తోంది. దీంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమై, ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఎండలో నిలబడలేక ప్రయాణికులు సమీప దుకాణాల ముందు ఆశ్రయం తీసుకుంటే, వ్యాపారులకు అంతరాయం కలుగుతుందని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజలు ఎక్కడ నిలబడాలో తెలియక మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం, మరోవైపు సదుపాయాల లేమి కారణంగా ప్రయాణికులు తీవ్రంగా ఇరుక్కుపోయిన పరిస్థితి నెలకొంది.
ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించి వలిగొండలో శాశ్వత బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, కనీసం తాత్కాలిక షెల్టర్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను దోచుకున్నారు : సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** రైతుకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఎలగందుల, ఆసిఫ్ నగర్ వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రైతులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యానికి తప్ప, తాలు పేరు మీద అనేక ఇబ్బందులకు గురిచేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని తెలిపారు. టార్పాలిన్లు కాని, కాంటలు కాని ధాన్యం ట్రాన్స్ పోర్ట్ సమస్య ఏది ఉండకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమాలలో డిపిఎం సుధారాణి, ఎపిఎం బువన్ చంద్ర, ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజయ్య, పంజాల స్వామి గౌడ్, ఉప సర్పంచ్ గసికంటి కుమార్, అరె మల్లేశం, గుండ మల్లేశం, కాడె ప్రశాంత్, ఆసిఫ్ నగర్ సర్పంచ్ ఆంజనేయులు, ఓరుగంటి చంద్రయ్య, దుర్గం అంజయ్య, దావ ప్రభాకర్, దుర్గం పరశురాం, సిసిలు కరుణాకర్, ప్రియదర్శిని, రైతులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై ట్రావెలర్ బస్సు దగ్ధం

- మంటల్లో పూర్తిగా కాలిపోయిన వాహనం
- ప్రయాణికులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం

**వెల్దుర్తి, ఏప్రిల్ 27 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా మాసాయిపేట సమీప జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక ప్రైవేట్ ట్రావెలర్ బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఉదయం సుమారు 5 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ ట్రావెలర్ బస్సును రిపేర్ పనుల కోసం మెదక్‌కు తీసుకు వచ్చి, మరమ్మతులు పూర్తయిన అనంతరం తిరుగు ప్రయాణంలో ఉండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు వ్యాపించి బస్సును పూర్తిగా కబళించాయి. ఘటన సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సీఐ తెలిపారు. ప్రమాదం కారణంగా కొంతసేపు జాతీయ రహదారిపై రాకపోకలు అంతరాయం కలిగాయి.

## రైతు సాయం రాక మహిళా రైతుల ఆవేదన

- ఆరు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఆర్థిక సహాయం
- ఖాతాల్లో జమ కావడం లేదని ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి



**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 27 (జనం సాక్షి):**
సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలానికి చెందిన మహిళా రైతులు రైతు సాయం అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వం అందిస్తున్న రైతు సాయం డబ్బులు తమ ఖాతాల్లో జమ కావడం లేదని పేర్కొన్నా రు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మహిళా రైతులు నేరుగా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. గత ప్రభుత్వ కాలంలో రైతు సాయం సకాలంలో అందేదని, అయితే ప్రస్తుతం రెండు సంవత్సరాలుగా కూడా డబ్బులు ఖాతాల్లో జమ కావడం లేదని తెలిపారు. రైతు సాయం అందక వ్యవసాయ పనులు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళా రైతులు పేర్కొన్నారు. తమ సమస్యను పరిష్కరించి రైతు సాయం డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మహిళా రైతుల సమస్యపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, సమస్యను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు సాయం సకాలంలో అందేలా చూడాలని మహిళా రైతులు మరోసారి విజ్ఞప్తి చేశారు.

## రహదారులపై ఆటంకాలు.. రాకపోకలకు ఇబ్బందులు

**హైడ్రా ప్రజావాణికి 43 ఫిర్యాదులు**



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (జనం సాక్షి):** రహదారుల ఆక్రమణలతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు సోమవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గేటెడ్ కమ్యూనిటీలు కాకపోయినా గేట్లు పెట్టి, రహదారులకు అడ్డంగా ప్రహరీలు నిర్మించి రాకపోకలకు అంతరాయం కల్పిస్తున్నారని పలువురు ఫిర్యాదులో పేర్కొన్నారు. కీసర మండలం, కాప్రా మున్సిపాలిటీలోని ఓవర్‌సీస్ బ్యాంకు కాలనీ.. వాస్తవానికి గేటెడ్ కమ్యూనిటీ కాదని.. అయినప్పటికీ నాలుగు కాలనీలకు దారి లేకుండా అడ్డంగా ఫెన్సింగ్ వేయడం, గేట్లు పెట్టడం చేశారని శ్రీ పద్మారావు నగర్ కాలనీ ప్రతినిధులు ఫిర్యాదుచేశారు. కుత్బుల్లాపూర్ మండలం సురారం విలేజ్ సిద్ధి వినాయకనగర్‌లోని 30 ఫీట్ల రహదారిని కబ్జా చేసేయడంతో నర్సాపూర్ మెయిన్ రోడ్డుకు అనుసంధానం చేసే దారి లేకుండా పోయిందని అక్కడి నివాసితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. నాచారంలోని సర్వే నంబరు 157, 162లో గల లే ఔట్‌లో 416 గజాలున్నా ప్లాట్‌ను పక్కనే ఉన్న రోడ్డును ఆక్రమించి 639 గజాలు చేసుకుని మల్గీలు నిర్మించి అద్దెలకు ఇచ్చుకున్నారని.. రహదారిని కాపాడాలని అక్కడి నివాసితులు కోరారు. జీడిమెట్ల డివిజన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ కాలనీ పేరిట 1984లో లే ఔట్ వేయగా.. 11 వేల గజాల స్థలాన్ని పార్కుకోసం, ప్రజావసరాలకు కేటయించారు. ఇప్పుడా స్థలం కబ్జాకు గురౌతోందని కాలనీ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో పిర్యాదు చేశారు. షేక్‌పేట్ మండలం, రోడ్ నెం.2లోని సర్వే నెం.129/11 పరిధిలోని దాదాపు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలుజరుపుతున్నారని అక్కడి స్థానికులు ఫిర్యాదు చేశారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 43 ఫిర్యాదులందాయి. వీటిని హైడ్రా అదనపు సంచాలకులు శ్రీ వర్ల పాపయ్య గారు పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోకండి

**బొంరాస్ పేట, ఏప్రిల్ 27 (జనం సాక్షి):**
రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యం విక్రయించాలని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి, కొత్తూరు గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్ తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శంకర్ రాథోడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ జయకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, ఏపీఎం, ఆయా గ్రామాల సర్పంచులు, సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతపై అవగాహనకు షీ టీమ్స్ కృషి

- 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కార్యక్రమాలు
- వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచన
- మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 27 (జనం సాక్షి):** మహిళా భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు కరీంనగర్ షీ టీమ్స్ చురుకుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లాలో పలు ప్రాంతాల్లో అవగాహన సదస్సులు చేపట్టారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాలు మహిళల రక్షణ, హక్కులు, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా సాగాయి. నగరంలోని కళాభారతి ఆడిటోరియం, టీఎన్జీఓ ఫంక్షన్ హాల్‌తో పాటు జమ్మికుంటలో ఈ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ప్రతినిధులు అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులకు 'జెండర్ సెన్సిటైజేషన్'పై వివరంగా తెలియజేశారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించారు. వేధింపులకు గురైన మహిళలు, యువతులు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఆకతాయిల వేధింపులను సహించకుండా వెంటనే షీ టీమ్స్‌ను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు.
కార్యక్రమాల్లో ఎస్సై డి. మనీషా, పీసీ అరుణ పాల్గొనగా, జమ్మికుంటలో కానిస్టేబుల్ విజయ మహిళా సంఘాలకు దిశానిర్దేశం చేశారు. ఈ అవగాహన కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భద్రతపై స్పష్టతను కల్పిస్తున్నాయని అధికారులు తెలిపారు.

## గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో నాగపాము

**ఎస్సైకి తప్పిన ప్రమాదం**



**గన్నేరువరం, ఏప్రిల్ 27 (జనంసాక్షి):**
గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో సోమవారం నాగుపాము కలకలం రేపింది. ఎస్సై నరేందర్ రెడ్డి ఆఫీస్‌లోకి కిటికీ ద్వారా నాగుపాము ప్రవేశించడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జర్నలిస్టు బుర్ర రాజ్ కోటి అప్రమత్తం చేసి చెప్పడంతో ఎస్సై వెంటనే బయటకు దూకి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అనంతరం స్థానికులు పామును హతమార్చారు. శాశ్వత భవనం లేకపోవడం, సరైన వసతులు లేకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పోలీసులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి);** అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలియజేశారు. సోమవారం నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జీఓ కు అనుగుణంగా నియమ, నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.
అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీపీఆర్ఓ ఏడుకొండలు, సీపీఓ శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు దండి సంతోష్ కుమార్, సయ్యద్ లాయక్ పాషా, హింగే శ్రీనివాస్, టీవీ నారాయణ, సయ్యద్ ఆసిఫ్ అలీ సదత్, దాసరి దేవేందర్, కాంబోజు ముత్తయ్య, ఏదుల తిరుపతి, మ్యాన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నిర్మాణానికి నిధులు కేటాయించండి

**జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ జగిత్యాలలో కార్యాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ డిసిసి అధ్యక్షులు నందయ్య కోరారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి జిల్లా లో కార్యాలయం ఏర్పాటు కు ఏర్పాట్లు జరుగుతున్నాయని, స్థలం ఎంపిక కాగానే కార్యాలయం నిర్మాణానికి అవసరం అయ్యే నిధులు కేటాయించి, పార్టీ కార్యాలయం నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని, తొందరలోనే జగిత్యాలలో కార్యాలయం ఏర్పాటుకు అవసరం అయ్యే నిధులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు గాజెంగి. నందయ్య, పీసీసీ సెక్రటరీ బండ. శంకర్,పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గుంటి. జగదీశ్వర్, పీసీసీ సేవాదళ్ సెక్రటరీ ముకేశ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు

## 21 ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలు సిద్ధం

**జీపీఎస్‌తో పర్యవేక్షణ... వేగవంతమైన స్పందనకు చర్యలు**

- ప్రతి డివిజన్‌లో వాహనాల ఏర్పాటు
- ట్రాన్స్‌ఫార్మర్ లోపాలకు తక్షణ పరిష్కారం



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 27 (జనం సాక్షి):** రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా టిఎస్ఎన్‌పీడీసీఎల్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులు, మార్పిడి పనులను వేగవంతం చేయడానికి సర్కిల్ పరిధిలో 21 డిపార్టుమెంట్ వాహనాలను సిద్ధంగా ఉంచినట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ తెలిపారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ సదుపాయం కల్పించడం ద్వారా వాటి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రతి డివిజన్, సబ్‌డివిజన్‌లో ఈ వాహనాలను అందుబాటులో ఉంచి, ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్న వెంటనే స్పందించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు.
ట్రాన్స్‌ఫార్మర్ లోపాలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందితే, డిపార్టుమెంట్ వాహనాల ద్వారానే 100 శాతం తరలింపు చేపట్టి, మరమ్మత్తులు లేదా ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్‌లో విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ఈ వాహనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రైతులు విద్యుత్ సమస్యలు ఎదురైన వెంటనే సమీప విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లు లేదా విద్యుత్ పరికరాలను స్వయంగా తాకకుండా జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలపై 1912 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేసి రైతుల విశ్వాసాన్ని నిలబెట్టాలని ఎస్ఈ ఆర్. రవీందర్ పిలుపునిచ్చారు.

# ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం

- ప్రజల్లో ఉనికి కాపాడుకోవడానికి కౌశిక్ రెడ్డి కొత్త నాటకాలు
- గత ప్రభుత్వం ఇచ్చిందన్న బండి సంజయ్ అప్పుడు ఎందుకు మాట్లాడలేదు
- డంప్ యార్డ్‌కు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కి తేడా తెలుసుకోండి
- డంప్ యార్డ్ హుజురాబాద్‌లో పెడతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ చెప్పలేదు : ఇంచార్జి వొడితల ప్రణవ్



**హుజురాబాద్, ఏప్రిల్ 27 (జనం సాక్షి ) :**
హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానమని, రాజకీయం కోసం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న కుటిల రాజకీయం ప్రజల్లోకి తీసుకెళ్తామని, డంప్ యార్డ్ పెడతామని ఎక్కడా చెప్పలేదని, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్,డంప్ యార్డ్‌కు తేడా తెలుసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో నియోజకవర్గ పరిధిలోనీ 5 మండలాలు రెండు పట్టణాలకు కలిపి 58,44,500/- విలువ చేసే 181 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కష్ట కాలంలో మాకు అండగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ డంప్ యార్డ్ గురించి,వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ గురించి తెలియకుండా మాట్లాడుతున్నారని,అస్సలు ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం ఎలాంటి ముందుకు వెళ్లకున్న ఏదో జరుగుతుందని ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని,గత ప్రభుత్వం(బిఆర్ఎస్)లో ఈ ప్రతిపాదన వచ్చిందని,బీజేపీ పార్టీ ఎంపీ ఈటెల రాజేందర్,కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సజయ్ మాట్లాడారని అప్పుడు ఎమ్మెల్సీ గా ఉన్న కౌశిక్ రెడ్డి ఇది తెలిసి కూడా తన ఉనికిని కాపాడుకోవడానికి ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా చస్తా అని శవ రాజకీయాలు తప్ప ప్రజల బాగోగుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.

**కేంద్ర మంత్రి బండి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ప్రణవ్**
హుజురాబాద్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ గురించి మాట్లాడే ముందు కరీంనగర్ డంప్ యార్డ్ పై అక్కడి ప్రజలకు సమాధానం చెప్పాలని సూచించారు ప్రణవ్..అక్కడి ప్రజలు డంప్ యార్డ్ మాకు వద్దు అని చెప్పినా ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇక్కడికొచ్చి స్పీచ్లు ఇవ్వడం అతని విజ్ఞతకే వదిలేస్తున్నామని,కౌశిక్ రెడ్డి,బండి సంజయ్ వ్యాఖ్యలు ఒకేలాగా ఉన్నాయని ఇద్దరు దొందూదొందే అని అన్నారు..వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ వేరే చోటుకు తరలించేలా మంత్రులను సంబంధిత అధికారులను కలిశామని,దానికి అనుగుణంగా మున్సిపల్ పాలకపక్షం ప్లాంట్ వేరే చోటుకు మార్చాలని తీర్మానం చేశామని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీగా ప్రజలకు హాని చేసే పని చేయమని మరోసారి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని, హుజురాబాద్, జమ్మికుట కౌన్సిలర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులు, దేవస్థాన చైర్మన్లు, మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాల్లు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ, యువజన,బ్లాక్ కాంగ్రెస్,సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the general public that my client, Komatisalea Sathyana rayana, S/o. Komatisalea Narayana, R/o. H.No. 5-28-422, Saibaba Nagar, Near Hanuman Temple, Suraram, Quthbullapur, Medchal Malkajgiri District, is the sole and absolute owner of Plot No. 169/Part (East Part) admeasuring 117 Sq. Yards (97.81 Sq. Mtrs.), in Survey No. 30, Ramanagar Colony, Tirumala Enclave, situated at Gajularamaram Village, Quthbullapur Mandal, Medchal Malkajgiri District.

It is hereby informed that the original title document, i.e., Sale Deed Document No. 6807/2000 dated 06.09.2000, registered at SRO Medchal, has been lost/misplaced while travelling in an auto from Sangareddy to Patancheru.

If anybody finds the said document, they are requested to kindly return the same to the undersigned or to my client at the above address.

Any misuse of the said document by the finder or any other person shall attract criminal prosecution as per law.

Finder will be suitably rewarded.
Place: Hyderabad
Date: __________

**Sd/- G. RAMA GOUD,
B.A.LL.B.Advocate, H.No. 1-1-115,
Sree Nagar, Bhavani Mandir,
Sangareddy. Cell: 7815898352.**

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
28 ఏప్రిల్ 2026

# పిల్లలు చదువు, ఆటల్లో రాణించాలి

- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి);** పిల్లలు చదువు,ఆటల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 కార్యాచరణలో భాగంగా బాలల భద్రత,డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులకు ఆటల పరికరాలు, వాలీ బాల్ లు పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థుల నృత్యం ఆలోచింపజేసింది.అంగన్వాడీ కేంద్రానికి పిల్లల ఎందరు వస్తున్నారు, రోజు పోషకాహారం ఇస్తున్నారా కలెక్టర్ ఆరా తీశారు,షి టీమ్ నంబర్ 87126 56425, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, టెలీ మానస్ 14416 హెల్ప్ లైన్ పై వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలకు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు, ఆట పరికరాలు పంపిణీ చేశామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.ఆర్ బీ ఎస్ కే వాహనాలు ద్వారా పిల్లలను హాస్పిటల్ తీసుకువెళ్తారని వివరించారు. పిల్లలను దత్తత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేసుకోవాలని, పూర్తి వివరాలు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, దీంతో తాము అనుకున్న లక్ష్యం సులువుగా చేరుకుంటారని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు బానిస అయితే శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టపోతారని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,జిల్లా వైద్యాధికారి రజిత,తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు,ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,సర్పంచ్ గాదగోని సాగర్, సీడీపీఓ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



# విధుల్లో ఆరోగ్యం ముఖ్యం

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- ఎండాకాలంలో ట్రాఫిక్ సిబ్బంది రక్షణకు చలువ కళ్లద్దాల పంపిణీ

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చలువ కళ్లద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఎండాకాలంలో ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది ఎండ వేడిమి నుండి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వహించే సమయంలో వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చలువ కళ్లద్దాలను అందజేస్తున్నామని తెలిపారు.విధుల పరంగా గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఎండ వేడిమి ప్రభావం నుండి రక్షణ పొందేందుకు తరచుగా ఎక్కువగా నీళ్లు త్రాగాలని చెప్పారు.ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఆర్.ఐ.రమేష్, ఎస్.ఐ.హరిశేఖర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా..

- ఖైరతాబాద్ జోన్‌కు కొత్త కమిషనర్‌గా సంతోష్ బాధ్యతలు స్వీకరణ
- అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు హెచ్చరిక
- సమస్యల పరిష్కారంలో వేగం పెంచుతామన్న హామీ
- ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం



**ఖైరతాబాద్, ఏప్రిల్ 27 జనంసాక్షి :** ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని, అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు అందితే ఎవరినీ ఉపేక్షించబోమని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ భాదవత్ సంతోష్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన జిహెచ్ఎంసి ఖైరతాబాద్ జోన్‌కు నూతన జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2016 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సంతోష్ గతంలో జిహెచ్ఎంసిలో అదనపు కమిషనర్ (శానిటేషన్, హెల్త్)గా సేవలు అందించారు. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అనంతరం ఖైరతాబాద్ జోన్‌కు బదిలీపై వచ్చారు. ఇంతకుముందు ఇక్కడ జోనల్ కమిషనర్‌గా పనిచేసిన ప్రియాంక అల హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జోన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అక్రమ నిర్మాణా లపై ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

### ఉత్తర ప్రదేశ్ నోయిడాలో కార్మికులు చేస్తున్న

# పోరాటానికి అండగా నిలబడదాం

- ఐఎఫ్టీయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్




**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ఐఎఫ్టియు కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన ఎం శ్రీనివాస్. మాట్లాడుతూ.. జీతాలు చట్టబద్ధ హక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని పని స్థలాల్లో రక్షణ కల్పించాలని సామాజిక బాధ్యత లో భాగంగా ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కనీస వేతనం 30,000 ఇవ్వాలని వివిధ రూపాలలో అక్కడి కార్మికులు నిరసన ఆందోళనలు చేస్తున్నారని ప్రధానంగా ఉత్తర ప్రదేశ్ లోని ఉన్నటువంటి నోయిడా పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనలు చేస్తూన్న క్రమంలో అక్కడి ప్రభుత్వం కార్మికులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ఉద్యమాన్ని అణిచి వేయాలని చూస్తుందని అన్నారు. ఇప్పటికే దాదాపు 300 మంది నీ అక్రమంగా అరెస్టు చేసి వారిని నిర్బంధించారనీ ఉప కేసులు పెట్టారని ఆ కార్మికులను ఉగ్రవాదులుగా చిత్రకరించాలని చూస్తున్నారని దాన్ని ఐ ఎఫ్ టీ యు తీవ్రంగా ఖండిస్తుందన్నారు.అరెస్టు అయిన కార్మికులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో వివిధ రాష్ట్రాలలో దాన్ని అమలు చేయాలని చూస్తుందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆలోచన చేస్తుందని ఈ ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఈ రాష్ట్రంలో లేబర్ కోట్లను అమలు చేయలేమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఐ ఎఫ్ టీ యు డిమాండ్ చేస్తుంది. ఈ రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది కార్మికులకు కనీస వేతనాల జీవోలు ఇంతవరకు రాలేదని ఆ వేతనాల జీవోలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్న ఆర్టీసీ కార్మికులు మూడు రోజులు సమ్మె సందర్భంగా ఓ కార్మికుడు ఆత్మ బలిదానాన్ని చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలలో కొంత సానుకూలంగా సమ్మె ముగిసినప్పటికీ ఆర్టీసీ శాఖను ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారి జీతభత్యాలకు ప్రభుత్వం హామీ ప్రకారం రెండు పీఆర్సీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

“140 మే డే” ను నాలుగు లేబర్ కోర్టు రద్దుకై కార్మిక పోరాటాలను తీవ్రతరం చేయాలని పిలుపులో భాగంగా రాష్ట్రంలో మేడేను ఘనంగా జరపాలని మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం,ఎం దుర్గయ్య, జీ మల్లేశం,కే మొగిలి, బి కొమరయ్య, ఎస్ ప్రసాద్,ఎం కాంతయ్య. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పోరాడుదాం

- టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి పిలుపు



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తితో సింగరేణి పరిశ్రమను కాపాడుకుందాం అని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూనియన్ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు కలిసి అమరుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన గులాబీ జెండా ఎగరవేసి సబికులను ఉద్దేశించి ప్రసంగించారు. సింగరేణి సంస్థలో వారసత్వ ఉద్యోగాలు రద్దు చేసిన చంద్రబాబు బాటలోనే రేవంత్ రెడ్డి పయనిస్తున్నాడని ఆరోపించారు. ప్రతినెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహించి, అవినీతికి తావు లేకుండా నూరు శాతం కారుణ్య నియామకాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి మోసం చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. 13 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకుండా దాదాపు రెండువేల పైచిలుకు సింగరేణి కార్మికులను తీవ్ర మానసక క్షోభకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తపరిచారు. సింగరేణి సంస్థలో 2020 నాటికి కేవలం 20,000 మంది కార్మికులతో పనులు చేయించాలని నాటి ప్రభుత్వాలు కుట్రపూరితంగా నిర్ణయించాయి అని పేర్కొన్నారు. కెసిఆర్ దూరదృష్టితో కారుణ్య నియామకాల పేరిట 16,000 మందికి ఉద్యోగాలు ఇచ్చి సింగరేణి సంస్థను 40 వేల మంది కార్మికులతో కళకళలాడే లాగా చేశాడని పేర్కొన్నారు. కొత్త బొగ్గు బ్లాక్ ల సాధన, సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 58 వేల కోట్ల రూపాయల బకాయిలను సాధించడానికి,ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి ఐక్య పోరాటాలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, ఆర్జీవన్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శంకర్, కేంద్ర కమిటీ నాయకులు చల్లా రవీందర్ రెడ్డి, పోలాడి శ్రీనివాస రావు, ఎండి ఘని, సురేందర్, కళాధర్ రెడ్డి,ఏ గోపి, రొడ్డ సంపత్, పులిపాక శంకర్, మురళీకృష్ణ, నూతి రాజ్ కుమార్, గండు శ్రావణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

### అదనపు సీఈఓ వాసం వెంకటేశ్వర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 27(జనంసాక్షి) బీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వారం రోజుల్లోపు పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర అదనపు సీఈఓ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశించారు.సోమవారం మల్కాజిగిరి జోనల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ సంచిత్ గాంగ్వార్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ మ్యాపింగ్, బిఎల్‌వోల పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మల్కాజిగిరి జోనల్ పరిధిలో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని, బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. 2025 ఓటరు జాబితాలోని అర్హులైన వారందరినీ 2002 ఓటరు జాబితాతో అనుసంధానించాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సహాయం తీసుకోవాలని, రెసిడెన్షియల్ కాలనీ అధ్యక్షుల తో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్లందరూ ఈ మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించి, తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశం లో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, డెప్యూటీ కమిషనర్లు, తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.రి

# యజమానులు పాలిస్టర్ కూలి పెంచి, ఒప్పందం చేసుకోవాలి

- పవర్లూమ్ ఆసాముల సంఘం అధ్యక్షులు సిరిసిల్ల రవీందర్



**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 27 ( జనంసాక్షి) :** పాలిస్టర్ వస్త్రానికి సంబంధించిన పవర్ లూం ఆ సాములకు, కార్మికులకు, యజమానులు కూలి పెంచి ఇవ్వాలని పవర్లూమ్ ఆసాముల సంఘం అధ్యక్షులు సిరిసిల్ల రవీందర్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మూషం రమేష్ లు పాలిస్టర్ వస్త్రోత్పత్తి యజమానులను కోరారు. సిరిసిల్ల బి,వై, నగర్‌లోని చేనేత జౌళి శాఖ కార్యాలయం వద్ద సి,ఐ,టి,యు ఆధ్వర్యంలో ఆసాములు, కార్మికులు, వార్పిన్, వైపని కార్మికులు, కూలి పెంచివాలని కోరుతూ సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం రోజున యజమానులతో జరిగిన చర్చలు సఫలీకృతం కాలేదని, కార్మికులకు ఇచ్చే కూలి మాత్రమే మాట్లాడడం జరిగిందని, అది పూర్తిస్థాయిలో ఒప్పందం కాలేదన్నారు. కార్మికుల కూలీతోపాటు ఆసాములకు అదనపు ఖర్చుల కింద 35 పైసలు పెంచివ్వాలని కార్మికులకు 25 పైసల నుంచి 28 పైసలు కూలి ఇవ్వాలని, అలాగే పాలిస్టర్ కు సంబంధించిన అనుబంధ రంగాలైన వైపని, వార్పిన్ కార్మికులకు సైతం కూలి పెంచివ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమానికి వెళ్లకముందే యజమానులు కాలయాపన చేయకుండా కూలి పై చర్చించాలని అన్నారు. లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి,ఐ,టి,యు నాయకులు కోడం రమణ, పాలిస్టర్ అనుబంధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్ బంద్...

## పలు ట్రాఫిక్ మళ్లింపులతో ఎల్బీనగర్ వరకూ ప్రభావం

### ఫ్లైఓవర్ పనులతో తాత్కాలిక ఆంక్షలు... నల్లచెరువు వద్ద తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు



**ఉప్పల్, ఏప్రిల్ 27 జనంసాక్షి :** ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవర్) నిర్మాణ పనులు వేగవంతం కావడంతో అధికారులు తాత్కాలిక ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు. సోమవారం నుంచి ఈ మార్పులు అమల్లోకి వచ్చాయి. హనుమకొండ, వరంగల్, జనగాం వైపు వెళ్లే బస్సులు ఆగే ఉప్పల్ రింగ్ రోడ్ బస్టాప్‌ను పూర్తిగా తొలగించి, నల్లచెరువు వద్ద తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేశారు. ఇకపై ఆ మార్గంలో వెళ్లే బస్సులు నల్లచెరువు నుంచే నడుస్తాయి. బోడుప్పల్ వైపు నుంచి వచ్చే వాహనాలను ఏషియన్ థియేటర్ వద్ద నుంచి భగాయత్ లే అవుట్ మార్గం ద్వారా నాగోల్ వైపు మళ్లించాలని అధికారులు సూచించారు. సికింద్రాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్లే భారీ వాహనాలు హబ్సిగూడ–నాచారం–చెంగిచర్ల మార్గం ద్వారా జాతీయ రహదారిని చేరుకోవాలని తెలిపారు. చిన్న వాహనాలు లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక రహదారి వినియోగించాలని సూచించారు.

ఈ మార్పుల ప్రభావం కేవలం ఉప్పల్ పరిధిలోనే కాకుండా ఎల్బీనగర్ దిశగా కూడా పడుతోంది. ప్రధాన రహదారులు మూసివేయడం, మార్గమళ్లింపుల కారణంగా వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీక్ అవర్స్ సమయంలో ట్రాఫిక్ జామ్‌లు అధికంగా ఉండే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు. నల్లచెరువు వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ వద్ద కనీస వసతులు లేకపోవడం ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఎండలో నిలబడాల్సి రావడం, కూర్చునే సౌకర్యం లేకపోవడం వల్ల వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు కష్టాలు పడుతున్నారు. ప్రజలు ముందస్తుగా ప్రయాణాలను ప్రణాళిక చేసుకుని, సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.


# మొండి గౌరెల్లిలో భూ సర్వే అడ్డుకున్న రైతులు

### సాగు భూములకు నష్టపరిహారం పెంచాలని కలెక్టర్‌కు వినతి



**యాచారం, ఏప్రిల్ 27(జనం సాక్షి) :** యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో ప్రభుత్వం టీజీఐఐసీ ద్వారా సేకరిస్తున్న భూసర్వే లో సాగు భూములకు నష్టపరిహారం పెంచాలని కోరుతూ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 19 లో సాగు చేసుకుంటున్న రైతులు మాట్లాడుతూ అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి మా భూములను సాగుకు యోగ్యంగా మార్చుకున్నాం లక్షల రూపాయలు ఖర్చు చేసి మా భూములు బోర్లు వేసి వరి పంట పుదీనాతో పాటు తదితర పంటలను సాగు చేసుకుంటున్నాం జీవనం సాగిస్తున్నారు ఇప్పుడు ప్రభుత్వం ఇస్తామని చెప్పారు సాగు చేసుకుంటున్న భూములకు ఎక్కడా నిర్భయ లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగుకు యోగ్యంగా లేని రాళ్లు రప్పలు నల్లటి ఏని ఉన్న భూములకు 30 లక్షలు సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు 30 లక్షల రూపాయల ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అదనంగా 10 లక్షలు పెంచి ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అప్పటివరకు మా భూములు సర్వే చేయొద్దని చెప్పడంతో అధికారులు గత్యంతరం లేక వెనుతిరిగి వెళ్ళిపోయారు. కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ సాగు భూములకు నష్టపరిహారం పెంచి ఇచ్చేందుకు కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి మీది కృష్ణ రైతులు ఎట్టి లక్ష్మయ్య శ్రీనివాస్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా సిబ్బందితో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ సమావేశం



**గోదావరిఖని, జనంసాక్షి :** జనాభా లెక్కల స్వీయ గణన, స్వచ్ఛ సర్వేక్షణ్ పౌర స్పందన నమోదు చేయడం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కూడా మెప్మా ఆర్పిలు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మా ఆర్ పి లు ఇంటింటికి తిరుగుతూ ఏక కాలంలో ఈ మూడు ప్రక్రియలను పూర్తి చేయడానికి అవకాశం ఉందని అన్నారు. సిబ్బంది అందరూ తప్పనిసరిగా స్వీయ గణన విధానం ద్వారా జనాభా లెక్కల్లో తమ వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు ఇతరులను ప్రోత్సహించాలని అన్నారు. రామగుండం నగరం రాబోయే స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ స్థానంలో నిలిచేందుకు ఎక్కువ సంఖ్యలో పౌరులు తమ ప్రతిస్పందన ఆన్ లైన్ లో నమోదు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా లో ఉన్న పేర్లలో ఎవరైనా మరణించినా , శాశ్వతంగా మారినా గుర్తించి వారి పేర్లను తొలగించడం,అర్హులైన పౌరులు జాబితాలో ఉండేలా చూసుకోవడం లక్ష్యంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలని బూత్ లెవెల్ అధికారులుగా పని చేస్తున్న మెప్మా ఆర్ పి లను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, మెప్మా టిఎంసి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కాలేజీలో భారీ దొంగతనం


- పాత నేరస్తుడు బొద్దుల యుగేందర్ అరెస్ట్.
- రూ.5 లక్షల నగదు, 10 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం.
- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** జల్సాలకు అలవాటు పడి, కష్టం లేకుండా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఒక పాత నేరస్తుడిని కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారని, నిందితుడి వద్ద నుండి దొంగిలించిన రూ. 5 లక్షల నగదు, సుమారు 10 గ్రాముల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సీపీ తెలిపారు. కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దుర్శెడ్ గ్రామానికి చెందిన బొద్దుల యుగేందర్ (32) అనే వ్యక్తి గతంలోనూ పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉండి, పీడీ యాక్ట్ కింద జైలు శిక్ష అనుభవించారని, జైలు నుండి వచ్చిన తర్వాత తన ప్రవర్తన మారని యుగేందర్, ఈ నెల 26న మంకమ్మతోటలోని శ్రీ చైతన్య కాలేజీ ఆఫీసు తాళాలు పగులగొట్టి బీరువాలోని రూ. 5 లక్షల నగదును, ఒక బంగారు చైన్ను దొంగిలించి, తన ఇంటి వెనుక ఉన్న కట్టెల కుప్పలో దాచిపెట్టాడని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి నేతృత్వంలోని బృందం నిందితుడిని దుర్శెడ్ లోని అతని నివాసం వద్ద అదుపులోకి తీసుకుని, నిందితుడు చూపిన గుర్తింపు మేరకు పంచుల సమక్షంలో రూ.5,00,000 నగదు, 10 గ్రాముల బంగారు చైన్ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలోనే చింతకుంట ఆంజనేయ స్వామి గుడిలో హుండీ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో అంగీకరించారని సీపీ తెలిపారు. నేర ప్రవృత్తి గల వ్యక్తుల పై నిరంతరం నిఘా ఉంటుందని, దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సకాలంలో నిందితుడిని పట్టుకుని సొత్తును రికవరీ చేసిన పోలీసు బృందాన్ని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం అభినందించారు.

# రైతులు వాణిజ్య పంటల సాగు చేయాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** రైతులు వాణిజ్య పంటల సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. సోమవారం వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు సేంద్రియ వ్యవసాయం,నీటి సంరక్షణ పద్ధతులు,పంట మార్పిడపైన రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సూచించే సలహాలను పాటించాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతులు తప్పనిసరిగా భూసారపరీక్షలు చేసుకొని, భూసారాన్ని పెంచుకోవాలని, అదేవిధంగా అధిక యూరియ వాడకాన్ని తగ్గించాలని సుచించారు. ప్రభుత్వం సూచించిన సన్నరకాల వరి వంగడాలను సాగు చేసుకోవడం ద్వారా బోనస్ పొందవచ్చుని తెలిపారు. రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రైతులు పంట మార్పిడిలో భాగంగా అయిల్ పామ్, నూనెగింజలు మరియు పప్పు ధాన్య పంటల వైపు దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా వేణుగోపాల్ రెడ్డి,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిరిసిల్ల నోడల్ అధికారి డా సాయికుమార్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.కె బి సునీతా దేవి, శాస్త్రవేత్త డా మధుకర్ రావు, డా. సతీష్, వ్యవసాయ అధికారి సాయి కిరణ్, మున్సిపల్ చైర్మన్ రాజు,మారుపాక సర్పంచ్ మల్లేషం పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఖచ్చితంగా వివరాలు నమోదు చేసుకోవాలి

- జనగణన తో పథకాల ప్రయోజనాలు సరిగ్గా అందుతాయి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**ఖమ్మం (జనంసాక్షి) :** ప్రతి కుటుంబం ఖచ్చితంగా వివరాలు నమోదు చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. జనగణనలో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో ఉప ముఖ్య ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఖమ్మంలో ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో స్వీయ జనగణన కార్యక్రమంలో వెబ్ సైట్ ద్వారా ఆయన తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత రాష్ట్రంలోని ప్రజలందరు జనగణనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని ప్రోత్సహిస్తూ స్వయంగా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ విధానం ద్వారా జనగణనలో సమాచార సేకరణ సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో జనగణన 2027 ప్రక్రియలో భాగంగా, ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు సరిగ్గా అందుతాయని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, చీఫ్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ హిమవర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా ఎగిరిన బీఆర్ఎస్ జెండా



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ జెండా పండుగ వాడవాడలా పండుగలా కొనసాగింది. తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని సాధించి, రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని 26 వసంతంలోకి అడుపెట్టింది. తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది. భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ప్లలెలు, పట్నాలు, ఆయా ప్రాంతాల పార్టీల కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు గులాబీ జెండాలు ఎగరవేసి పటాకులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి సంబురాలు జరుపుకున్నారు. జైతెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తించారు.

# లద్ధాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

- కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీ
- ఎక్స్ వేదికగా వెల్లడించిన లెఫ్టినెంట్ గవర్నర్




**న్యూఢిల్లీ, ఏప్రిల్27 (జనంసాక్షి) :** కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ లో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటుకానున్నట్టు లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా సోమవారంనాడు ప్రకటించారు. కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌కు ఎల్జీ ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ప్రకటించారు. ఇదొక చరిత్రాత్మకమైన రోజని, ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. ప్రస్తుతం లద్దాఖ్‌లో లెహ్, కార్గిల్ జిల్లాలు ఉన్నాయి. కొత్తగా ఆమోదించిన ఐదు జిల్లాలతో వీటి సంఖ్య ఏడుకు చేరుకుంటుందని సక్సేనా తెలిపారు. కొత్తగా ఏర్పడనున్న జిల్లాల పేర్లను నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్, జన్‌స్కర్, ద్రాస్‌గా ఆయన పేర్కొన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యం పెరుగుతుందని, వృద్ధి, ఉపాధికి కొత్త మార్గాలు ఏర్ప డతాయని తెలి పారు. పాల నను నేరుగా ప్రజల దగ్గరకు తీసుకు వెళ్ల డంతో ఈ ప్రాంతం సర్వ తోము ఖాభి వృద్ధి చెందు తుందని చెప్పారు. ఈ పరివర్తనాత్మక నిర్ణయానికి 2024 ఆగస్టులో హోం శాఖ ఆమోదం తెలిపిందని అన్నారు. ఏరియా పరంగా లద్దాఖ్ అతిపెద్ద కేంద్ర పాలిత ప్రాంతం కాగా, జనాభా పరంగా చిన్నది. చైనా, పాకిస్థాన్‌తో 86,904 చదరపు కిలోమీటర్ల సరిహద్దు కలిగి ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఇక్కడ 2.74 లక్షల జనాభా ఉన్నారు. కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేసిన తర్వాత 2019 ఆగస్టు 5న జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా కేంద్ర ప్రభుత్వం విభజించింది. లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతం నేరుగా కేంద్ర హోం శాఖ పాలనలో ఉంది.

# చర్చలకు పాక్ సరైన మధ్యవర్తి కాదు

## పాక్ సమర్థతపై ఇరాన్ అధికారుల్లో అనుమానాలు



**టెహ్రాన్, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** అమెరికా–ఇరాన్ మలివిడత చర్చలపై అనిశ్చితి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మధ్యవర్తిగా పాకిస్థాన్ తటస్థ వైఖరితో సమర్థవంతంగా వ్యవహరించగలదా అని టెహ్రాన్ అధికారిక వర్గాల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇరాన్ పార్లమెంట్‌లో ఆ దేశ ఎంపీ, జాతీయ భద్రత విదేశాంగ విధాన కమిషన్ అధికార ప్రతినిధి అయిన ఇబ్రహీం రెజాయీ మాట్లాడుతూ.. పాక్ సరైన మధ్యవర్తి కాదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇస్లామాబాద్‌లో దౌత్యానికి అనుకూల పరిస్థితులు లేవని అన్నారు. పొరుగు దేశమైన పాకిస్థాన్ మనకు మంచి మిత్ర దేశం. కానీ అది చర్చలకు సరైన మధ్యవర్తి కాదు. మధ్యవర్తిత్వానికి అవసరమైన విశ్వసనీయత దానికి లేదు. పాక్ అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా ప్రవర్తిస్తుందే కానీ.. ఆ దేశ వైఖరిని సవాలు చేయడానికి సాహసించదు. లెబనాన్ విషయంలో అమెరికా అంగీకరించలేనివిధంగా డిమాండ్లు తెర పైకి తీసుకువచ్చినప్పుడు కూడా పాక్ నేతలు అడ్డు చెప్పలేదు. మధ్యవర్తులు నిష్పక్షపాతంగా ఉండాలి కానీ.. ఒక పక్షం వైపు మొగ్గు చూపకూడదు. ఇప్పటివరకు వారి విధానం చూస్తుంటే చర్చల విషయంలో వారు నిష్పక్షపాతంగా వ్యవహరించగలరా అనే దానిపై సందేహాలు తలెత్తుతున్నాయని ఇబ్రహీం రెజాయీ పార్లమెంట్‌లో పేర్కొన్నారు. అమెరికా–ఇరాన్ ల మధ్య తొలివిడత చర్చలు విఫలమైన తర్వాత మళ్లీ చర్చలు జరపాలని ఇరాన్ ప్రయత్నించినా అది సాధ్యం కాలేదు. శాంతిఒప్పందం కుదిరేవరకు ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని ఉపసంహరించుకోబోమని అమెరికా చెబుతుండగా.. దాన్ని తొలగించేవరకూ చర్చలు జరపబోమని ఇరాన్ స్పష్టం చేస్తోంది. కాగా తమ మధ్యవర్తిత్వంలో ఇరువర్గాల మధ్య పరోక్ష చర్చలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని పాక్ అధికారులు పేర్కొన్నారు.

# ఆఫ్టర్ కేర్ పిల్లలకు ప్రభుత్వ అండ

- రాష్ట్ర చరిత్రలో రికార్డు స్థాయిలో 1050 మంది పిల్లలకు ధ్రువీకరణ పత్రాల మంజూరు
- మీ బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా
- ఆఫ్టర్ కేర్ పిల్లలకు మంత్రి సీతక్క హామీ




**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "చైల్డ్ సేఫ్టీ - ప్రొటెక్షన్ అండ్ సే నో టు డ్రగ్స్" కార్యక్రమంలో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, సభ్యులు అపర్ణ చందన, సరిత, వందన, వచన్ కుమార్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అల, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శృతి, ఈగల్ ఫోర్స్ అధికారులు గిరిధర్, పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్లలో నివసిస్తున్న విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా ఆఫ్టర్ కేర్ విద్యార్థులకు ఆధార్, ఆదాయ, నివాస, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆరోగ్యశ్రీ కార్డులు వంటి కీలక పత్రాలను మంత్రి సీతక్క అందజేశారు. రాష్ట్ర చరిత్రలో రికార్డు స్థాయిలో 1055 మంది పిల్లలకి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారు. అలాగే ఈగల్ ఫోర్స్ తరపున విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం "సే నో టు డ్రగ్స్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఇప్పటి వరకు ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ఆఫ్టర్ కేర్ పిల్లలు ఇకపై స్వతంత్ర జీవితంలోకి అడు గుపెడు తున్నా రని తెలిపారు. వారి ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలకు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం స్వయంగా అందజేస్తోందని చెప్పారు. గతంలో సర్టిఫికెట్ల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ సమస్యలను పూర్తిగా తొలగిస్తూ ప్రభుత్వం ముందడుగు వేసిందని వివరించారు. అనాధ పిల్లలకు ఏకకాలంలో వేల సంఖ్యలో ధ్రువీకరణ పత్రాలు అందజేయడం తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. "ఈ ధ్రువపత్రాలు కేవలం కాగితాలు కావు... ఇవే మీ భవిష్యత్తుకు బాటలు వేసే సాధనాలు" అని మంత్రి పేర్కొన్నారు. కుటుంబ ఆదరణ లేకపోయినా కష్టాలను అధిగమించి ఈ స్థాయికి వచ్చిన విద్యార్థులను అభినందించారు. వారి భవిష్యత్తు భద్రంగా ఉండేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మంత్రి సూచించారు. "మీ జీవితాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించే వారు ఉంటారు... కానీ మీరు మంచి లక్ష్యంతో ముందుకు సాగాలి" అని విద్యార్థులకు సందేశమిచ్చారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడ తాయని పేర్కొంటూ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వ సేవలను చేరవేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే వేలాది ధ్రువపత్రాలు అందజేయడం జరిగిందని, మిగతా ప్రక్రియలు కూడా త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యసదుపాయం అందుతున్నదని, బాలల భద్రత, పునరావాసం, విద్య, మహిళల సాధికారత కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

### ఐసీసీసీ కేంద్రంలో పోలీస్ స్పందన టీమ్స్ ప్రారంభం

హైదరాబాద్: రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఓకే ఓకే మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఐసీసీసీ కేంద్రంలో పోలీస్ స్పందన టీమ్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి అనిల్ కుమార్ యాదవ్, డీజీపీ శివధర్ రెడ్డి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, చిన్నారులు, బాలికలు, మహిళల రక్షణ కోసం మహిళ పోలీసులతో ప్రత్యేకంగా స్పందన టీమ్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. "స్పందన అంటే బాధితులకు తక్షణ రక్షణ అందించే పోలీస్ ఫోర్స్. వేధింపులు, హింసకు గురైన వారికి వెంటనే సహాయం అందించడం ఈ టీమ్స్ ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. బాధితుల మానసిక పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉంటుందని, ఆ క్షణంలో ఎవరో తమను రక్షిస్తే బాగుంటుందనే ఆవేదన మహిళల్లో ఉంటుందని ఆమె అన్నారు. తక్షణ స్పందన లేకపోతే ప్రాణాపాయం కలగవచ్చని, కొన్నిసార్లు ప్రాణనష్టం కూడా సంభవించే ప్రమాదం ఉందని చెప్పారు. అలాంటి క్రిటికల్ సమయంలో స్పందన టీమ్స్ అత్యంత కీలకంగా పనిచేస్తాయని వివరించారు. ప్రమాదం జరిగిన తర్వాత "గోల్డెన్ అవర్స్" చాలా ముఖ్యమని, ఆ సమయంలో సరైన వైద్యం, సహాయం అందిస్తే బాధితుల ప్రాణాలను కాపాడటమే కాకుండా, వారికి కొత్త జీవితం ఇవ్వగలమని మంత్రి సీతక్క అన్నారు. మహిళలు స్వేచ్ఛగా, భయం లేకుండా పనిచేసే వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# అంబర్‌పేట చౌరస్తాలో భారీ అగ్నిప్రమాదం

- దగ్ధమైన రెండు కారు షోరూమ్‌లు



**హైదరాబాద్, ఏప్రిల్27 (జనంసాక్షి) :** అంబర్‌పేట్ చౌరస్తాలోని రెనో, మహీంద్ర షోరూమ్స్‌లో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. ప్రమాదాన్ని పసిగట్టిన వెంటనే షోరూమ్ యజమానులు.. అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది.. మంటలార్పుతున్నారు. ప్రమాదానికి గురైన షోరూమ్స్ వెనుక వైపు గృహసముదాయాలు ఉన్నాయి. అగ్నికీలలు ఎగసిపడుతుండటం, ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో.. షోరూమ్స్‌కి ఆనుకుని ఉన్న ఇళ్లలోని ప్రజలను పోలీసులు ఖాళీ చేయించారు . అగ్ని ప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేసింది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా.. షోరూమ్‌లోని వాహనాలన్నీ దగ్ధమయ్యాయని.. భారీగా ఆస్తి నష్టం కలిగిందని షోరూమ్ యజమానులు తెలిపారు.

# పెరిగిన బంగారం ధరలు

**ముంబై, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** బంగారం ధరలు మరోమారు పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం హైదరాబాద్ మార్కెట్‌లో సోమవారం ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,54,420 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,550 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,820 వద్ద ట్రేడ్ అవుతోంది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదింపు

- రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం రెండో టెర్మినల్‌కు సోమవారం బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందిన వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు టెర్మినల్ అంతటా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో ఇది ఫేక్ ఈ -మెయిల్ అని నిర్ధారించారు. బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. మెయిల్ సోర్స్, ఐపీ అడ్రస్ తదితర వివరాలను ట్రాక్ చేసే పనిలో ఉన్నారు. తనిఖీల సమయంలో కాసేపు విమానాశ్రయంలో భద్రతా జాగ్రత్తలు చేపట్టినప్పటికీ, సాధారణ విమాన సేవలకు పెద్ద అంతరాయం కలగలేదని అధికారులు తెలిపారు. ఇది ఫేక్ ఈ -మెయిల్ అని తేలడంతో విమానాశ్రయ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# శేషాచల కొండల్లో కార్చిచ్చు

**తిరుపతి, ఏప్రిల్27 (జనంసాక్షి) :** శేషాచల కొండల్లో కార్చిచ్చు రేగింది. తిరుపతి శివారు ప్రాంతమైన జీవకోన పైభాగంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో అనూహ్యంగా మంటలు చెలరేగాయి. ఆ అగ్నిజ్వాలలు కిలోమీటర్లమేర వ్యాపించడంతో అటవీశాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే రాత్రి 10గంటలకు కూడా మంటలు అదుపులోకి రాలేదు. రాత్రికే మంటలను అదుపులోకి తీసుకొస్తామని తిరుపతి రేంజ్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి చెప్పారు. మంటలు ఎలా వ్యాపించాయనేది తెలియాల్సి ఉందన్నారు.

# ఎన్నికల్లో 'మా-మాటి-మానుష్' దే విజయం

- విభజన శక్తులను తిప్పికొట్టాల్సిన అవసరం ఇదే
- బెంగాల్ ప్రజలను కోరిన సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 'మా–మాటి–మానుష్' (తల్లి, నేల, ప్రజలు) విజయం ఖాయమని ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని రక్షించుకోవాలని, విభజన శక్తులను తిప్పికొట్టాలని ఓటర్లను కోరారు. 'మా–మాటి–మానుష్ ఇక అంచనాలకు సంబంధించిన విషయం కాదు, కాలమే సమాధానమిస్తుంది' అని అన్నారు. ఆదివారంనాడు తాను జరిపిన పాదయాత్రకు విశేషంగా స్పందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రెండో విడత ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రం 6 గంటలకు తెరపడనుండటంతో సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రజలను ఉద్దేశించి మమతాబెనర్జీ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఐకమత్యం, సంస్కృతి, నాగరికత బెంగాల్‌కు గర్వకారణమని, బెంగాల్ వారసత్వాన్ని దిగజార్చాలనుకునే విభజన, విధ్వంసకర శక్తులకు రాష్ట్రంలో చోటులేదని పరోక్షంగా బీజేపీని ప్రస్తావిస్తూ మమతా బెనర్జీ ఘాటుగా విమర్శించారు. బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి నలుదిశలకు విస్తరిస్తున్న తరుణంలో ఏ దుష్టశక్తీ దానిని అడ్డుకోలేదని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు బెంగాల్ ప్రజలకు రక్షణకవచమని, వీటిని అడ్డుకోవడం భూప్రపంచంలో ఎవరికీ సాధ్యం కాదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, శాంతి, ప్రగతికి అండగా ప్రజలు నిలబడతారనే నమ్మకం తనకు ఉందని మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. 'మన భాష, మన సంస్కృతి, గర్వించదగిన ఈ నేల వారసత్వాన్ని మనం పరిరక్షించుకోవాలి. కులం, మతం, భాష, నేపథ్యంతో సంబంధం లేకుండా ఈనెల 29న ప్రజలంతా జోరఫూల్ గుర్తుకు ఓటు వేసి మా–మాటి–మనుష్ అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చాలి' అని మమతా బెనర్జీ కోరారు. భవానీపూర్ నియోజకవర్గం నుంచి మమతా బెనర్జీ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈనెల 29న జరుగనున్న తుది విడత పోలింగ్‌లో భవానీపూర్ నియోజకవర్గం కూడా ఉంది. రెండు విడతలుగా నిర్వహిస్తున్న ఈ పోలింగ్‌లో తొలి విడత పోలింగ్ ఈనెల 23న జరిగింది. అనూహ్యంగా 93 శాతం పోలింగ్ నమోదైంది. అయితే భారీ పోలింగ్ తమకే అనుకూలమని, పోలింగ్ జరిగిన 152 నియోజకవర్గాల్లో 110 స్థానాలను తాము గెలుచుకోనున్నామని బీజేపీ ధీమా వ్యక్తం చేసింది. బీజేపీ వాదనను టీఎంసీ తోసిపుచ్చింది. వరుసగా నాలుగోసారి టీఎంసీ అధికారంలోకి రానుందని చెప్పింది. మే 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.



# పరిశోధనా కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు

- పర్యావరణహిత పరిశోధనలకు ప్రాధాన్యం
- ఎయూ శతాబ్ది ఉత్సవాల్లో వెంకయ్యనాయుడు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** విశ్వవిద్యాలయాలు పరిశోధన కేంద్రాలుగా మారాలని ఆంధ్రావర్సిటీ మాజీ విద్యార్థి,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని పరిశోధనలు చేయాలని సూచించారు. యువతే దేశ భవిత అని అన్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం శతాబ్ది మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన జీవన శైలిని యువత అలవాటు చేసుకోవాలని సూచించారు. కన్న తల్లి, జన్మ భూమి, పాఠాలు చెప్పిన గురువులను, మాతృ భాషను మర్చిపోకూడదని సూచించారు. తెలుగు భాష ప్రజలకు వెలుగు అని వ్యాఖ్యానించారు. ఇష్టపడిన పనిని కష్టపడి చేస్తే నష్టపడేది ఉండదని అన్నారు. రాష్ట్రంలో ఏయూను స్థాపించేందుకు అనేక మంది కృషి చేశారని సీఎం చంద్ర బాబు ఈ సందర్భంగా తెలిపారు. తొలి వీసీ కట్టమంచి ఈ యూనివర్సిటీకి బలమైన పునాదులు వేశారని అన్నారు. రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తు చేశారు. ఏయూలో 58 దేశాల విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. తెలుగు భాషా వైభవానికి కూడా ఏయూ కృషి చేస్తోందని చెప్పారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370